ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళ వారము, ఆగస్టు 22, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VI నంబరు --4

శక సంవత్సరము – 1928, శ్రావణం – 31

## TUESDAY, THE 22nd AUGUST, 2006

## 12 L.A. VII S. VOL-- VI No. - 4

31 - Sravan, 1928 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : నాల్గవ రోజు )
మంగళవారము, ఆగస్టు **22, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రభుత్వ బిల్లులు

   1. **2006,** ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగులపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి మరియు స్థానిక ప్రాంతముల లోనికి సరుకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టములను సవరించు (సవరణ) బిల్లు
   2. **2006,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి (సవరణ) బిల్లు
   3. **2006,** ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు
   4. **2006,** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధముచేయు) (సవరణ) బిల్లు
   5. **2006,** శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ బిల్లు

   (ప్రతిపాదించబడినవి)

4. సభా కార్యక్రమము

5. లఘుచర్చ

   1. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు – సహాయ, పునరావాస చర్యల గురించి (కొనసాగింపు)
   2. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నెలకొనివున్న వర్షాభావ పరిస్థితి గురించి


---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud Garu and others regarding negligent attitude of Government towards muslim minorities and non-implementation of reservations is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding steps to be taken for the welfare of muslim minorities is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding poor living condition of muslim minorities and the steps to be taken to improve their standard of living is disallowed.

4. The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding non-implementation of reservations for muslim minorities is also disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the hurdles in implementing the reservations for muslim minorities is disallowed and

6. The last Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the delay in filling up of vacant posts in various Government Departments is disallowed.

Hon'ble Members are aware that there is no second opinion on this issue. We have already decided.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : For the last 1 1/2 years, we have never discussed about the minorities. Here the State Government says that they have provided this reservation. The UPA Government says that there is no question of reservation to muslims. Why this dual stand?

MR. SPEAKER : There is no difference of opinion as far as this subject is concerned. Kindly listen to me. From the Government side, from the Opposition side, from all the sides, they wanted a discussion on minorities welfare. So, it will be taken up. First, let us finish the existing agenda and then we can take it up. After completing today's agenda, we will take it up.

SRI AKBARUDDIN OWAISI : Muslim community is living in a false hope. Why this false hope has been given?

MR. SPEAKER : There is no second opinion for taking up discussion. All are willing to take up discussion.

SRI AKBARUDDIN OWAISI : We want to have a clear cut stand from the Government.

MR. SPEAKER : Owaisi Sahab, we will take it up for discussion. But let me complete today's agenda first.

SRI AKBARUDDIN OWAISI : The State Government has one stand. Abdul Rehman has given a reply in the Parliament stating that there is no question of giving reservation to muslims.

MR. SPEAKER : When the discussion comes, you can raise all these issues. Let me first finish today's agenda. Then we will take it up discussion as a priority issue.

SRI AKBARUDDIN OWAISI : For the last 1 1/2 years, it has not been discussed.

MR. SPEAKER : We will take it up as early as possible.

SRI AKBARUDDIN OWAISI : Minorities have been neglected from all the sides. We have been taken for a ride.

MR. SPEAKER : I can understand your anxiety. I appreciate your concern. I assure you that we will find some way to take up the subject for discussion.

DR. G. VIJAYA RAMA RAO (Station Ghanpur) : In Karnataka and Maharashtra, there is reservation for muslims.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు)ః ఒక్క పైసా బడ్జెట్ ఇవ్వడం లేదు. ఫైనాన్స్ కార్పొరేషన్స్ మూతపడుతున్నాయి, మైనారిటీలు అణచివేతకు గురవుతున్నారు. రిజర్వేషనూ లేదు, చదువూ లేదు, ఏమీ లేదు. Let the Government respond. Let the Government give a Statement.

మిస్టర్ స్పీకర్ ః దీంట్లో రెండు అభిప్రాయాలు లేవు. ఎవరికీ అభిప్రాయ భేదమూ లేదు. Yes. we will take it up. There is no second opinion. But we are going as per the decision taken.

SRI AKBARUDDIN OWAISI : We have also decided that one day, we will finish discussion on floods. But we could not finish. The subject is being discussed for the last four days. We have been prolonging the issue.

MR. SPEAKER : Let us learn from yesterday's experience and let us not continue the same way. Let us start the business so that the important issues can be taken up for discussion.

(INTERRUPTIONS)

Definitely, we will take it up. మీరు చెప్పిన దాంతో వారూ ఏకీభవిస్తారు. కాని ముందర ఈ రోజు అజెండాను పూర్తి కానీయండి. ముందర క్వశ్చన్ అవర్ కానీయండి. We will take it up for discussion.

SRI AKBARUDDIN OWAISI : When will it come up for discussion? There are two stands. One stand taken by the State Government and the other by the UPA Government.

MR. SPEAKER : All these issues related to minorities welfare Owaisi Sahab, you can raise them as and when the discussion comes up. Kindly cooperate. I request all the Members to cooperate with the Chair to ensure that today's agenda is finished. Then we will take up the other issues.

SRI AKBARUDDIN OWAISI : Muslim minorities are economically, financially and educationally backward.

(AT THAT STAGE, MEMBERS FROM MIM PARTY RUSHED TO THE SPEAKER PODIUM)

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః సర్, గ్రామాలలో ముస్లిమ్ ప్రజానీకం చాలా దుర్భరమైన పరిస్థితులను అనుభవిస్తున్నారు.

SRI AKBARUDDIN OWAISI : Drop out level is higher in minorities. Where are the funds ? Educationally, they are backward. Also, they are not getting any employment.

MR. SPEAKER : Everybody has agreed for discussion. All are ready. If you cooperate with the Chair to complete today's agenda, then it will definitely come up. In this situation, we cannot take up any subject for discussion. You have to cooperate with the Chair.

SRI AKBARUDDIN OWAISI : When will it come? Discussion on floods is going on for 4-5 days. It is a very important issue. We are ready to cooperate. We will sit in the late night also.

MR. SPEAKER : When the issue comes up, we will take it up. Kindly cooperate. Now I will go on to the question hour. Question No.5915.

(INTERRUPTIONS CONTINUED)

SRI AKBARUDDIN OWAISI : The Government could respond in this matter. They are taking over the muslims rights.

صرف جھوٹی امید دے کر بیناریٹیز کے ووٹ حاصل کر لئے اور انتخابات کے بعد دھوکا دے رہے ہیں ۔

MR. SPEAKER : As and when the agenda is over, we will take it up. I have to complete today's agenda.

SRI AKBARUDDIN OWAISI : When will this subject come up for discussion? Not even a single muslim has got an employment. In the last Budget Session, I have given the statistics.

MR. SPEAKER : I have already assured the Hon'ble Members and I am assuring all the Floor Leaders that yes, the subject is important. There has been no second opinion about this. In the BAC meeting, all the parties have agreed, from the Government side, from the Opposition side and from all sides, to take up the discussion. As per the BAC decision only, we are taking up. If all of you cooperate, we can finish up today's agenda and take it up. If it is not, I am sorry.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

No, I am sorry. Definitely, it is important.

SRI AKBARUDDIN OWAISI : One issue is being debated for the last three days.

MR. SPEAKER : Owaisi Sahab, every body says that one issue is being debated for the last three days. But nobody cooperates to complete the issue. Everybody insists

that they want to speak. Then, how can it happen? You tell me. We have to be clear in our views. When the time limit is fixed, it has to be followed. I am not blaming you or anybody else. But it is a joint responsibility. We have not yet completed one issue. How can I put that aside and take up this issue ? I am telling you as per your decision only, it is listed. This is not proper.

SRI AKBARUDDIN OWAISI : An affidavit was submitted in the Supreme Court.

MR. SPEAKER : I will call you and fix up the time. Now, please take your seats. I will call all of you.

آپ لوگ اپنی اپنی کرسیوں پر جاکر بیٹھ جائیں ۔

What more can I do ? Beyond this, I cannot help. Please resume your seats. అవునండీ, ఈ రోజు అజెండా పూర్తయితేనే కదా ఈ అంశం టేకప్ చేయడానికి. Get back to your seats. Let me take up today's agenda. మీరు ముందర ఈ రోజు అజెండా పూర్తి చేయడానికి సహకరిస్తే తరువాత అంశం సమయం వృధా కాకుండా టేకప్ చేయవచ్చు.

SRI AKBARUDDIN OWAISI : Constitution Bench is not yet constituted. When it will come ?

جناب اسپیکر۔اس تعلق سے ایک میٹنگ بلواؤنگا۔ اس مسئلہ پر مباحث کیلئے دن کا تعین کرینگے۔

I will call and talk to you.

اس تعلق سے ایک میٹنگ بلواؤنگا۔ اس مسئلہ پر مباحث کیلئے دن کا تعین کرینگے۔

I will call and finalise. But not like this. I will definitely fix up the time. I will also tell you the date. I will talk to you and fix it up. Not like this. You go back to your seats.

SRI AKBARUDDIN OWAISI : Why two stands?

جناب اسپیکر۔اس مسئلہ پر چرچہ ضرور ہوگی لیکن ابھی نہیں ۔

[illegible]

جناب اکبر الدین اویسی۔ کانگریس حکومت مسلمانوں کو صرف دھوکا دے رہی ہے۔

MR. SPEAKER : Whatever is being debated is as per the request of the Members. We are in the midst of the discussion. How can I put that aside and take up discussion on this.

MR. SPEAKER : It is not my convenience or your convenience. Everybody wants discussion. But you know today's agenda. Yes we will, Gaffoor Sahab, unless you cooperate, it will be very difficult. We have lost 15 minutes. In spite of my assurance to you, we are still losing time. I have been repeatedly telling you that there is no second opinion.

(INTERRUPTIONS)

اس تعلق سے ایک میٹنگ بلواؤنگا۔ اس مسئلہ پر مباحث کیلئے دن کا تعین کرینگے۔

I am sorry. This is not done. I am not disputing the importance.

یہ [illegible] ہے۔

It is a very important subject. No body is disputing that. Everybody wants discussion. Kindly cooperate.

SRI M.A. GAFFOOR : Let the Government reply.

جناب اکبر الدین اویسی۔ وہ صرف جھوٹا تیقن دے رہے ہیں۔

MR. SPEAKER : You please resume your seats. The Government is reacting. You kindly go back to your seats. There is no second opinion on this.

جناب محمد علی شبیر۔ حکومت اقلیتوں کی ویلفیر کے لئے اُن کی ترقی کیلئے اور تعلیم کے احیاء کے لئے اور اُن کو ملازمت دینے کیلئے تیار ہے جب اس مسئلہ پر اسپیکر صاحب جب بھی مباحث کے لئے وقت دیں گے اُس وقت حکومت جواب دینے کیلئے تیار ہے۔

SRI AKBARUDDIN OWAISI : We are concerned about reservations. The State Government says that they would provide reservations whereas the UPA Government has submitted an affidavit in the Supreme Court stating that there is no such reservation. The Constitution Bench is also not yet formed.

MR. SPEAKER : The question is when we should take up this subject for discussion. Now, the Government has also assured. I will speak with all of you and fix up the time and then we will take up discussion.

سبجیکٹ پر بحث نہیں ہوگی ۔ جب بھی سبجکٹ پر بحث ہوگی تب آپ اپنے خیالات کا اظہار کر سکتے ہیں۔

You can comprehensively discuss all these matters. When we sit together and accordingly finalize the date and time, you can discuss. Kindly understand and cooperate.

SRI AKBARUDDIN OWAISI :There is a dual stand. In the Parliament, the question has been admitted. I would like to know as to why you are building up false hopes in the innocent muslim community.

MR. SPEAKER : Not on the subject please. This is not the way the subject should be discussed. Question No.5915

(INTERRUPTIONS)

سید احمد پاشاہ قادری۔ کانگریس حکومت مسلمانوں کو دھوکہ دے رہی ہے۔

SRI AKBARUDDIN OWAISI : They have taken muslim community for a ride. They are cheating muslim communtiy.

جناب اسپیکر۔اس سبجکٹ پر بات کرنے کے لئے ہم سب مل کر طئے کریں گے ۔

(INTERRUPTIONS FROM MEMBERS, MIM PARTY CONTINUED)

You are free to express your views. But not in this form.

SRI AKBARUDDIN OWAISI : Congress Party in the Plenary Session has passed a resolution with regard to reservation to muslims. Now, the Cabinet has given 27% reservation to OBCs. In that, muslims are not included.

MR. SPEAKER : You wanted to discuss and that has been agreed to. When to have a discussion, I will talk to you and decide. మీ అందరితో కలసి మైనారిటీ వెల్ఫేర్ మీద ఏ ఏ అంశాలు చర్చించాలో వాటినన్నిటినీ ఫైనలైజ్ చేద్దాము. Time and date, I will fix it up.

ఉ.8.50

MR. SPEAKER: You want a discussion. The same has been agreed for. Kindly cooperate.

SRI AKBARUDDIN OWAISI: You are taking Muslim Community for a ride.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్):– మీరు ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :– నర్సింహయ్య గారు ప్రభుత్వం రెస్పాండ్ కావాలని అన్నారు. ప్రభుత్వం రియాక్ట్ అయింది. చర్చ ఎప్పుడు టేకప్ చేయాలన్న తేదీని నాపై వదిలి వేశారు. నేను అందరితో చర్చించి టైమ్, డేట్ ఫిక్స్ చేస్తానని చెప్పాను. ఇంతకంటే ఇంకా ఏమి కావాలి.

(అంతరాయం)

MR. SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned for ten minutes)

( The House Re-assembled at 9.05 a.m. with Hon'ble Speaker in the Chair. )

MR.SPEAKER : Regarding the Minority Welfare issue during Tea break i will call all the Floor Leaders and fix up the time.

Now, we will go to the Question Hour.

Question No. 5915: Minister for Finance, Medical and Family Welfare :

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

## కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న వైద్యుల సర్వీసులను క్రమబద్ధీకరించుట

ప్రశ్న నెం .31(5915)

సర్వశ్రీ /శ్రీమతి కె. నగేష్ (ఆలేరు), ఇ. రాజేంద్ర (కమలాపూర్), ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ. కాంట్రాక్టు ప్రాతిపదికపై, సర్వీసులో ఉన్న అలోపతి, ఆయుష్ డాక్టర్ల సంఖ్య ఎంత?

ఆ. అట్టి డాక్టర్ల సర్వీసులను క్రమబద్ధీకరించమయినదా, అయితే, సర్వీసులను క్రమబద్ధీకరించిన డాక్టర్ల సంఖ్య ఎంత?

ఇ. అర్హత కలిగి ఉన్న మిగిలిన డాక్టర్ల సర్వీసులను ఎప్పటిలోగా క్రమ బద్ధీకరిస్తారు?

ఈ. 2006 డిసెంబరు నాటికి కాంట్రాక్టు పూర్తి అవుతున్న వారి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**ఆర్థిక, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు ( శ్రీ కె.రోశయ్య ) :**

అ ) కాంట్రాక్టు ప్రాతిపదికపై 300 మంది అలోపతి, 25 మంది ఆయుష్ డాక్టర్లు పని చేస్తున్నారు.

ఆ) అవునండీ.

ఇ ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

....

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, వైద్యానికి సంబంధించిన విషయంలో గతంలో పెద్ద ఎత్తున చర్చలు జరిగిన మాట మీకు తెలిసిందే. ఎన్నోసార్లు చర్చలు పెట్టినప్పటికీ కూడా నిర్ణయాలు తీసుకున్నప్పటికీ కూడా అవి ఆచరణలో అమలు కాకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో వైద్య రంగం ఎంత అస్తవ్యస్థంగా ఉందో మన అందరికీ తెలుసు. దీనిని సమీక్షించుకుని ఈ సంవత్సరం మే 9 వ తేదీన 30 పడకల హాస్పటల్స్, జిల్లా కేంద్రంలో 350 పడకల హాస్పటల్స్‌లో స్టాఫ్‌ను పెంచాలని, డాక్టర్సును పెంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే ఆ ఆదేశాలు ఇంతవరకూ అమలు కాలేదు. 30 పడకల హాస్పటల్స్ ఉన్న చోట్ల 5 గురు డాక్టర్సు ఉండవలసి ఉంది. పీడియాట్రీషన్, కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్, సర్జికల్

తదితర డాక్టర్సు ఉండవలసి ఉండగా ఇంతవరకూ ఒక డాక్టరు కూడా అప్పాయింట్ కాలేదు. ఇతర స్టాఫ్‌కు సంబంధించిన ఆదేశాలు కూడా అమలు కాలేదు. అంతేగాకుండా, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండే 350 పడకల హాస్పటల్స్‌లో సాధారణంగా 14 మంది డాక్టర్సు, ఫిజీషియన్సు ఉండాలి. కాని కరీంనగర్‌లో ఒక్కరు కూడా లేరు.

ఉ.9.10

అంటే వారు చెప్పే మాటలకు జరుగుతున్న ఆచరణకు పొంతనలేకుండా పోతుంది. ఇవాళ ఉస్మానియా కావచ్చు, గాంధీ ఆసుపత్రి కావచ్చు గత 5 సంవత్సరాల నుంచి వాళ్లకి ప్రమోషన్సు లేకపోవడంవల్ల డిపార్టుమెంటులో డాక్టర్సు లేని పరిస్థితి మనం చూస్తున్నాము. ఇవాళ మనం ప్రయత్నం చేస్తున్నాము, ఆచరణలో ఎందుకు అమలు కావడం లేదు ఒకసారి మనం గుణపాఠం తీసుకోవలసిన అవసరం వుంది . మనం గతంలో చాలా సార్లు స్పెషలిస్ట్సు గురించి మాట్లాడం జరిగింది. సి.టి.స్కాన్స్ లేవు, ఎం .ఆర్.ఐ.లులేవు, కనీస సౌకర్యాలు పెద్ద, పెద్ద హాస్పటల్సులో లేని మాట వాస్తవమా? గ్రామీణ ప్రాంతాలలో స్పెషలైజ్డు డాక్టర్సు లేకపోతే ఆ రోగం ముదిరిపోయి వాళ్లు చివరికి నయం కాని పరిస్థితులలో చనిపోయిన పరిస్థితులు వచ్చాయి. కాబట్టి కనీస సౌకర్యాలు గుర్తించడానికి ప్రభుత్వం తక్షణం ఏమి చర్య తీసుకుంటుందనేది చెప్పి చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి మీద వుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండ్ క్రింద వేలాదిమంది చిన్నారులకు ఆపరేషన్ చేస్తున్నాము. ఇవాళ 30 పడకల ఆసుపత్రిలో 5 మంది స్పెషలిస్టు డాక్టర్సును నియమిస్తారా చెప్పాలి, ఎప్పటిలోగా నియమిస్తారో చెప్పాలి. 350 పడకల ఆసుపత్రిలో 14మంది డాక్టర్సుని స్పెషలిస్టుని నియమిస్తామని చెప్పారు, ఎప్పటిలోగా భర్తీ చేస్తారని అడుగుతున్నాను. డాక్టర్సు లేని పరిస్థితి వుంది వాళ్లని ఎప్పుడు నియమిస్తారు అని అడుగుతున్నాను. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో 5 సంవత్సరాలుగా ప్రమోషన్సు లేవు, అందుకని ప్రొఫెసర్సు లేని పరిస్థితి మనకు దాపరించింది, వారిని ఎప్పటిలోగా నియమిస్తారని గౌరవ మంత్రిగారిని నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, వారు ప్రశ్న రూపంలో వచ్చినటువంటిది ఏమిటంటే the number of Allopathy and Ayush doctors who are in service on contract basis. రాజేందర్ చెప్పింది, జనరల్‌గా ఆసుపత్రులలో ఉన్నటువంటి అసౌకర్యాలు గురించి చాలా సార్లు చాలా నిర్ణయాలు తీసుకున్నాము అని చెప్పినా తృప్తికరంగా పనులు జరగడం లేదనే మాట, ఆ విషయం వేరే చర్చిద్దాము నేను మీతో విబేదించడం కాని ఇప్పుడు వివరణ ఇచ్చి సభా సమయాన్ని తీసుకొనే దానికి ప్రయత్నం చేయను. నేను రిలవెంటు క్వొశ్చన్‌కి చెప్పింది ఏమిటి ప్రత్యేకంగా ఆయూష్‌కు సంబంధించినంతవరకు ఇవాళ కాంట్రాక్టు బేసెస్ మీద ఆయుర్వేదంలో 16 మంది, హోమియోలో 9 మంది మాత్రమే కాంట్రాక్టు బేసెస్‌లో మిగిలి ఉన్నారు. ఎర్లియర్‌గా కాంట్రాక్టు బేసెస్ మీద ఉన్నటువంటి వారిలో ఒక పద్దతి ప్రకారంగా రెండు విడతలు రిక్రూట్‌మెంటు చేశాము. తొలివిడతలో 58 మందిని రిక్రూట్‌చేయడం జరిగింది. రెండవ విడత 97 మందిని రిక్రూట్ చేశాము. అంటే 155 మందిని చేశాము. ఆయూష్ అంటే మామూలుగా ఆయుర్వేదం, హోమియో, యునాని ప్రధానంగా 3 విభాగాలు ఉన్నాయి. ఈ ప్రశ్నకు సంబంధించినంతవరకు ఇది రెండవది అలోపతికి సంబంధించినంతవరకు కూడా రిక్రూట్ చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాము. ఫస్టుటైమ్ రిక్రూట్‌మెంట్‌లో వెయ్యి మందికి మేము రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తే అతి కష్టం మీద 783 మంది మాత్రము రిక్రూట్ కావడం జరిగింది. ఇంకా వేకెన్సీలు ఉన్నాయి, వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారి ప్రశ్నలో బహుశ నేను అనుకుంటున్నాను రాజేందర్‌గారి ఉద్దేశ్యం ఇవాళ కాంట్రాక్టు బేసెస్‌లో రిక్రూట్ చేస్తున్నారు వాళ్లకి

ప్రాధాన్యత ఏమి అని అయి వుంటే దానికి సమాధానం ఏమిటంటే రిక్రూట్‌మెంటు చేసేటప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి దానికి ఒక పద్ధతి ప్రకారంగా కాంట్రాక్టు బేసెస్ మీద ఎంత కాలం పనిచేస్తున్నారు పర్ ఇయర్ ఇంత అని వారి ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సుకు 55 మార్కులు పెట్టి, వారి సర్వీసెస్ కాంట్రాక్టు బేసెస్‌లో పనిచేస్తా వుంటే 45 మార్కులు పెట్టి , ఒక సంవత్సరం ట్రైబుల్ ఏరియాలో పనిచేస్తే 15 మార్కులు, రూరల్ ఏరియాలో పనిచేసిన వారికి సంవత్సరానికి 12 మార్కులు, అర్బన్ ఏరియాలో పనిచేసిన వారికి సంవత్సరానికి 2 మార్కులు అదనంగా నిర్ణయిస్తాము. , అంటే రూరల్ ఏరియాల్లో, ట్రైబల్ ఏరియాల్లో డాక్టర్సు కొరత తీవ్రంగా వుంది, కాబట్టి అక్కడ పనిచేస్తే వారికి ప్రాధాన్యత లభ్యం అవుతుందని ఇది కొంత ఆకర్షణంగా పనిచేస్తుందని ఉద్దేశ్యంతో ఆ విధానలు చేశాము. అలోపతిలోకాని ,ఆయుర్వేదంలో కాని, హోమియోపతిలో కాని అన్నిటిలోకూడా వేకెన్సీలు భర్తీ చేయడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నాము. ఏప్రియల్ 29న, రాష్ట్ర క్యాబినెట్ ఒక నిర్ణయం చేసింది ఇప్పుడు నేను చెప్పిన వివరాలు కాకుండా అదనంగా 1089 మంది డాక్టర్సును రిక్రూట్ చేయాలని, అలాగే మొత్తం కలిపితే స్టాఫ్ నర్సెస్, నర్సెస్, ప్యారా మెడికల్ స్టాఫ్, టెక్నిషియన్సు ఇవాళ అందరు కూడా కలిపితే 305 పోస్టులకు రెగ్యులర్ పే స్కేల్ మీద రిక్రూట్ చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. నోటిఫికేషన్ కూడా అతి త్వరలో జారీ కాబోతుంది కాబట్టి రిక్రూట్‌మెంటుకు సంబంధించినంతవరకు కాంట్రాక్టు బేసెస్ పద్ధతి మరి చోటు వుంది లేదు అని అనను. దాని కారణంగారెగ్యులరైజ్ చేయడానికి స్టేట్‌వే కాంట్రాక్టు బేసెస్ మీద ఉన్న వాళ్లను మేము రెగ్యులరైజ్ చేస్తున్నామని చెప్పడానికి వీలు లేదు. ఒక డాక్టర్సు కమ్యునిటి మెడికల్ అండ్ హెల్త్, అనేక డిపార్టుమెంట్సులో కాంట్రాక్టు బేసెస్‌లో పని చేస్తున్నారు. వాళ్ల నియామకం కూడా యూనిఫార్మ్‌గా లేదు. కాంట్రాక్టు బేసెస్ కూడా ఒక జిల్లాకు ఒక రకంగా వుంటుంది మరొక జిల్లాకు మరొక రకంగా వుంటుంది. అందువల్ల that is a separate issue. కాని మెడికల్ అండ్ హెల్త్‌లో కాంట్రాక్టు బేసెస్ మీద ఉన్నటువంటి వారికి ప్రాధాన్యత ఇచ్చి రెగ్యులర్ రిక్రూట్‌మెంటు కొనసాగించి వేకెన్సీలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. రాజేందర్‌గారు ఇంకో మాట అన్నారు. 30 పడకల ఆసుపత్రులలో డాక్టర్సు సఫిషియంట్ నెంబరు లేదు. నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను. చాలా కాలంగా కరెక్టుగా చెప్పాలంటే 1994 నుంచి ఇప్పటివరకు కూడా పెద్ద సంఖ్యలో ఆసుపత్రులు అప్ గ్రేడ్ చేయడం జరిగింది. అప్‌గ్రేడ్ ఆసుపత్రులలో బెడెడ్ స్ట్రెంథ్ కనబడడం లేదు. పెంచిన మేరకు డాక్టర్సును పోస్టు చేయలేకపోయాము, అలాగే నర్సెస్ లేరు, ఎక్విప్‌మెంటు లేదు వీటి అన్నిటిని చూసి ఇలా ఎంత కాలం కాగితం మీద మాత్రము ఉత్తర్వులు ఉంచుతాము. దీనికి ఏదైనా ఒక మార్గం కనుక్కోవాలని నాబార్డు దగ్గర నుంచి 125 కోట్ల రూపాయలు తీసుకుచ్చాము. దానిలో అధిక భాగం రిక్రూట్‌మెంటు ఆఫ్ డాక్టర్సు కోసం కొంత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్ట్రెంథన్ చేసే దాని కోసం మరి కొంత ఎక్విప్‌మెంటు కోసం మరి కొంత పెట్టి ఒక ప్రోగ్రామ్ ప్రకారంగా చేయాలని అనుకుంటున్నాము. సాధ్యమైనంతవరకు కాగితం మీద ఇంతవరకు ఇచ్చిన ఉత్తర్వులు అమలులోకి వచ్చేట ట్లుగా ప్రజలకు సేవ అందించే దానికి నేను కృషి చేస్తున్నాను అని చెప్పి ప్రభుత్వం తరుపున మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పారు రిక్రూట్‌మెంటు కోసం 1000 మందికి నోటిఫికేషన్ ఇస్తే 700 మంది పైన మాత్రమే అయినారు, నేను ఒకటి కోరుతున్నాను. రిక్రూట్‌మెంటు మీద ఆశ లేనప్పుడు ఇప్పటికే కాంట్రాక్టు బేసెస్‌లో ఎవరు ఉన్నారో వాళ్లను రెగ్యులరైజ్ చేస్తున్నారా? లేదా? నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. అసిస్టెంటు ప్రొఫెసర్సుకు ప్రొఫెసర్సుగా ప్రమోషన్సు లేవు, గత 5 సంవత్సరాల నుంచి ప్రమోషన్సు లేవు, చేస్తారా లేదా అని అడుగుతున్నాను. 30 పడకలు ఆసుపత్రులు ఇవాళ ఏర్పాటు చేస్తామనే మాట వాస్తవం, ఎప్పుడు లోగా చేస్తారు ఏమిటి? జిల్లా హెడ్ క్వార్టర్సులో 14 డాక్టర్సు పెట్టాలని దాని గురించి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా సబ్జెక్టుకు సంబంధించి ప్రశ్నకు సంబంధించి ఒక మాట చెప్పదల్చుకున్నాను. కాంట్రాక్టు పద్దతి మీద డాక్టర్సుకు సంబంధించి వారు చాలా విషయాలు చెప్పారు. నేను ఆ ప్రక్కకు వెళ్లను. ఈ కాంట్రాక్టు సిస్టమ్‌తో అపాయింటు చేసినటువంటి డాక్టర్సు, ఉస్మానియాలో టీచింగ్ ఆసుపత్రితో సహా మొదలు పెడితే పిహెచ్‌సిలలో చేరడం లేదు, మీరు తెలుసుకోలేకపోవడంవల్ల పేపరు మీద ఆర్డర్ ఇచ్చి వేస్తున్నారు. నెలల తరబడి ఊరుకుంటున్నారు. ఎక్కడైతే వేకెన్సీలు ఉంటున్నాయో అక్కడ చేరడం లేదు. ఒక వారం, 10 రోజుల్లో, 15 రోజులు డాక్టర్సుకు సంబంధించిన యూనియన్‌తో మీరు మీటింగ్ పెట్టండి. డాక్టర్సుతోటి మాట్లాడండి, వారు ఏదో కాగితాలు పడవేసి వెళ్లిపోతున్నారు.

ఉ.9.20

అందరు ఫ్లోర్ లీడర్స్‌తో, డాక్టర్స్‌తో మంత్రిగారు మీటింగ్‌పెట్టారు. ఉస్మానియాలో ఎండోక్రైనాలజీవంటి చోట్ల డాక్టర్స్‌లేరు. షుగర్ పేషెంట్స్ కోసం కాంట్రాక్ట్ పద్ధతుల్లో నియామకాలు జరిపారు. వారు సరిగా పనిచే యటంలేదు. అప్పుకోసం నాబార్డ్ వద్దకు పోయామని, టీచింగ్ హాస్పటల్స్‌లో చేపడతామని చెబుతున్నారు. ఎప్పుడు చేపడతారు? గ్రామాల్లో ఒక నానుడి ఉంది, "అప్పు కోసం మా నాన్న వెళ్లాడు, ఆ అప్పుతో పాడిగేదెలు కొంటాము, ఆ గేదె పాలు త్రాగితే నాకు బాగా బలం వస్తుంది, అప్పుడు మీ పని చూస్తాను" అని చెప్పినట్లుగా ఉంది.

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల): అధ్యక్షా, ఈ ప్రశ్నలో " 2006 డిసెంబర్ నాటికి కాంట్రాక్ట్ పూర్తి అవుతున్నవారి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి" అని అడిగితే ఆ విషయం పరిశీలనలో ఉన్నదని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈనాడు చాలా హాస్పటల్స్‌లో కావలసినంతమంది సిబ్బంది లేరు. ప్రధానంగా మెడికల్ ఆఫీసర్స్, ఫార్మాసిస్ట్‌ల ఖాళీలు చాలా ఉన్నాయి. పి.హెచ్.సి., ఎ.పి.వి.వి.పి. హాస్పటల్స్‌లో తగినంత సిబ్బంది లేరు. డాక్టర్స్‌ను కాంట్రాక్ట్‌పై తీసుకోవటంవలన వారి తమ విధులపై కాన్‌సన్‌ట్రేట్ చేయటంలేదు. ఎ.ఎన్.ఎమ్.లు, నర్స్‌లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్స్ మొదలగు వారిని కాంట్రాక్ట్ పద్ధతిపై వేయటంవలన వారు సొంత పనులు చేసుకుంటున్నారు తప్ప మరొకటి చేయటంలేదు.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం) : అధ్యక్షా, పి.హెచ్.సి.లలో వైద్యులు లేక రాష్ట్రవ్యాప్తంగా, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కె.జి.హెచ్. డాక్టర్లు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూ వైద్య సేవలను బంద్ చేస్తున్నారు. మా నియోజకవర్గంలోని ఒక వ్యక్తి చనిపోయాడు. నా నియోజకవర్గంలోని పిట్టాడ గ్రామంలోని రంగబాబు అనే వ్యక్తి చనిపోయాడు. కె.జి.హెచ్. డాక్టర్స్ స్ట్రైక్‌వలన వైద్యసేవలు అందక 5 మంది చనిపోతే అందులో ఒక వ్యక్తి నా నియోజకవర్గానికి చెందిన వ్యక్తి. స్ట్రైక్ ఉపసంహరించేట్లు చూడాలి. ఎందుకంటే వైద్య సేవలు సరిగా అందచేయటంలేదు. గ్రామాల్లో గున్యా జ్వరం, వైరల్ ఫీవర్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిని అరికట్టటానికి ఇమ్మీడియెట్‌గా వైద్య బృందాలను పంపించవలసిన అవసరం ఉన్నది.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మంత్రిగారి సుదీర్ఘ సమాధానంలో వారు చెప్పింది ఏమంటే వెయ్యిమంది కాంట్రాక్ట్ డాక్టర్స్ కోసం నోటిఫికేషన్ ఇస్తే సుమారు 700 మంది వచ్చారన్నారు. నిరుద్యోగం ఏ

స్థాయిలో ఉన్నదో మనకు తెలుసు. ఏదైనా పోస్ట్ ఖాళీగా ఉందంటే చాలామంది వస్తున్నారు. ఒక పోస్ట్ 50 నుండి 100 మందిదాకా వస్తున్నారు. అటువంటప్పుడు డాక్టర్స్ పోస్ట్‌కు ఎందుకు రావటంలేదు? గవర్నమెంట్ సర్వీస్‌లో చేరటానికి డాక్టర్స్ ఎందుకు ముందుకురావటంలేదు? కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీచేయటంవలన లైఫ్ సెటిల్ అవుతుందనే నమ్మకం వారికి లేదు. ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలి. వైద్యం అవసరం ఉన్నది. బడుగు, బలహీనవర్గాలకు వైద్యం అవసరం ఎంతైనా ఉన్నది. సరైన వైద్యం అందుకునే హక్కు రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరికి ఉన్నది. కాంట్రాక్ట్ డాక్టర్స్ నియామకాలకు సంబంధించిన నార్మ్స్, కండిషనాలిటీస్‌ను పునఃసమీక్షిస్తారా, లేదా? పారామెడికల్ సిబ్బందికి సంబంధించిన ఖాళీలు ఉన్నాయి. వారిని కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుంటారా? వారిని తీసుకోవటంద్వారా వైద్యాన్ని మెరుగుపరచటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, డాక్టర్స్ ఎంపికకు సంబంధించి ఇచ్చిన జవాబులో స్పష్టత లేదు. ఇందులో మూడు అంశాలు ఉన్నాయి. డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? మెడికల్ కాలేజెస్‌లో సూపర్ స్పెషాలిటీస్ కూడా ఉన్నాయి. సూపర్ స్పెషాలిటి డిపార్ట్‌మెంట్స్‌లో కూడా ఖాళీలు ఉన్నాయి. అటువంటి ఖాళీలు ఎన్ని ఉన్నాయి? అదేవిధంగా ఎ.పి.వి.వి.పి.లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? అన్నీ గుత్తగా కట్టి సమాధానంలో సుమారు 325 మంది పనిచేస్తున్నారని చెప్పారు. ఎంపికచేసే సందర్భాలలో కూడా ఖాళీలు పూర్తిగా నింపటంలేదు, రిపోర్ట్ చేయటం లేదు. న్యూరో సర్జరీ, కార్డియో థొరాసిక్, కార్డియాలజీలలో డిగ్రీలు పొందినవారిని కూడా కాంట్రాక్ట్ పద్ధతిలోనే భర్తీచేస్తామంటే ఎట్లా? My question is very specific. మెడికల్ కాలేజెస్‌లో, సూపర్ స్పెషాలిటి విభాగాల్లో మీరు కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఎందుకు తీసుకుంటున్నారు? తక్షణమే డ్యూటీలో జాయిన్ అవుతామని వచ్చిన డాక్టర్స్‌కు అపాయింట్‌మెంట్స్ ఇవ్వటంలో మీకు ఉన్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఇక్కడ ఇంత పెద్ద డిస్కషన్ జరుగుతోంది. విశాఖపట్నంలో ఒక ఇన్సిడెంట్ జరిగితే కరీంనగర్‌లో పనిచేయరు. 27% ఒ.బి.సి. రిజర్వేషన్ ఇస్తే డాక్టర్ వేణుగోపాలరావు స్ట్రైక్ చేస్తారు. అటువంటి స్ట్రైక్‌లను బ్యాన్ చేయటానికి ఏవైనా చర్యలు తీసుకుంటారా? డాక్టర్స్, పోలీసులు స్ట్రైక్‌చేస్తే ఎట్లా? డాక్టర్స్ స్ట్రైక్ చేయకుండా ఉండటానికై ప్రభుత్వం నిర్దిష్టంగా ఏవైనా చర్యలు తీసుకుంటుందా? విశాఖపట్నంలో ఎవరో ఒకరు ఎమోషన్‌కు లోనై డాక్టర్‌పై చేయి చేసుకుంటే కరీంనగర్, నిజామాబాద్‌లలోని పేషెంట్స్ ఎందుకు చనిపోవాలి? ఒ.బి.సి. రిజర్వేషన్ ఇస్తే దానిపై వేణుగోపాలరావు చర్యను సమర్థిస్తూ చంద్రబాబునాయుడుగారు, దేవేందర్‌గౌడ్‌గారు తెలుగుతేజానికి నష్టం జరిగిందని మాట్లాడారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్ ): అధ్యక్షా, తరతరాలుగా ఈ దేశంలో అణగారిన వర్గాలకు రిజర్వేషనే కాదు సకల సౌకర్యాలు కావాలని చెప్పే వ్యక్తులము మేము. ఒ.బి.సి. రిజర్వేషన్‌పై మేమేమి మాట్లాడామో తెలియక రాములుగారు మాట్లాడటం మంచి పద్ధతి కాదు. We strongly support that cause. అది కావాలనే పట్టుదలతో ఉన్నాము. ఈ సమాజంలో అసమానతలు తొలగిపోవాలని మాట్లాడే వ్యక్తులము మేము. ఆ విషయాలు ఆయనకు తెలిసో, తెలియకో మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

ఉ.9.30

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మామూలుగా ఈ క్వశ్చన్‌కు ఆన్సర్‌తో నేనొచ్చాను. అలా కాకుండా జనరల్ డిస్కషన్‌గా మారిపోయింది. సభలోవున్న ప్రతి సభ్యునికి మరియు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనుకున్నా ఇప్పుడు వైద్య సేవలు తృప్తికరంగా లేవు. అది డాక్టర్ల కొరత కావచ్చు ఎక్విప్‌మెంట్స్ కొరత కావచ్చు.ఏవిధమైన కొరత అయినా కానివ్వండి ఇప్పుడు సభ్యులు కొరత వుందని వ్యక్తపరచిన భావనతో నేను ఏకీభవిస్తున్నాను. మనకు స్వతహాగా డాక్టరైన రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రెండున్నర సంవత్సరాలుగా చాలాకాలం పెండెన్సీలో వున్న సమస్యలను ఒకటి తరువాత ఒకటి పరిష్కారం కలిగిస్తున్నాం. ఇందాకే మనవి చేసినట్లు 1994 నుండి కాగితాల మీద వున్న వాటిని ఒక పద్ధతి ప్రకారం కావలసిన డెఫిషియన్సీస్ అన్నిటిని ఫిలప్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాం. రెండవది అకడమిక్ లైన్లలో వున్న చాలా కోర్సులకు రికగ్నిషన్ కూడా పోయే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల టీచింగ్ కేడర్‌లో మెడికల్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేసేదానికి 151 మంది ప్రొఫెసర్స్‌కి నిన్ననే ప్రమోషన్స్ కూడా ఇవ్వటం జరిగింది. చాలా కాలంగా హారిజాంటల్ అని, వర్టికల్ అని ఏవో కారణాలతో కోర్టుల్లో వున్నాయి. ఉన్నా కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో నిన్న ప్రమోషన్స్ ఇచ్చాం. అసలు ప్రశ్న కాంట్రాక్ట్ బేసిస్‌లో వున్న వారికి సంబంధించింది. అసలు కాంట్రాక్ట్ సిస్టం ఎందుకు మొదలుపెట్టారు? అధ్యక్షా, ఆనాడున్న పరిస్థితుల్లో కాంట్రాక్ట్ సిస్టం మొదలుపెట్టారు. దీనిని స్ట్రెయిటవే రెగ్యులరైజ్ చేయాలంటే అనేకమైన అవాంతరాలున్నాయి. మామూలుగా మనకున్న నిబంధనల ప్రకారం రిజర్వేషన్స్ వుండాలి. ఏరియావైజ్ కూడా చూడాలి. ఇవన్నీ కూడా చూడకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎవరు ఏ వర్గానికి చెందిన వారు, పర్సెంటేజ్ వుందా లేదా అనేవి ఏవీ చూడకుండా తీసుకోవటం జరిగింది. అలాంటివి స్ట్రెయిటవే ఈ డిపార్ట్‌మెంట్‌లోనే కాదు, ఏ డిపార్ట్‌మెంట్‌లో అయినా రెగ్యులరైజ్ చేయటానికి కుదరదు. లాస్టియర్ 450 మంది స్పెషలైజ్డ్ టీచింగ్ డాక్టర్లను రిక్రూట్ చేసుకోవడం జరిగింది. అలాగే, చాడా వెంకటరెడ్డి గారికి తెలుసు. నేను వారితో ఎన్నోసార్లు మాట్లాడాను. ఈ వన్ ఇయర్‌లో మూడు, నాలుగు సార్లు పిలిచి వారందరి సలహాలు అడిగాము. ఎలా రిఫార్మ్స్ చేపడదామని ఎలా మెరుగుపరుద్దామనిఅడగడం జరిగింది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం సరైన ఆలోచనచెయ్యాలని చెప్పారు. నిజమే, అదే చేస్తున్నాము. ఆ ప్రయత్నంలోనే ఉన్నాము. మెరుగైన సర్వీసెస్‌కి సంబంధించి ఆలోచిస్తున్న తరుణంలో రిక్రూట్‌మెంట్‌కి సరైన అభ్యర్థులు ఎందుకు రావడం లేదంటే మనం ఇస్తున్న జీతభత్యాలు సరిపోవడం లేదని. 1987కి ముందు రిక్రూట్ అయిన వారికి నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్ ఇచ్చేవారు. 1987 తరువాత రిక్రూట్ అయిన వారికి బ్యాన్ అఫ్ ప్రైవేట్ ప్రాక్టీస్ విధించారు. కాని, నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్ ఇవ్వటం లేదు. ఇది కూడా ఒక అనామలీగా ఉంది దీనిపై డాక్టర్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నేను వారితో మాట్లాడి అందరి అభిప్రాయాలు తీసుకున్నాను. హెచ్చు మంది అభిప్రాయం ప్రకారం కాగితం మీద ఉంది. కాని, ఆచరణలో సాధ్యం కాకుండా ఉండిపోయింది. కొంతమంది ఈ బ్యాన్ గురించి ఫీలవుతున్నారు కాబట్టి to make their job very attractive, ఆ డిస్పారిటీని తొలగించడం కోసం బ్యాన్‌ను లిఫ్ట్ చెయ్యడం జరిగింది. అకెడమిక్ లైన్‌లో ఉన్నవారికియు.జి.సి స్కేల్స్ ఇవ్వడం అనేది దేశంలోనే మన రాష్ట్రంలో మనమేముందుగా నిర్ణయం తీసుకోవడర జరిగింది. రమారమి యాభై నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం అది. మంచి ప్రొఫెసర్స్ లేకుండా మంచి డాక్టర్స్‌ను ప్రొడ్యూస్ చెయ్యడం అనేది ఒక డెఫిషియెన్సీగా ఉంది. అదే విధంగా ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డెఫిషియెన్సీ కూడా ఉంది. ఓవర్‌నైట్‌లో ఇవి చెయ్యాలంటే దానికి సమాధానం చెప్పడం కష్టం. We are on the job. మీ అందరి సలహాలు కూడా తీసుకుంటున్నాము. నాకు బాగా గుర్తు. డా.సత్యనారాయణ అని పాలకొల్లు శాసనసభ్యులుగా ఉన్నవారు ప్రాక్టీసింగ్ డాక్టరు. వారు ఎంతో అనుభవంతో వారు సలహా చెప్పారు. కొన్ని సందర్భాలలో నాగం జనార్థన రెడ్డి గారు కూడా డాక్టర్‌గా పనిచేసిన వారు కాబట్టి వారు కూడా

రెండు, మూడు మీటింగ్స్‌కి వచ్చారు. వారితో కూడా సలహాలు తీసుకున్నాము. అలాగే అందరి సలహాలు తీసుకొని మెరుగైన రీతిలో చెయ్యాలని మా ఉద్దేశ్యం.

(తెలుగుదేశం సభ్యుడైన శ్రీ కె. అచ్చన్నాయుడు గారిచే అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: సార్, అచ్చన్నాయుడు గారి లాంటి యువకుడు వెనుకటితో పోల్చి అప్పటి లాగే ఇప్పుడు కూడా జరగడం లేదంటే ఎట్లా? గత 9 సంవత్సరాలలో ఎక్కువ పే స్కేల్స్ మీద ఎక్కడైనా ఒక డాక్టర్‌ను రిక్రూట్ చేసిన పాపాన పోయామా? ఇవ్వాళ ఇలా మాట్లాడితే ఎట్లా?

(శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తిగారిచే అంతరాయం)

బలరామకృష్ణ మూర్తి గారు ఏమి మాట్లాడుతున్నారు? మీ వెనుక కూర్చున్న ఆయనకు చెప్పండి. మేము చేస్తున్నా చెయ్యడం లేదని చెబుతున్నారు. మేము రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. దయచేసి అర్థం చేసుకోండి. చాడా వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ఇన్ని జరుగుతున్నా ఎక్కడో ఏదో లోపం ఉంది, దానిని సరిచేసే ఆలోచన చెయ్యమన్నారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ: అయ్యా బలరాం గారు! నాకు వయసు పెరిగింది కాబట్టి కొంచెం చెవుడు వచ్చింది. మీకు ఏమిటంటే, చూపే మందం అసలు. మీకు కనపడేదంతా ఇంకొక రకం రంగులో కనబడుతుంది. సార్, ఇలాంటి రన్నింగ్‌కామెంట్రీ చేస్తే నేను కూడా అయిదు రెట్లు చెప్పగలను. బాజాభజంత్రీయా, సన్నాయా ఏవి కావాలన్నా దాని ప్రకారం చెప్పగలను. అలాంటి చరిత్ర చెప్పడానికి కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వ్యవస్థలో ఉన్న, సిస్టమ్‌లో ఉన్న డిఫికల్టీస్ గురించి చెబుతున్నారు దయచేసి అర్థం చేసుకోండి. ఇది క్వశ్చన్ అవర్. చాలా లిమిటెడ్‌గా ఉంటుంది. ఇద్దరు, ముగ్గురు సభ్యులు అడిగారు కాబట్టి మినిస్టర్ గారు కొంచెం ఎలాబరేట్‌గా చెబుతున్నారు. మీరు దానిని ఈ విధంగా ఇంటర్‌ప్రిట్ చేసుకోవడం బాగాలేదు. ప్లీజ్ అండర్‌స్టాండ్. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: తమరి అనుమతితో వారు ప్రశ్నలు వేశారు. మీ అనుమతితో నేను సమాధానం చెబుతున్నాను. బలరామకృష్ణమూర్తి గారు నేను మొహం చూసి చెబుతున్నానని అంటున్నారు. మొహం చూసి జవాబుచెప్పే ప్రశ్నే లేదు. ఇది జనరల్ డిస్కషన్‌గా కన్వర్ట్ అయ్యింది. అచ్చన్నాయుడు గారు ఏమి జరగడం లేదంటే గత సంవత్సర కాలంగా విశేషమైన ప్రయత్నం చేస్తున్నాము, వెయ్యి మందిని గైనకాలజిస్టులను ఒకేసారి కొత్తగా రిక్రూట్ చేశాము. ఎందుకంటే ఇప్పుడు ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ అంటున్నాము కాబట్టి ప్రతి గైనకాలజిస్టుకి రెగ్యులర్ పే స్కేల్‌కాకుండా అడిషినల్‌గా ఆర్.పి.హెచ్.2 క్రింద రు. 10,000 ఎక్స్‌ట్రా ఇచ్చి వారిని రిక్రూట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఏజెన్సీ ఏరియాలలో డాక్టర్స్ లేరు. ప్రతి సంవత్సరం మలేరియా గాని ఇతర జ్వరాలు కాని వస్తున్నాయి. అందుకే, ఏజెన్సీ ఏరియాస్‌లో పనిచేసే డాక్టర్స్‌కు రెగ్యులర్ పే స్కేల్స్ కాకుండా నెలకు రు. 3000 చొప్పున ఇవ్వడం జరుగుతున్నది. అంతేగాక రెగ్యులర్‌గా పనిచేసే ఏజెన్సీ ఏరియాస్‌లో రెండేళ్లకే he will get himself qualified for P.G. in service candidate. అలాగే, రూరల్ ఏరియాస్‌లో అయితే రెండేళ్లు పనిచెయ్యాలి. అట్లాగే ఏదైనా నా ఒక్క స్వంత ఆలోచనతో కాకుండా

అందరి సలహాలు తీసుకొని చెయ్యడం జరుగుతున్నది. ఎక్కడైనా ఒకటో అరో కొంచెం అభిప్రాయభేదం జరిగితే దానిని కూడా దృష్టిలోకి తీసుకోవడం జరుగుతుంది. నర్సింహయ్య లాంటి వారు డాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీస్‌కి సంబంధించి బ్యాన్ లిఫ్ట్ చెయ్యమన్నారు. మిగిలిన వారితో కూడా మాట్లాడాను. అందరు చెప్పిందల్లా చెయ్యడం సాధ్యం కాదు. ఈరోజు కూడా పదకొండు గంటలకు డాక్టర్లతో మాట్లాడవలసి ఉంది. వైజాగ్‌లో జరిగిన ఇన్సిడెంట్ గురించి ఏమి జరిగింది, ఏమి చర్య తీసుకున్నామో దాని పర్యవసానం ఎట్లా ఉంది ఆ విషయంలో కూడా మీ సలహాలు కావాలని కోరుతున్నాను. అక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందరి సలహాలు కూడా తీసుకుంటున్నాము.
ఉ.9.40

మీ సలహాలు తీసుకోవాలనే ఆతృత ఉందే గాని పరిస్థితులను మెరుగుపరచడం కోసం సింగిల్ హ్యాండెడ్‌గా చేస్తామనుకోవడం లేదు. ఇది ఒక రకమైన సెన్సిటివ్ డిపార్టుమెంట్. కావలసిన వైద్య సేవలు అందాలి. రిక్రూట్‌మెంట్ విషయానికి సంబంధించి రూల్స్ ఉన్నాయి. ఇప్పుడు మరొక 1089 మంది డాక్టర్లను నియమించాం . 3500 పోస్టులను రెగ్యులర్ పే స్కేల్స్‌క్రింద నియమించడానికి 29.4. 06 న నిర్ణయించాం . రిక్రూట్‌మెంటులో రిజర్వేషన్ కేటగిరీస్ ఉంటాయి. అందులో డాక్టర్స్ రావాలి. జనరల్ కేటగిరీలో రావడం లేదన్నది కాదు, వస్తున్నారు. కొన్ని స్పెసిఫిక్ కేటగిరీస్‌లో రావడం లేదని వెంకటరెడ్డిగారు చెప్పిన మాట వాస్తవమే. వారిని రప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఈ సమస్య మన రాష్ట్రానికే కాదు, మొత్తం భారతదేశమంతా వుంది. మొన్న 8వ తారీఖున కేంద్ర మంత్రితో మాట్లాడితే, ఈ డాక్టర్స్ కొరత అన్ని రాష్ట్రాలలో వుంది రోశయ్యా అనే మాట వారు కూడా చెప్పారు. We are trying to do what is possible to improve the situation.

## సెక్స్ వర్కర్లకు లైసెన్సులు

ప్రశ్న నెం.32(5519)

డా. ఎస్. శైలజానాథ్ (శింగనమల )– గౌరవనీయులైన పాఠశాల విద్యా, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సొసైటీలో సెక్స్ వర్కర్లు అనేక విధాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) సెక్స్ వర్కర్లకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఏదైనా గణాంకాలున్నాయా?
ఇ) సెక్స్ వర్కర్లకు సరైన ఆరోగ్య భద్రత కల్పించడానికి, వారికి ఇతరులు పెట్టే బాధల నుండి రక్షణ కల్పించడానికి ఉత్తర్వులు సెక్స్ వర్కర్లకు లైసెన్సులను జారీ చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?

**పాఠశాల విద్యా, మహిళాభ్యుదయం శాఖ మంత్రి (శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి) :**

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చాలా స్పష్టంగా, వివరంగా గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది. దాన్ని మళ్లీ మొత్తం చెప్పమంటే చెబుతాను. లేదంటే గౌరవ సభ్యుల కోరిక మేరకు క్లుప్తంగా సమాధానం చెప్పమన్నా చెబుతాను.

అ) అవునండీ

ఆ) ప్రభుత్వం వద్ద ఖచ్చితమైన గణాంకాలు ఇప్పటివరకు ఏమీ లేవు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో లక్ష నుంచి లక్షన్నర వరకు సెక్స్ వర్కర్స్ ఈ వృత్తిలో ఉండవచ్చని అనధికారమైన అంచనా .

ఇ) సెక్స్ వర్కర్స్‌కు లైసెన్సులు జారీ చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమీ లేదండీ .

(Dr. S.Sailajanath and Sri Thota Gopalakrishna tried to speak)

MR.SPEAKER: The other answer is also given elaborately. Now only one member. Between two of you, anyone. It is already 9.30 a.m. Anyone of you please.

డాక్టర్ ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఈ ప్రశ్న వేయడానికున్న నేపథ్యమేమంటే – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎయిడ్స్‌లో ప్రథమ స్థానానికి పోతుండడం, ప్రభుత్వేతర సంస్థలు అనేక విధాల కష్టపడుతున్నా సరే రోజురోజుకు రాష్ట్రంలో ఎయిడ్స్ రోగుల సంఖ్య పెరుగుతుండడం ఒకటి . రెండోది – ఎయిడ్స్ స్ప్రెడ్ కావడానికి సెక్స్ వర్కర్స్ యొక్క పాత్ర దాదాపు 70 శాతం వుందని స్టడీస్ చెబుతున్నాయి. అనంతపురం జిల్లాలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులను పరిశీలించినపుడు అత్యంత కరవున్న కదిరి, నల్లమడ ప్రాంతాలలో మహిళలు ఈ వృత్తిలోకి అయిష్టంగానో, లేకపోతే దారిద్ర్యం నుండి తప్పించుకోవడానికి దీన్ని ఒక మార్గంగా ఎంచుకుని వందల సంఖ్యలో ఎయిడ్స్ జబ్బుతో తిరిగిరావడం, పదుల సంఖ్యలో మన కళ్ల ముందే మరణించడం జరుగుతోంది. ఇంత దయనీయమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే నేను ఈ ప్రశ్నను వేశాను అధ్యక్షా . మొత్తం మీద ప్రభుత్వం సెక్స్ వర్కర్స్‌ను వాణిజ్యపరంగా, లైంగికంగా దోపిడీకి గురైన బాధితులుగా గుర్తిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇది రైట్ టైమ్. ఈ విషయంపై చర్చ జరగాలి. మా జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు పెద్ద సంఖ్యలో పని చేస్తున్నాయి. అనధికార లెక్కల ప్రకారం మాజిల్లాలో ప్రతి సంవత్సరం రెండు వేల మంది ఈ వృత్తిలోకి పోతున్నారని ఒక అంచనా వేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం నాలుగు నుంచి ఐదు వందల మధ్యలో చిన్న పిల్లలు, పెద్ద వాళ్లు ఈ వృత్తిలోకి లాగబడుతున్నారనే విషయం తెలియవస్తోంది. ఈవిధంగా ఈ వ్యాధి బారిన పడుతున్నట్లుగా ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ప్రభుత్వాన్ని, ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను . ఇప్పటికైనా సరే చాలా సమాచారం ఇచ్చారు, నాకు ఐసిడిఎస్ వాళ్లు ఫోనులో సమాచారం ఇచ్చారు, అదే సమాచారం ఇక్కడ కూడా వుంది. స్పెసిఫిక్‌గా ఈ రాష్ట్ర యువతను రక్షించడంలో భాగంగా ఒక సర్వే చేయించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెక్స్ వర్కర్స్ సంఖ్య రానున్న కొద్ది సంవత్సరాలలో దేశంలోనే ప్రథమ స్థానానికి వెళుతుంది. రాష్ట్రంలో ఒకటిన్నర లక్షల మంది సెక్స్‌వర్కర్స్ వున్నట్లు మేడమ్ చెప్పారు. కాని పని చేస్తునన సంస్థలు మొత్తం రాష్ట్రంలో మూడు లక్షల మంది వున్నట్లు చెబుతున్నాయి. అదే విధంగా ఒక లక్ష మంది వేరే రాష్ట్రాలకు వెళుతున్నట్లు ఒక పెద్ద స్టడీ కూడా వుంది. దీన్ని ఊరకే పైపైన చూడకుండా ఈ రాష్ట్రాన్ని, ఈ రాష్ట్ర యువతను రక్షించడంలో భాగంగా చర్యలు తీసుకోవాలి. ఇంకా లోతుగా పరిశీలిస్తే, ఇది మానవ హక్కులకు సంబంధించిన జనరల్ సమస్య . దీన్ని దృష్టిలో పెట్టుకుని ఒక సమగ్రమైన సర్వే చేయించాలి. ఇందులో ఏఏ గ్రూప్స్ ఇన్వాల్వ్ అవుతున్నాయి, ఏఏ preventable causes వున్న వ్యక్తులు

ఈ వృత్తిలోకి వస్తున్నారనే తదితర అంశాలపై సమగ్రమైన, శాస్త్రీయమైన సర్వే చేయించి ఈ వృత్తిని ఆపడానికి, తద్వారా ఈ రాష్ట్రాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. లైసెన్సులు జారీ విషయంపై ఎందుకు ప్రశ్న వేశానంటే – మార్కెట్‌ను శాసిస్తున్న ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కటి వ్యాపారానికి అనుకూలంగా మారవచ్చు . హాలెండులో ఒక స్టడీ వుంది, పది సంవత్సరాలుగా తమ మెంబర్స్‌లో ఇంతవరకు ఒక్క ఎస్‌టిడి కేసు కూడా రాలేదని ధైర్యంగా ఒక అసోసియేషన్ వాళ్లు నెట్‌లో డిక్లేర్ చేశారు. భారతదేశంలో ఇది అనేక నైతిక సమస్యలతో కూడుకున్న ప్రశ్న కాబట్టి ఈ సెక్స్ వర్కర్స్‌కు సంబంధించిన విషయాన్ని అనేక కోణాలలో పరిశీలించి, ముఖ్యంగా మహిళలను రక్షించడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎంత అన్యాయంగా చెప్పారంటే – ఆంధ్రప్రదేశ్ సెక్స్ వర్కర్స్‌కు బాగా డిమాండ్ వుందంటున్నారు. ఎందుకంటే వీళ్లు ఏ పరిస్థితులకైనా అడ్జస్ట్ అవుతారని ఒక సోషియల్ వర్కర్ అనంతపురంలో చెప్పారు నేను ఫోన్ చేసినపుడు . కావున దయచేసి ఒక సమగ్రమైన సర్వే చేయించి, వీరికి ఒక మంచి పునరావాస ప్యాకేజీతో ముందుకు రావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ప్రజా సంక్షేమాన్ని కోరే మన పెద్దలు ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ కార్యక్రమాలు అమలు కావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ ఈ విషయానికి సంబంధించి సంతృప్తికరమైన సమాధానం చెబుతాను. కడప, అనంతపూర్, చిత్తూరు జిల్లాలను కలిపి నెట్‌వర్కింగ్ చేసి ఒక common plan of action తో 'స్త్రీ' అనే ఒక ఎన్‌జీఓ తో Protection and Care కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఈ విషయం మీద సర్వే జరపమని కోరారు. ఈ సర్వే చేయడమన్నది చాలా కష్టమైన పని . ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సమస్యను లోతుగా అధ్యయనం చేసి, పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. అలాగే యుఎన్‌డిపి ' తాహ' అనే కార్యక్రమం ద్వారా 14 జిల్లాలలో ఆరు ఎన్‌జీఓలను కలిపి వారి అనుభవంతో ఈ ట్రాఫికింగ్ జరుగుతున్న ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని సర్వే చేయడం జరుగుతున్నది. ఈ సెక్స్ వర్కర్స్ పునరావాసం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా ఉన్నాయి. ఈ నోట్‌ను సభ్యులందరికీ పంపిస్తాను. చాలా విపులంగా ఇందులో చెప్పడం జరిగింది. పోలీసు డిపార్టుమెంటు ఏమి చేస్తోంది, ఎన్‌జీఓస్ ఏమి చేస్తున్నారు, యునిసెఫ్, స్వచ్ఛంద సంస్థలు ఏమి చేస్తున్నాయి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్ నియంత్రణ సొసైటీ వాళ్లు ఏమి చేస్తున్నారనే విషయాలకు సంబంధించి ఈ నోట్‌లో చాలా విపులంగా వుంది. కావాలంటే ఈ నోట్‌ను గౌరవ సభ్యులందరికి సర్క్యులేట్ చేస్తాం .

MR. SPEAKER: Prevention of H.I.V. Aids-కు సంబంధించి శాసనసభ్యుల ఫోరం ఒకటి వుంది. The forum should meet more often. Yes, that is enough...I am sorry.

## గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల స్థాయి పెంపుదల

ప్రశ్న నెం.33(5625)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి, జి. దేముడు (చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలీ (విజయవాడ-పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్) - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో గురుకులం, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మొత్తం సంఖ్య ఎంత?

ఆ) వాటిని డిగ్రీ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?

ఇ) అయితే, ఎప్పటిలోగా ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చుతుంది?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సొసైటీ, షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు విద్యా అవసరాలను తీర్చడానికి నెలకొల్పబడిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ . గురుకులం క్రింద మొత్తం124 విద్యా సంస్థలు పని చేస్తున్నాయి. అవి దిగువ వివరించిన విధంగా వివిధ స్థాయిల్లో ఎస్‌టి లకు విద్యా అవసరాలను తీరుస్తున్నాయి.

| వరుస సంఖ్య | స్థాయి | సంస్థ | సంఖ్య |
|---|---|---|---|
| 1. | ప్రైమరీ స్థాయి | చిన్న గురుకులం | 41 |
| 2. | సెకండరీ స్థాయి | నైవాసిక పాఠశాలలు | 33 |
| 3. | సెకండరీ హయ్యర్ సెకండరీ | అప్‌గ్రేడెడ్ నైవాసిక జూనియర్ కళాశాలలు | 38 |
| 4. | ఇంటర్మీడియేట్ | నైవాసిక జూనియర్ కళాశాలలు | 06 |
| 5. | విశిష్ట విద్యాసంస్థలు | పాఠశాల, ఇంటర్మీడియేట్ విద్యా రెండింటితో | 03 |
| | | ఇంటర్మీడియేట్ విద్యా మినహా | 03 |
| 6. | ఉన్నత విద్య | నైవాసిక డిగ్రీ కళాశాలలు | లేవు |

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.50

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, వాస్తవంగా ఈ ప్రశ్న ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించి వేశాము . ఎందుకో మార్పు చేయబడింది. ఎస్‌సి, ఎస్‌టి శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించి మేము అడిగాము. ఎస్‌సి, ఎస్‌టిలు, దళితులు విద్యాపరంగా వెనుకబడి ఉన్నారనే కారణంగా ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఎఐ సొసైటీ ద్వారా వారిని ప్రత్యేకంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం రెసిడెన్షియల్ పర్పస్‌లో కొనసాగిస్తుంది. దీనికి సంబంధించి మన రాష్ట్రంలో సోషల్‌వెల్ఫేర్‌కు సంబంధించి పదవతరగతి వరకు ఉన్నాయి. వాటిని ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసినవి ఉన్నాయి. ఇంటర్ తరువాత సోషల్‌వెల్ఫేర్ ఎపిఎస్‌ఆర్‌ఐఇఎ సొసైటీ ద్వారా ఎన్నో నడుస్తున్నాయి. ఎస్‌టిలకు సంబందించి వివరాలు ఇచ్చారు. వాటిని డిగ్రీ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనలున్నాయా? ఇంటర్ తరువాత డ్రాప్ అవుతున్నారు. డిగ్రీ చదవలేక పూర్తిగా వృత్తి పని చేయలేక నిరాశ్రయులయ్యే పసరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని చెబుతున్న దశలో గౌరవ ముఖ్యమంత్రిగారు రెసిడెన్షియల్ పర్పస్‌లో డిగ్రీ కాలేజీలు ప్రారంభిస్తారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు సోషల్‌వెల్ఫేర్ గురించి అడిగారని , ఆ వివరాలు రాలేదని అన్నారు. దానికి సంబందించిన సమాచారం చెబుతాను. రాష్ట్రంలో సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్సు మొత్తం 296 ఉన్నాయి. వాటిలో 201 స్కూల్సు ప్రత్యేకంగా ఎస్‌సి అమ్మాయిలకు, 95 స్కూల్సు బాలురకు ప్రత్యేకించబడినవి. 148 స్కూల్సును ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 17 ఎన్‌టిపిసి లాంగ్‌టర్మ్ బ్రిడ్జి రెసిడెన్షియల్ స్కూల్సును గత సంవత్సరం ప్రారంబించడం జరిగింది. మరో మూడు కొత్త రెసిడెన్షియల్ స్కూల్సును మంజూరు చేయడం జరిగింది. మూడు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సును, మూడు కాలేజి ఆఫ్ ఎక్సలెన్సును ప్రారంభించడం జరిగింది. ఈ విధంగా రాష్ట్రంలో లక్షా ముప్పై అయిదువేల మంది ఎస్‌సి బాలబాలికలకు రెసిడెన్షియల్ స్కూల్సు ద్వారా ప్రత్యేకంగా విద్యను అందిస్తున్నాము. డిగ్రీ కళాశాలలు ప్రారంభిస్తే బాగుంటుందని అన్నారు. డిగ్రీ విద్య హయ్యర్ ఎడ్యుకేషన్ వాళ్లు చూస్తారని గౌరవసభ్యులకు కూడా తెలుసు. గిరిజల పిల్లలకు ప్రత్యేకంగా ఏజన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ కళాశాలలు అన్ని జిల్లాల్లో ఉన్నాయి. ఇంటర్ చదివిన తరువాత ఎంసెట్ ద్వారా ఎమ్‌బిబిఎస్, బిటెక్, బి.ఇ., బిడిఎస్ మొదలైన కోర్సులకు వెళ్లే అవకాశం ఉంది. వృత్తి విద్యాకోర్సులలో చదువుకుంటేనే వారికి పని ఉంది. డిగ్రీకి అంత ప్రాధాన్యత ఉందా? అని అడుగుతున్నాను. దీని గురించి గత శాసనసభలో కూడా అడిగారు. పరిశీలిస్తామని చెప్పాము. దీని గురించి ప్రభుత్వం పరిశీలించి అవకాశం ఉంటే మేము ప్రయత్నం చేస్తాము.

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఎఇ సొసైటీ క్రింద 21,500 మంది జూనియర్ కళాశాలల్లో చదువుతున్నారు. గిరిజన కళాశాలలో ఐదువేలమంది విద్యార్థులు చదువుతున్నారు. మంత్రిగారు హయ్యర్ ఎడ్యుకేషన్ వారు చూస్తారని అన్నారు. సెకండరీ స్థాయి దాటితే జూనియర్ కళాశాలలను, డిగ్రీ కళాశాలలకు హయ్యర్ ఎడ్యుకేషన్ వారే పర్మిషన్ ఇస్తారు. దానికి టెక్నికల్ అడ్డు పెట్టక్కరలేదు. ప్రభుత్వానికి దీనిపై చిత్తశుద్ధి ఉందా? మనస్సుంటే మార్గముంటుంది. వృత్తిపరమైన కోర్సులకు వెళ్లడానికి అవకాశం ఉందని అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచవలసిన అవసరం ఉంది. ఇంటర్మీడియట్ చదివితే గుర్తించే పరిస్థితి లేదు. కనీసం డిగ్రీ చదివితేనే మార్కెట్‌లో గౌరవం ఉంటుంది. విశాఖ ఏజన్సీ ఏరియాలో, ఇతర ఏజన్సీ ఏరియాలో డిగ్రీ కాలేజీలకు సంబంధించి ప్రపోజల్ పంపించమని అన్నారు. వాటి కోసం ప్రపోజల్ తీసుకొని ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ అన్ని శాఖలలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ రెసిడెన్షియల్ సొసైటీలున్నాయి. ఇంటర్ స్థాయి వరకు మంచి నాణ్యమైన విద్య అందించాలని మంచి స్కూల్సు ఏర్పాటు చేశాము. భవిష్యత్తులో ఈ వృత్తిపరమైన కోర్సులలో అడ్మిషన్ దొరికే విధంగా ఇంటర్ స్థాయి వరకు కల్పించడం జరిగింది. ఇంటర్ నుండి వివిధ కోర్సులకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఇంటర్ వరకు ప్రవేశపెట్టడం జరిగింది. ప్రభుత్వం వృత్తిపరమైన కోర్సులకు, డిగ్రీ కోర్సులకు , పిజి కోర్సులకు వివిధ అన్ని కోర్సులలో ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు చదువుకునే వారికి ప్రధానంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తూ చదువుకునే అవకాశం, అటాచ్డ్ హాస్టల్సు, సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్సులో ఎంతమంది స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకున్నా అందరికీ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. ఇంటర్ అనంతరం చదివే వారికి స్కాలర్‌షిప్పు మంజూరు చేస్తున్నాము.

ఉ. 10.00

ఉదాహరణకు ఎస్.టి పిల్లలకు ఒక లక్షా ముప్పై రెండు వేల మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. అదే విధంగా ఎస్.సి పిల్లలకు మూడు లక్షల డెబ్బై ఏడు వేల మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. వాళ్లకు అన్ని విధాలా సహాయం చేస్తున్నాము. గౌరవసభ్యులు వెంకటరెడ్డి గారు చెప్పిన దాని గురించి తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాము, అవకాశం ఉంటే తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

## జంట నగరాలలో కనిపించకుండా పోతున్న వ్యక్తుల కేసులు

ప్రశ్న నెం. 35 (5824)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసి, ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తడా ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహ్మద్ మోజామ్ ఖాన్ (ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాం తెలియజేస్తారా:

అ. హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో తప్పి పోయిన వ్యక్తుల కేసులు పెరిగిన విషయం వాస్తవమేనా,

ఆ. అట్టి అనేక మంది వ్యక్తులను పోలీసులు ఇంకా వెతకవలసి ఉన్న విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, వాటి వివరాలేమిటి, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)**

అ. 2005 సంవత్సరంలో తప్పిపోయిన వ్యక్తులకు సంబంధించిన కేసులు 2216 కాగా, ప్రస్తుత 2006 సంవత్సరంలో 1351 కేసులు నమోదయినట్లు తెలియవచ్చింది.

ఆ. 2005 సంవత్సరంలో 1722 మందిని వెతికి పట్టుకోగా, 2006 సంవత్సరంలో నమోదయిన 1351 కేసులకు గాను, ఇప్పటివరకు 884 మందిని వెతికి పట్టుకోవడమయింది.

ఇ. తప్పిపోయిన వ్యక్తుల కేసులకు సంబంధించి విచారణ జరిపి, తప్పుడు పని జరిగిదా లేదా అని నిర్ధారించేందుకు పోలీసు సిబ్బందిని డిప్యూట్ చేయడం ద్వారాను మరియు తప్పిపోయిన వ్యక్తుల ఫోటోలను అన్ని పోలీసు స్టేషన్లకు, రైల్వే స్టేషన్లకు, బస్ స్టాండ్లకు,అంతేకాకుండా పత్రికలు, ప్రసార

మాధ్యమాలకు సర్క్యులేటు చేయడం వంటి అన్ని చర్యలను తీసుకొంటూ, తప్పిపోయిన వ్యక్తులను వెతికి పట్టుకోవడానికి కృషి చేయడం జరుగుతున్నది.

SRI AKBARUDDIN OWAISI : Sir, the reply given by the Hon'ble Home Minister is not satisfactory. I do not agree with the figures given by him, why, because the figures published by the newspapers indicate that the numbers are much more.

Sir, it causes great concern that every year the number of missing people is increasing and what is more concerning is that a majority of them are girls. Sir, the missing girls are in between the age group of 12 to 20 years. Sir, these girls have been sold to brothel houses. Sir, I am having with me the figures for the year 2004. I will read the same for the convenience of the House. Total number of missing cases registered was 3168. The cases that were solved are 2253 and yet to be solved are 915. But the answer given by the Hon'ble Minister says that the figure for 2005 consists of 2216 cases. Sir, but the fact says that figure is 3476 and out of that 1674 cases were solved and 1802 cases were yet to be solved and still these people are missing.

Sir, if we go with the figures given by the Hon'ble Minister, they will say that per month 193 people are missing. That means that per day 7 persons are missing and out of that 5 are girls. Sir, here I would like to take this opportunity to read out a strict observation made by the Hon'ble High Court which said that " we have observed with heavy heart that the system is not able to locate these missing cases." Sir, the High Court further observed that " We have serious apprehensions that something untoward may happen to these missing persons."

Sir, through you, I would like to know from the Hon'ble Home Minister two things. My first question is, whether the Home Department of Central Government had written any letter to the State Government with regard to missing persons in the State of Andhra Pradesh? Secondly, on this, any report has been called by the State Government from the Police Department ? Sir, on these two points, I would like to seek clarifications from the Hon'ble Home Minister.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మిస్సింగ్ పర్సన్స్ గురించి మా దగ్గర ఉన్న రిపోర్ట్‌లోని సంఖ్యను తెలియపరిచాము. కాని సభ్యుడు దగ్గర ఉన్నటువంటి సంఖ్య వేరే, ఆయన దగ్గర ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్ వేరే ఎవరైనా చెప్పి ఉండవచ్చు. పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ అయిన మిస్ అయిన పర్సన్స్ యొక్క సంఖ్య మాత్రమే తెలియపరిచాము. రెండవది ఈ మిస్ అయినటువంటి పర్సన్స్‌లో నూటికి డెబ్బై అయిదు శాతం మందిని ట్రేస్ చెయ్యడం జరుగుతుంది. అదే విధంగా ఇంకా 25 పర్సెంట్ మిస్ అయినటువంటి వారి సంఖ్య విషయమై, ఒక వేళ వారు తిరిగి వచ్చినా మా నోటీసుకు రాకుండా ఉండవచ్చు. కొంతమంది రిపోర్ట్ కాకుండా పోయారు. రిపోర్ట్ చేసినా కూడా తిరిగి వాళ్లు ఇంటికి చేరిన తరువాత మాకు ఇన్‌ఫర్మేషన్ రాకుండా పోతుంది. అదే విధంగా కోర్టు అప్రిహెన్షన్ చేసిన విషయాన్ని సభ్యులు చెబుతున్నారు. జస్టిస్ సోమయాజులు గారి తీర్పులో మ్యాన్ మిస్సింగ్ అనేది కాగ్నిజిబుల్ అఫెన్స్ కాదని అందువల్ల ఎఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చేయడం తగదని పోలీసులు మాన్యువల్‌లో ఉన్న ప్రకారం జి.డి (జనరల్ డైరీ) లో ఎంట్రీ చేసుకొని విచారించాలని మాత్రమే హైకోర్టు 2004లో ఒక జడ్జిమెంట్ ఇచ్చారు. ఆ తరువాత సుప్రీంకోర్టు కూడా ఒక తీర్పు ఇచ్చింది. కాగ్నిజబుల్ నేరం ఏదైనా నిరాకరిస్తే కోర్టు డైరెక్షన్ తీసుకోమన్నది. అయినప్పటికి ఇది స్పెషల్ ఆబ్లిగేషన్‌గా రిపోర్ట్ చేసుకొని ఇన్వెస్టిగేషన్ చేసి తీవ్రమైన ప్రయత్నం చేసి డెబ్బై అయిదు, ఎనభై శాతం మందిని ట్రేస్ చేసిన సంఘటనను సభ్యుడు గమనించాలి. ఆ తరువాత ట్రేస్ కానటువంటి వారి కొరకు నిరంతరం టీమ్స్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. మిస్ అయిన పర్సన్స్ ఇన్‌ఫర్మేషన్ ఎవరి దగ్గరున్నా ప్రకటనల ద్వారా ప్రసారాల ద్వారా

ట్రేస్ చెయ్యడానికి విజ్ఞప్తి చేస్తున్నాము. వారిచ్చినటువంటి సమాచారం మేరకు ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్లి ట్రేస్ చేస్తున్నామనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను. అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఏదైనా రిపోర్ట్ అడిగారా అని అడిగారు. రిగార్డింగ్ గర్ల్ ట్రాఫిక్కింగ్ గురించి కొన్ని రిపోర్ట్స్ అడుగుతున్నాము. మిస్సింగ్ పర్సన్స్ గురించి మా దగ్గర సమాచారం లేదు. అది నేను తెలుసుకొని చెబుతాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Hon'ble Home Minister had not answered my points. Sir, I very clearly asked as to whether any request has been made by the Central Government? Sir, on this I would like to hear more from the Hon'ble Home Minister. Sir, kidnappings have also been increased in the State. In Hyderabad, in the year 2004, 1023 children were kidnapped and in the year 2005, 1118 children were kidnapped and Cyberabad limits 352 children were kidnapped in the year 2004 and in 2005 the number is 511. Sir, all these figures indicate that 5 children are being kidnapped for every day and missings were at the rate of 7 children per day. Moreover, a majority of them are in the age group of 7-12 and out of these 80% are girl children. Sir, here I am quoting some examples. Sir, on 13-7-2006, one girl whose father's name is Ibrahim, R/o. Borabanda has been released with the interference of railway passengers. She was under the forcible custody of one 50 years old person and a lady by name Shamshad-unnisa. Later, both of them were taken into custody. They are taking that girl to Mumbai to sell her in a brothel house.
ఉ.10.10

Sir, on 11-03-2006 unknown persons kidnapped a girl. Again on 06-05-2006 another small girl by name Ashwini Divya, who is studying 2nd standard at the Central School in Tirumalgiri was kidnapped. The Division Bench of Hon'ble A.P. High Court, headed by Justice Bilal Nazki Bench has expressed deep concern and passed serious remarks on the Government. The Bench asked the Superintendent of Police, Prakasham District to locate the girl by name Sneha Latha, an Intermediate student of Umamaheswari Residential Junior College, who is missing since 03-11-2005. Sir, another person by name Zahuruddin is still missing and the police have not yet located him. I wanted to know what further steps the government is taking in all those cases because the Hon'ble Home Minister has not mentioned about the further action by the government.

Speaker sir, last year the Central Government has written a letter to the State Government expressing a concern of A.P. girls being sold in brothal houses as Andhra Pradesh State has become number one in missing children and also being sold in the brothal houses. I would like to know whether the government has called for any report or not. I have raised this question but the Hon'ble Home Minister has failed to reply to it. I came to know that after Central Government's observation, the Hon'ble Chief Minister has called for a meeting in his chambers and also the Chief Secretary has instructed the C.I.D., to take immediate action. The C.I.D. Department found that 32 gangs are operating in the state of Andhra Pradesh and a major chunk of those gangs are operating in Hyderabad itself. The C.I.D. Department prepared this report in January, 2006 and submitted to the Government and made a request to constitute ten special police protection groups in the first phase to restrict the operations of 32 gangs. They have also requested for Rs.5-00 crores, however the government has not accepted for it. I am having the copy of the report.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారూ, ఇంకా అదనపు చర్యలు ఏమేమి తీసుకుంటున్నారని అడుగుతున్నారు.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటునుంచి మిస్సింగ్ పర్సన్స్‌కు సంబంధించి మాకు ఎటువంటి లెటర్, సమాచారమూ మా దగ్గర లేదని చెప్పాను. కానీ, బాలికలను బ్రోతల్ హౌసెస్‌కు ఇక్కడ నుండి రవాణా అవుతున్న విషయంలో సెంట్రల్ గవర్నమెంటునుంచి మాకు అబ్జర్వేషన్స్ సమాచారముంది. ఆ విషయంలో మేము రెవ్యూ చేయడం, వాటిగురించి స్పెషల్ టీమ్స్ ఫార్మ్ చేయడం, బాలికలను రవాణా చేస్తున్న గ్యాంగ్‌లను ట్రేస్ చేయడంతోబాటు వారిమీద ఇన్వెసిగే షన్ చేసి, చాలా సివియర్‌గా యాక్షన్ తీసుకోవడానికి ఏర్పాటు చేస్తున్నాం . ఆ తరువాత కిడ్నాపులకు సంబంధించి ఈ ప్రశ్నకు సంబంధం లేదు. ఈ ప్రశ్న మిస్సింగ్‌కు సంబంధించింది మాత్రమే. కిడ్నాపు కేసుల సంఖ్య, సమాచారము నా దగ్గర లేదు.

కిడ్నాపు అనేది కాగ్నిజబుల్ కేసు. మిస్సింగ్ ఇఅనేది కాగ్నిజబుల్ కేసు కాదు. మిస్సింగ్ అంటే ఏ కారణం లేకుండా కనకపడకపోతే మిస్సింగ్ అని చెబుతారు. కిడ్నాపు అంటే ఫలానా వ్యక్తులు నలుగురు వచ్చి కిడ్నాపు చేశారంటే కేసు నమోదు చేసి వారి పైన ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేసి వారిని ఇఅరెస్ట్‌చేసి ఆ తర్వాత కేసు పూర్వాపరాలనన్నింటిని వెలికి తీయడం ఉంటుంది. కానీ మిస్సింగ్ అంటే ట్రేస్ చేయడం ఉంటుంది. రెండింటికీ వ్యత్యాసం ఉంది. అయినప్పటికీ ఈ మిస్సింగ్ కేసులలో కూడా పరిశోధనలో కిడ్నాప్ చేయబడ్డారని తేలితే కిడ్నాప్ కేసుగా రిజిస్టర్ చేయడం జరుగుతుంది. ఒక వేళ మర్డర్ చేయబడితే మిర్డర్ కేసుగా నమోదు చేయడం జరుగుతుంది . మిస్సింగ్ అయిన పరిస్థితిని ఇన్‌వెస్టిగేషన్ తరువాత ఈ కేసులో తేలిన విషయాన్ని బట్టి ఆ సెక్షన్స్‌తో కేసు నమోదు చేయడం జరుగుతుంది ఏది ఏమైనా కిడ్నాపు కేసు కానివ్వండి, మిస్సింగ్ కేసు కానివ్వండి, ఈ విషయాలలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటుచేసి చాలా సీరియస్‌గా ఇన్వెస్టిగేషన్ సాగిస్తుంది. మన గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు కాకుండా కేంద్ర ప్రభుత్వం విమెన్ ట్రాఫికింగ్ గురించి అడిగింది కానీ మిస్సింగ్ కేసుల గురించి కాదు. ఆ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుంది. స్పెషల్ టీమ్స్ కూడా ఆర్గనైజ్ చేసి వాటిపైన ఇన్వెస్టిగేషన్ కొనసాగించి, కొన్ని కేసులు ట్రేస్ చేయడం జరిగింది. ఇంకా పెండింగ్‌లో ఉన్న కేసులమీద తీవ్రంగా పర్యవేక్షణ జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am not as learned as my Hon'ble Home Minister to differentiate between kidnapping and missing.

MR. SPEAKER: He has expalined the technical aspect of it.

SRI AKBARUDDIN OWAISI: But I am not a technical man. I would like to bring a very important issue to the notice of this House on which a representation was submitted to the Hon'ble Leader of Opposition Sri N. Chandrababu Naidu, Sri Nomula Narasimhaiah and also to Sri Ch. Venkat Reddy. It is a very important issue. Sir, one girl from old city was kidnapped. She is a very enthusiastic girl and wanted to pursue her studies. In order to get scholarship for her studies, she was taken to the office of leading urdu newspaper viz., "Siasat" by Mr. Amzad, photographer of that newspaper on 31-12-2005. After two hours waiting at the office, the girl was asked to come to some other place. When the girl reached there, Mr. Amer Ali Khan, the Editor of Siasat Newspaper has raped that girl and kept her for forty-eight hours.

MR. SPEAKER: It is a question relating to the missing children.

SRI AKBARUDDIN OWAISI: This is also a case relating to missing. I am not putting allegation on anybody. This girl reported this matter to her mother and the mother and the daughter had gone to the Abids Police Station to register a complaint but the police people have refused to register the complaint and said that they are powerful people and asked them to take some money and go away. Then on the way, this girl was again kidnapped and was raped by five people and was sold to a brothal house in Pune. In Pune, the police people rescued this girl and was again raped by twenty police

people. I wanted to know as to why police people have not registered the complaint given by the mother and daughter. Why action has not been taken?

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ఈ మిస్సింగ్ కేసుల విషయంలోగానీ, కిడ్నాపు కేసుల విషయంలోగానీ ఈ సమస్యలను సోషల్ ఆబ్లిగేషన్‌గా పోలీసు శాఖ తీవ్రంగా తీసుకొని వారిని ట్రేస్ చేయడానికి, వారి వారి కుటుంబాలకు అప్పచెప్పడానికి పోలీసు డిపారుమెంట్ చాలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటుంది.

ఉ. 10.20

మున్ముందు స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి వీటి విషయంలో ప్రతేక శ్రద్ధ తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇప్పుడు సభ్యుడు లేవనెత్తిన విషయం ఈ ప్రశ్నకు సంబంధించింది కాక పోయినా ఒక ఆందోళనకరమైన విషయం తెలియజేస్తున్నారు. నిన్ననే ఈ విషయానికి సంబంధించి ఎవరో ఒక కంప్లయింట్ నా దృష్టికి తీసుకువచ్చారు. నన్ను కలవడానికి వచ్చారని చెప్పారు. నేను పిలుస్తే వారెవరూ కనబడలేదు. కంప్లయింట్ యిస్తే తీసుకొని వెంటనే నాకు యివ్వవలసిందిగా నేను పిఎకి యిన్‌స్ట్రక్షన్స్ కూడా యిచ్చాను. ఆ సమాచారం నాకు వేరే మనుషుల ద్వారా తెలిసిందే తప్ప ఎటువంటి కాగితం రాలేదు. వెంటనే కేసు రిజిస్టర్ చేయడం లేదా వాస్తవ అవాస్తవాలను తెలుసుకొని తప్పకుండా ఆ అమ్మాయికి, ఆ కుటుంబానికి న్యాయం చేయడంతోబాటు ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. వారి నుండి కంప్లయింట్ పేపర్ పంపవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: I just want to go on record.

MR. SPEAKER: Owaisi saheb, the Government came forward to get the matter enquired. So the information available with you may please be forwarded to the Minister.

## కోవూరులో దెబ్బతిన్న డ్రెయిన్లు

ప్రశ్న నెం.36(5580)

Sri P. Sreenivasulu Reddy (Kovuru) - Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

(a) Whether the Government is ware that major drains of Pyderu and Malidevi have got dislocated within purview of Kovur Constituency due to recent heavy rains?

(b) if so, the steps taken by the Government to take up permanent repairs to these drains.

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI P.LAKSHMAIAH):**

(a) Yes. The flood damages occurred to Pyderu and Malidevi drain within Kovur Constituency during cyclonic rains in 10/2005 & 11/2005 occurred. There are 76 damages on Pyderu drain and 7 damages on Malidevi major drain.

(b) To take up permanent restoration to the above two major drains in Kovur Constituency the following detailed estimates are prepared for administrative approval and will be executed very shortly during this financial year itself.

(1) FDR 10/2005 - Closing breaches and restoration of damages to Pyderu drain; Estimate for Rs.19.45 lakhs.

(2) FDR 10/2005 - Closing breaches and restoration of damages to Malidevi Major drains (7 nos.) estimates for Rs.3.140 lakhs.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి తమ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం కాబట్టి , అక్కడి రైతాంగం దెబ్బతింటున్నందున వెంటనే వారికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగింది. త్వరలో పరిష్కారం చేస్తామని వారు తెలియజేశారు. గత అక్టోబర్, నవంబర్ మాసాల్లో సంభవించిన తుఫాను, భారీ వర్షాల వల్ల డ్రైనేజ్ వ్యవస్థ బాగా దెబ్బతిన్నది. అంతే కాకుండా డెల్టా ప్రాంతంలో ప్రధానవనరులైనటువంటి చెరువులు, కాలువలు, కలుజులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని వెంటనే రిపెయిర్స్ చేయకపోతే రైతాంగానికి సంబంధించిన 2 లక్షల 25 వేల ఎకరాలలోని పంట దెబ్బతింటుంది. ఇప్పటికే కాలువలు, కలుజుల మరమ్మత్తులకు సంబంధించి 42 పనుల కోసం రు. 1 కోటి 75 లక్షలతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. డ్రైనేజ్ వ్యవస్థను బాగుపర్చడం కోసం, పైడేరు డ్రెయిన్, మలిదేవి డ్రెయిన్స్ బాగుచేయడం కోసం రు. 23 లక్షలతో ప్రతిపాదనలు పంపించాము. మన్రిపాడు చెరువు రిపెయిర్స్‌కు సంబంధించి రు. 35 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది. డెల్టా రైతాంగం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పెన్నా డెల్టా ఆధునికీకరణకు సంబంధించి , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత , గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన చేసి పెన్నా డెల్టా ఆధునికీకరణ కోసం శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. సంగం బ్యారేజ్ నిర్మాణం కోసం శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ రెండు పూర్తవుతే రాబోయే రోజుల్లో ఎటువంటి తుఫానులు, వరదలు సంభవించినా డెల్టాకు యిబ్బంది వుండదనే విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. 42 వర్క్సుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగింది కనుక రాబోయే సెప్టెంబర్ నెలాఖరులోగా ఆ పనులు పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకు చెబుతున్నానంటే అక్టోబర్ మాసం నుండి యిరిగేషన్‌కు సంబంధించి కొన్ని పనులు ప్రారంభం అవుతాయి. అందువల్ల వీటికోసం టెండర్ ప్రక్రియ కాకుండా నామినేషన్ ప్రక్రియ ద్వారా , రైతాంగానికి ఈ వర్క్సు అప్పచెప్పి నవంబర్ నెలాఖరులోగా డ్రైనేజ్ వ్యవస్థ , ప్రధాన కాల్వల పూడికలు, కట్టలు, కలుజుల ఏర్పాటు, ప్రధాన కాలువలలోని గుర్రపు డెక్క ఆకును తీసివేయడం మొదలైన కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ప్రపోజల్స్ ఆలేరెడీ ప్రభుత్వం వద్ద వున్నందున, మంత్రిగారు వెంటనే స్పందించి యిమీడియేట్‌గా వర్క్సు శాంక్షన్ చేయించి నేను ముందే కోరిన విధంగా, సెప్టెంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయిస్తే రైతాంగానికి మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు నేను చెప్పిందే ధృవీకరిస్తూ త్వరగా చేయవలసిందిగా కోరారు. త్వరితగతిన పనులు చేపట్టడం కోసం డ్రైనేజ్ వ్యవస్థకు ఈ సంవత్సరం రు. 4 కోట్ల 94 లక్షలు బడ్జెట్ ద్వారా కేటాయించడం జరిగింది. దీని ద్వారా యిప్పుడు పేర్కొనబడిన 83 బ్రీచెస్‌కు దాదాపు రు. 23 లక్షల పైచిలుకు ఖర్చు చేయడంతోబాటు కోవూరు కాన్‌స్టిట్యుయెన్సీలోని పైడేరు పైన మూడు ప్రాజెక్టులు, 1.6

కిలోమీటర్ రామతీర్థం దగ్గర రు. 2 కోట్ల 30 లక్షలు, 9.5 కిలోమీటర్ నాగులూరు దగ్గర, 20.10 కిలోమీటర్ దగ్గర రు. 0.43 కోట్లతో, ఈ విధంగా

మూడు ప్రాజెక్టులు ఈ ఆర్థిక సంవత్సరంలోనే కట్టడం జరుగుతుంది. వారు మెన్షన్ చేసినట్లుగా ఇటు కాలువలు, అటు డ్రైనేజ్ రెండింటికి మరమ్మత్తులతోబాటు శాశ్వత ప్రాతిపదిక మీద డెల్టా ఆధునికీకరణ పనులు మొదలయినాయి.

## బి.సి., ఎస్.సి., ఎస్.టి., విద్యార్థులకు ఉపకారవేతనాల విడుదల

ప్రశ్న నెం. **37 ( 5902)**

సర్వశ్రీ / శ్రీమతి టి. దేవేందర్ గౌడ్, కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), పడాల అరుణ(గజపతినగరం), సిహెచ్. బాబు రమేష్ (ఎల్లవరం), జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), కె. జోగులు (పాలకొండ), కె. లక్ష్మణమూర్తి (నాగూరు), నోముల నర్సింహయ్య (నకిరేకల్), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), పాటూరు రామయ్య (నిడుమోలు), ఎం . ఎ. గఫూర్ (కర్నూలు), సున్నం రాజయ్య (భద్రాచలం), టి. వీరభద్రం (ఖమ్మం), కె. వెంకటనరసయ్య (మధిర), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), ఎస్. బాపురావు (బోథ్), కె. లింగయ్య (సేరెళ్ల), కె. ఈశ్వర్ (మేడారం),ఇ. రాజేందర్ (కమలాపూర్), టి. హరీష్ రావు (సిద్ధిపేట), ఎం . పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్), డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్ర ప్రభుత్వం యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల మంజూరు కోసం కేటాయించే బడ్జెట్‌ను భారీగా తగ్గించిందా?

ఆ) ఎస్‌సి, యస్‌టి విద్యార్థుల స్కాలర్‌షిప్పుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నుండి అందవలసిన నిధులు సరిగా అందుతున్నాయా?

ఇ) రాష్ట్రంలో బిసి, యస్‌సి, యస్‌టి విద్యార్థులకు స్కాలర్‌షిప్ మొత్తాలను విడుదల చేయడంలో విపరీతమైన జాప్యం చోటు చేసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఈ) బోగస్ విద్యా సంస్థలు, బోగస్ విద్యార్థుల జాబితాతో స్కాలర్‌షిప్స్ మొత్తాలను పొందిన సంఘటనలు ఏవేని ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? అయితే వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ డి.యస్. రెడ్యానాయక్): అధ్యక్షా,**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

ఈ) అవునండీ.

బోగస్ విద్యాసంస్థలు 2002 సంవత్సరంలో హైదరాబాదులో బోగస్ విద్యార్థులతో స్కాలర్‌షిప్పుల మొత్తాన్ని క్లెయిమ్ చేసుకున్న సంఘటన ప్రభుత్వం దృష్టికి వచ్చింది. స్కాలర్‌షిప్ శ్కాం లో ప్రమేయం వున్న

సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంది. వీరిలో ప్రభుత్వ అధికారులు, బ్యాంకు అధికారులు, ప్రైవేటు వ్యక్తులు కూడా వున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇది బిసి వెల్ఫేర్ మరియు సోషల్ వెల్ఫేర్ మంత్రులిద్దరికీ సంబంధించిన ప్రశ్న. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి సెషన్‌లో ఈ యిస్యూ డిబేట్ కావడం, మేము ప్రశ్నలు వేయడమే తప్ప సరియగు పరిష్కారం దొరక్కపోవడ ం జరుగుతోంది. చివరిగా ఏ పరిస్థితి ఏర్పడిందంటే చట్ట సభలో దీనికి పరిష్కారం దొరకడం లేదు. బయట విద్యార్థులు ఉద్యమాలు చేపట్టి జైళ్ల పాలై హైకోర్టుకు పోతే హైకోర్టు ప్రభుత్వాన్ని మందలించి , విద్యార్థులకు ఎందుకు స్కాలర్‌షిప్స్ యివ్వడంలేదు అని అడిగే దుస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. కేంద్రం నుండి స్పాన్సర్ కాబడిన స్కీమ్స్ యస్‌సి, యస్‌టి విద్యార్థుల కొరకు వుంటాయి. ఈసంవత్సరం జూలై నెలలో రావలసిన రు. 31 కోట్లకు గాను రు. 16 కోట్లు రిలీజ్ చేశారు. రు. 236 కోట్ల కోసం ప్రతిపాదనలు పంపుతే కేంద్ర ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేదు. కేంద్రం యిస్తుందా లేక రాష్ట్రం యిస్తుందా? విద్యార్థులు చదువుకోవాలి కదా. 3 లక్షల 14 వేలమంది బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ పెండింగ్‌లో వున్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో , హాస్టల్స్‌లో ఉత్తీర్ణత శాతం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తగ్గిపోతున్నది.

ఉ.10.30

ఈ విధంగా స్టాండర్డ్స్ పడిపోతున్నాయి. స్కాలర్‌షిప్స్ సరిగా ఇవ్వడం లేదు. హైకోర్టు ఇంటర్‌ఫియర్ అయినా, దానికీ సరిగా స్పందించడం లేదు. మాట్లాడితే బడ్జెట్‌లో మీ కంటే కొంచెం పెంచామని చెపుతారు. అసలు బడ్జెట్ పరిస్థితి ఏమిటి? నాలుగైదు సంవత్సరాలుగా రాష్ట్ర బడ్జెట్ వచ్చి 60 వేల కోట్ల రూ.లు. దానికి ప్రపోర్షనేట్‌గా ఎంత పెంచారండీ? ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి మీరు ఏమి చేస్తున్నారండీ? సమాజంలో వారిని ఏ విధంగా పైకి తీసుకుని వస్తున్నారండీ? అధ్యక్షా, బహుశా మీరు కూడా చూసే ఉంటారు. మా హయాంలో బలహీన వర్గాలకు చెందిన ఏ ఒక్క విద్యార్థికీ స్కాలర్‌షిప్ అందని రోజు లేదు. మాకు హాస్టల్‌లో తిండి లేదని చెప్పి పిల్లలు విద్యను బంద్ చేసుకున్న రోజు లేదు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చదువుతున్నారో, ఏమి చదవడం లేదో తెలియకపోయినా, ఇతర ప్రాంతాల నుండి హైదరాబాద్ వచ్చేసి, ఇక్కడ పిల్లలు చదువుకునే పరిస్థితి ఉండేది. కాని ఈనాడు, 20,30 వేల రూ.ల ఫీజులు కట్టి పేద విద్యార్థులు ఏ విధంగా చదువుకోగల్గుతారండీ? మీ మొత్తం వెల్ఫేర్ బడ్జెట్ కలుపుకుంటే మీరు కనీసం సంవత్సరానికి అయిదారు వందల కోట్ల రూ.లు కూడా ఇవ్వలేకపోతున్నారు. అక్కడేమో కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపాయే. ఇటు మీరు ఇవ్వకపాయే. ఎస్సీలకు రావలసిన స్కాలర్‌షిప్స్‌ను కేంద్ర ప్రభుత్వం బంద్ చేస్తే, మీరు ఏదో కొద్దిగా రిలీజ్ చేసామని చెపుతున్నారు. వారు ఇవ్వకపోయి, మీరు ఇవ్వకపోతే, విద్యార్థులు ఎట్లా చదువుకుంటారు? విద్యార్థులకు కనీసం విద్యను సక్రమంగా ఇవ్వకపోతే, మారుతున్న ప్రపంచీకరణ సందర్భంగా పేద విద్యార్థుల పరిస్థితి ఏమి కావాలి? దీని కోసం ఇక్కడ మేము ప్రతిసారీ గొంతు చించుకుని అరవాలా? ప్రతి దానికి విద్యార్థుల రోడ్డున పడాలా? లేకపోతే హైకోర్టుకు పోవాలా? అంతంత లాయర్ ఫీజులు పెట్టుకుని విద్యార్థులు హైకోర్టుకు ప్రతీసారీ ఎట్లా వెళ్లతారో చెప్పండి. కాబట్టి ఇప్పటి వరకు పెండింగులో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను మంజూరు చేస్తారా లేదా? ఎప్పటిలోగా చేస్తారు? ఎంత కేటాయింపులు ఇచ్చారు? అదే విధంగా ఎన్ని దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి? అక్కడేమో కేంద్ర ప్రభుత్వం సంస్కరణల గురించి మాట్లాడుతున్నారు. సంస్కరణల పేరుతో విద్యార్థులు చదువుకు దూరం కావడమే సంస్కరణ

అవుతుందా? పేదవాడికి పనికిరాని సంస్కరణలు దేనికి కావాలి సార్? కాబట్టి పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటిలోగా స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తారు?

అదే విధంగా ఉత్తీర్ణత శాతం కూడా పడిపోతున్నది. నేను బి.సి. వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు స్టడీ సర్కిళ్లు పెట్టాము. బి.సి. వర్గాలకు చెందిన ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లు ఎంత మంది ఉన్నారో చెప్పండి. ప్రపోర్షనేట్‌గా ఉన్నారా? సెంట్రల్ సర్వీసుల్లో, స్టేట్ సర్వీసుల్లో బి.సి.ల పరిస్థితి ఏమిటో ఒకసారి చూడండి అధ్యక్షా. బి.సి.లకు కనీసం మంచి చదువు ఇప్పిస్తే, వారు బయట ఉన్న కాంపిటిటివ్‌ను తట్టుకుని, ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సంపాదిస్తారని , మహానుభావుడు ఎన్టీ రామారావుకు మేము చెప్పగానే స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేశారు. వాటిని కనీసం మీరు ఇంప్రూవ్ చేయవలసిందిపోయి, వాటి సంఖ్యను ఇంకా పెంచవలసింది పోయి, కొత్తగా మీరు ఒక డెసిషన్ తీసుకున్నారు. అక్కడ కూడా అవుట్ సోర్సింగ్ చేయాలని నిర్ణయించారు. అంటే ఇప్పుడు ఉన్న స్టడీ సర్కిళ్లకు డబ్బు లేకుండా చేస్తున్నారు. కాబట్టి మీరేమి వెల్ఫేర్ చేస్తున్నారు? నేను అడిగిన వాటికి ఇద్దరు మంత్రులు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌ.సభ్యులు, పెద్దలు దేవేందర్ గౌడ్‌గారు చాలా సీనియర్ శాసనసభ్యులు మరియు మంత్రిగా కూడా పని చేసిన వారు. వారు ఇంతవరకు మాట్లాడిన దాంట్లో ఏ మాత్రం వాస్తవం లేదు. దయచేసి మీరు వినండి, నేను చెప్పిన తరువాత మీరు అడగవచ్చు.

గిరిజన సంక్షేమ శాఖ విషయానికి వస్తే, 2002-03లో 60,652 మంది పిల్లలుంటే, వారి హయాంలో రూ. 32.81 కోట్లు కేటాయించారు. 2003-04 లో 83,457 మంది ఉంటే, రూ. 43.61 కోట్లు కేటాయించారు. మేము వచ్చిన తరువాత 2004-05 లో 1,.07,562 మంది పిల్లలుంటే, మేము రూ. 57.37 కోట్లు కేటాయించి, ఏ ఒక్క గిరిజన విద్యార్థి తనకు స్కాలర్‌షిప్ రాలేదు అని చెప్పకుండా, పెండింగు లేకుండా అందరికీ ఇవ్వడం జరిగింది. 2005-06 సం.లో 1,32,252 మంది ఉంటే, రూ. 75.32 కోట్లు ఇచ్చి, ఏ ఒక్క దరఖాస్తు పెండింగులో లేకుండా , ట్యూషన్ ఫీజుతో సహా రాలేదు అనకుండా ఇవ్వడమయింది. వాళ్లకు తెలియంది కాదు ఇది.

ఇక సాంఘిక సంక్షేమ శాఖ విషయానికి వస్తే, 2003-04 సం.లో లక్షా ఏడు వేల మంది విద్యార్థులుంటే, అంటే అప్పటి ప్రభుత్వ జమానాలో రూ. 134 కోట్ల రూ.లు కేటాయించబడగా, ఆ మరుసటి సంవత్సరం, 2003-04లో , అంటే వారి ప్రభుత్వమే ఉంది, 2,76,000 మంది పిల్లలుంటే, రూ. 175.89 కోట్లు బడ్జెట్‌లో పెట్టి, మేము ప్రభుత్వంలోకి వచ్చేటప్పటికి రూ. 61 కోట్ల పెండింగులో పెట్టి పోయారు. మేము అధికారంలోకి వచ్చాక 2004-05లో ఆ రూ.61 కోట్లు ఇస్తూ, 3,46,490 మంది విద్యార్థులకు రూ. 232.29 కోట్లు ఇచ్చి, ఒక్క పిల్లవాడు కూడా తనకు స్కాలర్‌షిప్ రాలేదు అనకుండా ఇవ్వడం జరిగింది. ఫీజుతో సహా. 2005-06లో మొత్తం పిల్లల సంఖ్య, 2002, 2003 సంవత్సరాలకు పోల్చి చూసుకుంటే దాదాపు రెట్టింపు అయింది. 3,77,529 మంది విద్యార్థులు ఉన్నారు. అధ్యక్షా, ఇక్కడ ఇంకొక ప్రధానమైన విషయం ఉంది. 2003 జనవరిలో అప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు పెంచి ఇవ్వాలని చెప్పి ఉత్తర్వులిచ్చారు. కాని ఆ ప్రభుత్వం దిగిపోయే వరకు ఆ ఉత్తర్వుల అమలు జోలికి పోలేదు. 2004లో మేము అధికారంలోకి వచ్చాక, నవంబర్‌లో ఆ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులును వొకేషనల్ కోర్సులకు గాని, పి.జి. కోర్సులకు కానివ్వండి, డిగ్రీ

కోర్సులకు కానివ్వండి పెంచి ఇవ్వడం జరిగింది. ఆ ప్రభుత్వం దిగిపోయే టైమ్‌కు వారు ఇవ్వవలసిన రూ. 175 కోట్ల రూ.లు కాస్త రూ. 309 కోట్లకు చేరుకుంది. మార్చి నెలలో మేము రూ. 231.36 కోట్లు ఇచ్చి, ట్యూషన్ ఫీజు కాని, మేయిన్‌టెనెన్స్ ఛార్జీ కాని, స్కాలర్‌షిప్స్ కాని అన్నీ ఇవ్వడమయింది. వారికి తెలియంది కాదు-- పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు విషయం గాని, హాస్టల్స్ గాని, రెసిడెన్షియల్ స్కూల్స్ గాని అదంతా committed expenditure. ఎప్పుడైనా స్కాలర్‌షిప్ ఇవ్వడంలో కొంత జాప్యం జరగడానికి అవకాశం ఉంది. లేదని చెప్పడానికి వీల్లేదు. అయితే ఒకవేళ బడ్జెట్ రిలీజ్ కానంత మాత్రాన హాస్టల్స్ బంద్ పెట్టము. రెసిడెన్షియల్ స్కూల్స్ బంద్ పెట్టం. తప్పకుండా బోర్డర్స్ అందరికీ భోజనం పెట్టవలసిందే, వసతి సౌకర్యం కల్పించవలసిందే. బట్టలు, ట్రంకు పెట్టెలు కూడా ఇవ్వవలసిందే. వారి హయాం నుండే పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్ జారీ చేయడంలో జాప్యం జరుగుతూ వస్తోంది. ఉదారణకు చెపుతాను. జనరల్‌గా అందరికీ తెలుసు, ఇక్కడ ఉన్న గౌ.సభ్యులందరికీ తెలుసు. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికంతానికి పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ఎంత కమిట్‌మెంట్ ఉంటుందో, ఆ మొత్తమంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. అంత కంటే ఎక్కువ వస్తే, అది కేంద్ర ప్రభుత్వం నుండి రిలీజ్ కావాలి. దీని మూలంగా 2003-04లో అంటే వారు అప్పటికి అధికారంలోనే ఉన్నారు, ఆ సంవత్సరంలో రూ.76.78 కోట్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం రూ. 54.49 కోట్లు రిలీజ్ చేసి, రూ. 22.29 కోట్ల లయబిలిటీని మిగిల్చి వెళ్లింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05లో ఆ రు.22.29 కోట్లును, కేంద్ర ప్రభుత్వం పెంచిన స్కాలర్‌షిప్పుల మొత్తం రూ. 130 కోట్లు మొత్తం కలుపుకుని కేంద్రాన్ని అడగటం జరిగింది. అయితే దానికి వారు కేవలం రూ. 84 కోట్ల 35 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. అయితే అప్పటికి ఇంకా రూ. 46 కోట్ల బకాయి అట్లాగే ఉండిపోయింది. 2005-06లో ఆ రూ. 46.33 కోట్లు మరియు విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల బట్వాడా చేయవలసిన స్కాలర్‌షిప్స్ అమౌంట్ రూ. 253 కోట్లు అయింది. ఈ రూ.253 కోట్లను కేంద్రాన్ని అడిగితే, వారు రూ. 94.35 కోట్లు రిలీజ్ చేశారు. ఇంకా రూ. 158 కోట్లు అక్కడి నుండి రావాలి. మేము ప్రయత్నం చేస్తున్నాము. నేను కూడా రెండు, మూడు సార్లు సోషల్ జస్టిస్ మినిస్టర్‌గారిని కలిసాను. గౌ.ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడటం జరిగింది. వారు లెటర్ కూడా వ్రాశారు. ఈ రోజు వరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఒక్క రూపాయ కూడా బకాయి లేకుండా మొత్తం రిలీజ్ చేయడమయింది.

ఇకపోతే, బి.సి. విద్యార్థుల గురించి కూడా అడిగారు. దీంట్లో కూడా వారి ప్రభుత్వం కంటే మేము ఒక్క పైస కూడా తక్కువ చేసి రిలీజ్ చేయలేదు. 2005-06 సం.లో ఎప్పుడూ లేని విధంగా రూ.99.97 కోట్లు కేటాయించి, 3 లక్షల 51 మంది బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడమయింది. అయితే మొదటి నుండి కూడా బి.సి. విద్యార్థులకు ఇవ్వకుండా మిగిలిపోతున్న విషయం వాస్తవం. 2001-02లో అంటే వారి హయాంలో 2,01,750 మంది పిల్లలు ఉంటే, అందులో 49,701 మందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా బంద్ పెట్టారు. 2002-03లో మొత్తం 2, 22,771 మంది పిల్లలుంటే, అందులో 57,984 మంది పిల్లలు ఇవ్వకుండా పెండింగులో పెట్టారు. అదే విధంగా 2003-04లో 2 లక్షల 48 వేల మంది విద్యార్థులకు గాను 1,22,000 మంది పిల్లలకు వారు స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదు. ఇది మొదటి నుండి వస్తున్నదే.
ఉ . 10 . 40

అదేవిధంగా 2005-06 సంవత్సరంలో 2 లక్షల 98 వేల 96 మంది పిల్లలు ఉంటే 67 వేల 748 మంది పిల్లలకు మాత్రమే బిసి వెల్ఫేర్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరగలేదు . కాబట్టి గౌంవసభ్యులు చెప్పిన విషయం వాస్తవం కాదు . ప్రస్తుతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి పిల్లలకు కేంద్రప్రభుత్వం పెంచిన విధంగా

స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి . హాస్టల్స్‌లో గాని, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో గానీ రిజల్ట్సు బాగాలేదని అంటున్నారు, అది కూడా వాస్తవం కాదు . గతంలో ఉన్న ప్రభుత్వం రిజల్ట్సు కొరకే పరీక్షలు పెట్టేది . ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి పిల్లవాడికి ట్రాన్స్‌పరెన్సీగా చదువు రావాలి, వారికి జ్ఞానం ఉన్నమేరకు రిజల్ట్సు రావాలి అనే ఉద్దేశ్యంతోనే తప్ప ఏదో గొప్పగా చెప్పకోడానికి కాదు . సంక్షేమ శాఖ రిజల్ట్సు హైస్కూల్స్‌లో 93 . 52 శాతం వచ్చినట్లుగా తెలిసింది . ఆ జమానాలో వాళ్ల ఇష్టం వచ్చినట్లు పరీక్షలు పెట్టినా 94 శాతం ఎప్పుడూ దాటలేదు . రిజల్ట్సు ప్రధానం కాదు . పిల్లలకు చదువు రావడం ముఖ్యం . కాంపిటీటివ్ పరీక్షలలో ఇప్పుడు ఎక్కువమంది సెలక్ట్ కావడంతో పాటు, ఎంసెట్‌లో ఎక్కువమంది సెలక్ట్ కావడం ముఖ్యం అనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నాము తప్ప , గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి . ఆ రకంగా కార్యక్రమాలు చేస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మినిస్టరుగారు కొన్ని విషయాలలో ఎగ్రీ అయ్యారు . వారు చెప్పిందే నేను చెబుతున్నాను . ఎస్ . ఎస్‌టి పిల్లలకు కేంద్రం నుండి రు . 158 కోట్లు కావాలి . ఆ విధంగా బకాయి ఉన్నపుడు పరిస్థితి గ్రౌండ్‌లో ఎట్లా ఉంటుందో మీరు ఆలోచన చేయాలి . రెండవది బిసి విద్యార్థులకు కావలసిన ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా మీరు నిధులు ఇవ్వడంలేదు . మీరు అంగీకరించాలి . మీ పీరియడ్‌లో కొంత పర్సంటేజ్ తగ్గి ఉండవచ్చు, నేను కాదని అనడంలేదు . పర్సంటేజ్‌వైజ్ చూస్తే ఆ రోజు ఉన్న బడ్జెట్ ఈ రోజు లేదని ఎందుకు మాట్లాడడం లేదు ? మొన్న ఢిల్లీ నుండి ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ కూడా చూశాను . రు 20 వేల కోట్లతో మన ఆంధ్రప్రదేశ్ మొత్తం దేశంలోనే నెం . 1 ప్లాన్డ్ బడ్జెట్ స్టేట్‌గా మనం నిలబడ్డాము . దానికి వున్న చాలా కారణాల మూలంగా ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది . అట్టడుగు వర్గాల ప్రజానీకానికి కేటాయింపులు పెంచుతారా ? వారి కేటాయింపులు తగ్గించి, వారికి మనం ఆస్థిపాస్థులు ఏమన్నా ఇస్తున్నామా ? కనీసం చదువుకుని వాళ్లు కూడా బాగుపడడానికి వారికి ప్రోత్సాహం ఇవ్వకుండా ఇంకా ప్రపోర్షనేట్‌గా మీకంటే మేము కొద్దిగా ఎక్కువ ఇచ్చాము అని అనడం బాధ్యతగా లేదు . ఖచ్చితంగా ఇప్పటివరకు పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేస్తారా ? ఏ ఒక్క విద్యార్థి స్కాలర్‌షిప్స్ లేకుండా, తిండిలేకుండా, విద్య మానుకునే పరిస్థితి కలుగజేయమని హామీ ఇస్తారా ? ఇది స్పెసిఫిక్‌గా బిసి, ఎస్‌సి, ఎస్‌టి స్టూడెంట్స్‌కు సంబంధించి, ఇన్ టోటల్ , అధ్యక్షా, వారు సమాచారం ఇచ్చారు . ఇది నా దగ్గర ఉన్న సమాచారం . దీనిపైన ఇద్దరం చర్చించుకుని తిట్టుకోవడానికి కాదు నేను చేసేది . మా ప్రయత్నం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వాలి, వారి చదువు కంటిన్యూ కావాలనేది నేను రిక్వెస్ట్ చేస్తున్నాను . నాకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఎస్‌సి స్టూడెంట్స్‌కు ఈ సంవత్సరం రు 236 కోట్లకు ప్రతిపాదన పంపితే, రు 18 కోట్లు వచ్చింది . మాకు ఇది వర్రీగా ఉంది . ఇంకా 6 మాసాలు ఉంది . ఇవ్వకపోతే ఎస్‌సి స్టూడెంట్స్ ఇబ్బందుల పాలవుతారు . బిసిలకు సంబంధించి 3 లక్షల 14 వేల మందిది ఇప్పటివరకు పెండింగ్‌లో ఉంది . చివరకు ఏమవుతుంది ? జనవర గడిచిపోతే, ఏదో బడ్జెట్ సెషన్లో ఇట్లాగే గొడవ చేస్తాము . విద్యార్థులు ఇప్పటివరకు 36 సార్లు ధర్నా చేశారు . హైకోర్టుకు వెళ్లారు . వాళ్లకు ఇంకా వున్న సోర్స్ ఏమిటి ? ఇది ఆలోచన చేయాలి, ఇది మేమేదో మిమ్ములను విమర్శిస్తున్నట్లు, రాజకీయంగా లబ్ది పొందడానికి కాదు . గుండెమీద చేయి వేసుకుని మీరు కూడా చెప్పండి, మీ స్టేట్‌మెంట్స్ కూడా నేను పేపర్లో చదివాను . గట్టిగా కొట్లాడుతున్నారు, రెడ్యానాయక్, డి . శ్రీని వాస్ అనుకున్నాను . ప్రతి గవర్నమెంట్‌లోను ఈ సువస్యలు ఉంటాయి . మా గవర్నమెంట్‌లో మాకు కూడా ప్రాబ్లం ఉంది .

ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఉన్నవి సర్దుకోడానికి రకరాలుగా చేసి చిట్టచివరకు వెల్ఫేర్ మీద పడతారు . వెల్ఫేర్‌కు కటింగ్ స్తుంది . ఇది దురదృష్టం . వెల్ఫేర్‌కు వచ్చేప్పటికి కటింగ్ వస్తుంది . మీరేదో రు 20 వల కోట్లు ఒక్కొక్క ప్రాజెక్టుకు అని చెబుతునారు . ఇందులో రు . 200 కోట్లు ఖర్చుచేస్తే 3, 4 లక్షల మంది విద్యార్థులు చదువుకోడానికి ఇస్తే నష్టం ఏమిటి అని నేను చెప్పదలచుకున్నాను .

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ ః అధ్యక్షా, రు 158 కోట్లు కేంద్రప్రభులత్వం నుండి రావలసిన మాట వాస్తవం . దాచుకోకుండా చెప్పాను . నిజంగా మభ్యపెట్టాలంటే అంతా వస్తుందని చెప్పవచ్చుకదా, వారు ఏ విధంగా చెబుతున్నారో, అదే విధంగా మూడు నాలుగు సంవత్సరాల నుండి కొన్ని బకాయిలు ఉన్నాయి, ప్రతి సంవత్సరం కొంత, కొంత చేస్తున్నాము, వాళ్లు ఇవ్వకుండా పోయారు . సోషల్‌వెల్ఫేర్ మినిస్టరు గారితో, మా కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నతాధికారులను అందరినీ తీసుకుని వెళ్లి మాట్లాడాము . ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టరుగారితో కూడా మాట్లాడాము, ఇన్ని సంవత్సరాల నుండి మీరు ఇంత డబ్బు ఇవ్వాలని, మీరు ఇవ్వకపోతే మేము ఏవిధంగా ఇస్తాము అని అడిగాము, పెంచిన దాని ప్రకారంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది అక్కడ ఉన్న ప్రభుత్వం సమన్వయ కర్త మల్లు రవిగారు మేమంతా కూడా వెళ్లి మూడు నాలుగు సార్లు, మినిస్టరుతో, అక్కడ వున్న సెక్రటరీతో మాట్లాడాము . ఇది మూడు, నాలుగు సంవత్సరాల నుండి రావలసి ఉంది . అయితే ఆ డబ్బు రావాలి, స్కాలర్‌షిప్స్ ఇవ్వాలనే ఆలోచన లేదు . రాష్ట్ర ప్రభుత్వంలో ఫైనాన్స్ మినిస్టరుగారితో మాట్లాడి ఎప్పటికప్పుడు రిలీజ్ చేసి పిల్లలు రోడ్‌మీదకు రాకుండా చూస్తున్నాము . ఇప్పటివరకు ఈ సంవత్సరం మేము రు . 59 కోట్లు రిలీజ్ చేశాము . పోతే ఇనిస్టట్యూషన్స్‌కు ఫీజ్ వెనుక ముందు చేస్తాము తప్ప మెయిన్‌టెనెన్స్ చార్జీలు ఎప్పుడూ కూడా, ఏ ఒక్క పిల్లవాడిదీ ఆపడంలేదు . దయచేసి దేవేందర్ గౌడ్ గారు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను . నేను కూడా వీకర్ సెక్షన్స్ హాస్టల్‌లో వుండి చదువుకుని వచ్చినవాడిని . అన్ని ఇబ్బందులు తెలుసు . పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కాదు . ఈ స్కాలర్‌షిప్స్ ఇచ్చే పిల్లలకు వారు ఎక్కడో బయట కిరాయికి తీసుకుని ఉండాలనే ఉద్దేశ్యంతో46 కళాశాల హాస్టళ్లు ఎస్‌సి పిల్లలకు శాంక్షన్‌చేసి ఇచ్చాము . మనకు స్వరాజ్యం వచ్చినప్పటినుండి 89 ఉంటే, తరువాత 40 హాస్టల్స్ ఎస్‌సి లకు ఇచ్చాము . పోస్ట్‌మెట్రిక్ స్కాలర్ షిప్స్ ఇచ్చే పిల్లలకు 38 హాస్టల్స్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి ఇచ్చాము . ఎస్‌సి బాలికలలో అక్షరాస్యతా శాతం పెంచడానికి 46 హాస్టల్స్ కొత్తగా మంజూరు చేశాము . ఈ సంవత్సరం బడ్జెట్‌లో 23 సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్స్‌కు ప్రతిపాదన పెట్టాము . ఇది ప్రాసెస్‌లో ఉంది . కొద్దిరోజులలో ఇది ప్రారంభం చేస్తాము . ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు స్కాలర్‌షిప్స్ మాకు రాలేదని రోడ్ మీదకు వచ్చి మమ్ము అడిగింది లేదు . ఇంతకు ముందే చెప్పాను, స్కాలర్‌షిప్ ఒక నెల వెనుక ముందు అయినంత మాత్రాన పిల్లలకు ఇవ్వకుండా పోయేది కాదు . తప్పనిసరింగా ఎస్‌సి, ఎస్‌టి ఎంతమంది దరఖాస్తు పెట్టుకుంటె, పెంచిన రేట్ల ప్రకారం అందరికీ ఇవ్వడం జరుగుతుందని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ సంవత్సరం 2006-07 లో 4 లక్షల 14 వేల మంది పిల్లలు పెరిగారు . 2002-03 లో రెండు లక్షల లోపు ఉంటే పిల్లల సంఖ్య పెరిగింది . డ్రాపవుట్స్ తగ్గిపోయినందున రు . 309 కోట్లు కావాలి . అది కూడా మేము బడ్జెట్‌లో ప్రొవైడ్ చేశాము, తప్పక ఇస్తాము .

శ్రీ డి . శ్రీనివాస్ ః ఎస్‌సి, ఎస్‌టి స్కాలర్‌షిప్స్ గురించి వివరంగా చెప్పారు, బిసి స్కాలర్‌షిప్స్ గురించి కూడా చెప్పారు . కేంద్రప్రభుత్వ సహాయం ఎప్పటినుండో వస్తున్నది, వారు ప్రభుత్వంలో ఉన్నా, మేము ఉన్నా వస్తున్నది . డిలే అయితే రాష్ట్రప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుంది . ఇది ప్రాసెస్ .

బిసి విద్యార్థుల విషయంలో బడ్జెట్ పెరిగిన మాట వ్యవహారం అంతా దేవేందర్ గౌడ్‌గారు చెబుతున్నారు . వారికి బిసిల పట్ల ఉన్న సానుభూతి, బిసి విద్యార్థులకు నూటికి నూరు శాతం స్కాలర్‌షిప్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను . వేరే ఆలోచన లేదు . మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా 100 శాతం బిసిలకు సహాయం చేయాలని ఉద్దేశ్యంతో ఉన్నారు . స్కాలర్‌షి ప్స్, ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కూడా ఉంది . స్కాలర్‌షిప్స్ గత సంవత్సరం రు 80 కోట్లు ఉంటే, దానికి మరొక రు 15 కోట్లు కలిపి రు 95 కోట్లు చేశాము . ఈ సంవత్సరం రు . 120 కోట్లు చేశాము .
ఉ.10.50

లాస్ట్ టైమ్ రు.80 కోట్లతో సుమారు 77 శాతం మందికి స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరిగింది. అమౌంట్ రిక్వైర్డ్ వజ్ రు.15 కోట్లు. 67,745 మందికి ఇవ్వలేకపోయాము. రు.95 కోట్లతో 77 శాతం ఇవ్వగలిగాము. అంటే ఇప్పుడు 120 కోట్లతో 100 శాతం వరకూ స్కాలర్‌షిప్స్ మటుకు ఇవ్వగలిగే అవకాశం వుంది. ఏదో 3 నుంచి 5 శాతం తక్కువ పడితే పడొచ్చు. అదే రకంగా ట్యూషన్ ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ కూడా రు.26.5 కోట్లు ఇవ్వడం జరిగింది. లాస్ట్ టైమ్ 6.2 కోట్లు వుంటే దానికి ఇప్పుడు రు.18.6 కోట్లు యాడ్ చేసి, రు.24.8 కోట్లు ఇవ్వడం జరిగింది. లాస్ట్ ఇయర్ రు.76.99 కోట్లు ట్యూషన్ ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చేసాము. ఇప్పుడు ఆ రు.24.8 కోట్లకు మరొక రు.2 కోట్లను కలిపి మొత్తం 26.8 కోట్లను పెట్టడం జరిగింది. ఈ పర్సంటేజ్ ఇంకా పెరిగే అవకాశం వుంది.

అయితే ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థుల విషయంలో చూసుకుంటే, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలలో ఒక్కొక్క స్టూడెంట్‌కూ రు.10,000 చొప్పున, మెడికల్ స్టూడెంట్‌కు రు.33,000 చొప్పునా సుమారుగా ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ఒకటేసారి ఇంత పెద్ద జంప్ వచ్చిందంటే, దానికి కారణం, వందల సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు గత కొన్ని సంవత్సరాలలో శాంక్షన్ అయ్యాయి. అనేక ఇంజనీరింగ్ కాలేజీలలో జాయిన్ అయ్యే విద్యార్థులు లేక సీట్లు ఖాళీగా వుండిపోతున్నాయి. అయినా తప్పదు. ఒక కమిట్‌మెంట్‌తో, వారికి కూడా రు.10,000 ఇవ్వాలనే భావనతో బడ్జెట్‌ను పెంచడం జరిగింది. Definitely there may be short fall as far as the fee reimbursement is concerned.

కాని ఒకటికి నాలుగు సార్లు సి.ఎం . గారు రెవ్యూ చేస్తున్నారు, ఆయన చాలా ఇంటరెస్ట్‌తో వున్నారు. ఖచ్చితంగా వారు దాని గురించి ఆలోచన చేస్తారు. ఇంక స్టడీ సర్కిల్స్ గురించి కూడా చెప్పారు. స్టడీ సర్కిల్స్‌కు ప్రాధాన్యత ఇచ్చి, చదువుకునే పిల్లలకు గ్రూప్-1 లో కాని, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. పరీక్షల ప్రిపరేషన్‌లో కాని, మంచి కోచింగ్ ఇచ్చినట్లయితే, వారు సక్సెస్‌ఫుల్‌గా బయటకు వస్తారనే ఉద్దేశ్యంతో, చిత్తశుద్ధితో ఏ రకంగా మేనేజ్ చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో, ఏ రకంగా సిస్టమ్స్ ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక ఎక్స్‌పర్ట్‌ల కమిటీని కూడా వేయడం జరిగింది, ఆ కమిటీ వారు స్టడీ చేస్తున్నారు. స్టడీ చేసిన తరువాత వారు ఇచ్చే రిపోర్ట్‌ను బట్టి whether out-sourcing or in-sourcing or what sourcing, my personal interest is that the maximum నంబర్‌లో బి.సి. విద్యార్థులు గ్రూప్-1, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.పరీక్షల్లో ఉత్తీర్ణులై రావాలని మా ప్రభుత్వం యొక్క, మా ముఖ్యమంత్రి గారి యొక్క ఆలోచన, లక్ష్యం . అందులో ఏమీ సందేహం లేదు.

మేము ఏ విషయంలోనైనా ప్రణాళికాబద్ధంగా, ఒక పద్ధతి ప్రకారంగా చేస్తాము కాబట్టి ఖచ్చితంగా, I can assure you all that the BC students certainly are more happy in this Government than in the previous Government. అయితే మేము ఇంకా చేయాల్సింది వుంది. మేమేదో అంతా

చేసేసామని చేతులు దులుపుకోవడం లేదు. నేను ఇప్పుడు చెప్పిన ఫిగర్స్‌ను, వారి దగ్గర వున్న ఫిగర్స్‌ను, వారి కాలంలో వారు ఏ విధంగా చేసారో, ఆ ఫిగర్స్‌ను దగ్గర పెట్టుకుని ఒకసారి కంపేర్ చేసి చూసుకోమనండి. నాదొక రిక్వస్ట్ ఏమిటంటే, భవిష్యత్‌లో ఇటువంటి క్వశ్చన్స్ వస్తే, దానిని బైఫర్‌కేట్ కాని, ట్రైఫర్‌కేట్ కాని చేసి ఏ డిపార్ట్‌మెంట్‌ది ఆ డిపార్ట్‌మెంట్‌కు పంపించినట్లయితే బాగుంటుంది.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, మేము ప్రొటెస్ట్ చేస్తాము. ఒక్క అవకాశం ఇవ్వండి. మంత్రి గారి సమాధానం మాకు సంతృప్తి కరంగా లేదు.

MR.SPEAKER: I am not saying that you are satisfied, but at the same time there is a limitation to the Question Hour and within that limit only, I am trying to run the House. క్వశ్చన్ అవర్‌లో వున్న పరిమితులు మీకు బాగా తెలుసు. Kindly understand the situation. I know it is a very important subject. మంత్రి గారు వివరణ ఇచ్చారు. If you want any further discussion on the subject, you please come in a different form.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మినిస్టర్ గారు, ' మా ప్రభుత్వంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు చాలా సంతోషంగా వున్నా 'రని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్టూడెంట్స్ చేసిన ధర్నాలు, తిన్నన్ని తిట్లు, దెబ్బలు ఎప్పుడూ, ఏ సందర్భంలోనూ తిన లేదు. ఆఖరికి హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. మాకు ట్యూషన్ ఫీజులు ఇవ్వడం లేదు, మేము చదువు కోవాలా, అక్కర లేదా అని విద్యార్థులు కోర్టుకు వెళ్లిన సందర్భం గతంలో ఏ ప్రభుత్వంలోనూ లేదు. ఆ విషయాన్ని శ్రీనివాస్ గారు గ్రహించుకుంటే మంచిది.

ఇక రెండో విషయం వీరు పెంచామని చెబుతున్నారు. ఒరిజినల్‌గా రు.40, రు.45 కోట్లు వుంటే, దానిని రు.6 కోట్లకు తగ్గించేసారు. మళ్లీ ఈ సంవత్సరం రు.2 కోట్లు పెంచామని అంటున్నారు. తమ పిల్లలు చదువుకోవాలనే ఆశతో తల్లితండ్రులు స్కూళ్లకు పంపిస్తున్నారు. కొంత రేటాఫ్ లిటరసీ పెరుగుతోంది కాబట్టి, సంఖ్య కూడా పెరుగుతోంది కాబట్టి, నాచురల్‌గా బి.సి.ల సంఖ్య కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో పెరుగుతోంది. మీరు బడ్జెట్‌ను ప్రపోర్షనేట్‌గా పెంచనక్కర లేదా ? ఏదో 2, 3 కోట్ల రూపాయలు పెంచినట్లయితే సరిపోతుందా ? ఏదో టెక్నికల్ గానో, పొలిటికల్ గానో మాట్లాడితే మంచిగా వుండదని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, మేము రు.2 కోట్లు పెంచిన మాట వాస్తవం . మేము గత జనవరి, ఫిబ్రవరి మాసాలలో రు.18 కోట్లు పెంచాము. ఒరిజినల్ బడ్జెట్ ఎలొకేషన్ రు.6.25 కోట్లు వుంటే, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారు దానిని కంటిన్యూ చేస్తే ......

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మీరు వాస్తవాలు చెప్పండి, మీరు ఏమి చేసారో చెప్పండి.

శ్రీ డి.శ్రీనివాస్ : అయ్యా నా దగ్గర కాగితాలు వున్నాయి, ఫైల్స్ వున్నాయి, మీరు కాస్త ఓపిక పడితే అన్ని విషయాలనూ చెబుతాను. దురదృష్టమేమిటంటే, వాస్తవాలు చెబితే అవి జీర్ణం కావు. .........

( అంతరాయం )

I am telling you ఒరిజినల్ అలొకేషన్ అయిన తరువాత వారు పెంచిన మాట వాస్తవం . వారు రు.18 కోట్ల వరకూ పోయారు, as far as the fee reimbursement is concerned, in the last election year, ఎప్పుడైతే రు.6.2 కోట్లు అలొకేషన్ వుందో, సి.ఎం .గారు ఇరిటేట్ అయి, ఇంకొక రు.18 కోట్లు పోయిన జనవరిలో పెంచారు. ఆ రు.24.6 కోట్లకు మరొక రు.2 కోట్లను కలిపి, మొత్తం 26.8 కోట్లుగా చేసారు. ఇక స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ఆ మొత్తాన్ని రు.120 కోట్లు వరకూ పెంచాము. వారు రు.45 కోట్లు రీ-ఎంబర్స్‌మెంట్ చేసామని అన్నారు. రు.45 కోట్లు రీ ఎంబర్స్ చేసినట్లయితే నేను ఏ పనిష్‌మెంట్‌కైనా సిద్ధంగా వున్నాను. ఊరికే మాట్లాడితే లాభం లేదు. చిత్తశుద్ధి వుండాలి. బి.సి. వెల్ఫేర్‌లో కొందరు కోర్టుకు వెళ్లారు. ఆ కోర్టుకు వెళ్లిన వారు ఎట్లా వున్నారో అడగండి. వాస్తవంగా నాకు అన్యాయం జరిగిందని ఎవరైనా ఒక ఇస్యూ మీద కోర్టుకు వెళితే అర్థం వుంది. కాని కోర్టుకు వెళ్లడం వేరు, కోర్టుకు పంపడం వేరు.

ఈ రోజు బి.సి. స్టూడెంట్స్ ఖచ్చితంగా they are more satisfied. I am not satisfied and the Hon'ble Chief Minister is also not satisfied. కొద్ది రోజులలో మేము 100 శాతం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వున్నాము.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మనం క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకుని మిగతా అజండాలోకి వెళ్లాలి. మీరు అర్థం చేసుకోవాలి, 11 గంటలవుతోంది. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీలని మీకు తెలియదా ?

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, ప్రొటెస్ట్ చేస్తామంటే కూడా ఇవ్వరా ?

మిస్టర్ స్పీకర్ : ఈ క్వశ్చన్ మీ పార్టీకి లిస్ట్ అయింది కాదు. అయినా మీరు ప్రొటెస్ట్ చేస్తామని అంటున్నారు. When does the protest come? I am sorry I am not allowing. I have to take the mood of the House into consideration. After 9.30 a.m., only Single Supplementaries. Please cooperate with the Chair.

ఉ.11.00

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: దయచేసి అర్థం చేసుకోవాలి. వారు మూడు సార్లు మాట్లాడారు. నర్సింహయ్యగారు ఇలా అయితే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్య: నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: నాకు మాట్లాడడానికి ఎలాగూ రాదు, కాబట్టి ప్రొటెస్ట్ రూపంలో చెబుతా అంటే ఎలా? ఆది సింగిల్ సప్లిమెంటరీ, దీని మీద మీ పార్టీకి లిస్ట్ అయిన ప్రశ్న కూడా కాదు. అయినా మీరు ప్రొటెస్ట్ చేస్తామంటున్నారు.

(INTERRUPTIONS)

దయచేసి అర్థం చేసుకోవాలి. సింగిల్ సప్లిమెంటరీ ఉద్దేశ్యం ఏమిటి? రూల్స్ ఉద్దేశ్యం ఏమిటి? మిగతా బిజినెస్ వెంటనే టేకప్ చేయడానికి వీలు ఉంటుంది. ఒకటిన్నర వరకూ ప్రశ్నోత్తరాలు జరగాలని మీరంటారా? You have to understand. నేను మాట్లాడితే సరిగ్గా ఉంటుంది, లేకుంటే లేదంటే ఎలా? On different occasions , this subject will come up for discussion. Please cooperate with the Chair.

( అంతరాయం )

గఫూర్‌గారూ, ఈ ప్రశ్న మీద షుమారు 22 మంది సభ్యుల సిగ్నేటరీస్ ఉన్నాయి. If you want me to allow twenty two members to speak, it cannot be possible. Let me kindly enlighten the Members. ప్రతీ ప్రశ్నకూ రెండు పేర్లున్నాయి. ఒక ప్రశ్నకు 10 మంది, మరొక ప్రశ్నకు 20 మంది పేర్ల వరకూ ఉన్నాయి. మెయిన్ ఇంటెన్షన్ మొదటి రెండు పేర్లూ టేకప్ చేసినా అప్పుడప్పుడు సందర్భాన్నిబట్టి ఇవ్వడం జరుగుతుంది. క్వశ్చన్ అవర్ ఒక టైమ్‌కి పూర్తవ్వాలనే ఉద్దేశ్యంతో ఉ.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ పెట్టాము. అది కూడా ఒక సభ్యుడు ఒకసారి లేకపోతే రెండుసార్లు మాట్లాడతారు. రెండు సార్లూ సప్లిమెంటరీ, అనుబంధ సప్లిమెంటరీ అడుగుతారు. తరువాత ఇష్యూ క్లోజ్ అవుతుంది. మీరేమంటారంటే, సింగిల్ సప్లిమెంటరీస్‌లో ఉన్నాము, నిరసన తెలుపుతామంటే ఎలా?

శ్రీ ఎం.ఏ. గఫూర్: వారు చెప్పిన జవాబు సంతృప్తికరంగా లేదు. మా ప్రొటెస్ట్ రికార్డ్ చేయమంటున్నాము.

మిస్టర్ స్పీకర్: I take your response in a very right spirit. I do understand your protest. ప్రొటెస్ట్ మీద కూడా 9.30 తరువాత 10 మంది సభ్యులూ ప్రొటెస్ట్ చేస్తామంటే ఎలా? కొత్త కొత్త సాంప్రదాయాలు వస్తున్నాయి. I don't want to entertain them. Now I will allow the Leader of the Opposition to speak.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : ఒక ప్రక్క బి.సి., ఎస్.సి వెల్ఫేర్ మినిస్టర్స్ ఇచ్చిన సమాచారం ఉంది. షుమారు 25 మంది సంతకాలు పెట్టి ఈ ప్రశ్న ఇచ్చాము. దానిని బట్టి అర్థం చేసుకోవాలి. బయట ఎంతగా అలజడి ఉందో, దానిని బట్టి ఎంత మంది సంతకం పెట్టారో అర్థం చేసుకోవాలి. నేను ప్రొటెస్ట్ చేసే ముందుగా దానికిగాను కారణాలు చెబుతాను. కాంగ్రెస్ పార్టీవారు వారి ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ సమకూర్చి ప్రతిభావంతులైన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూడడం స్కాలర్‌షిప్స్ బకాయిలను చెల్లిస్తామని ఎలక్షన్ మానిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఈరోజు దానికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. అందుకు నిరసన తెలుపుతున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి బి.సి. విద్యార్థులు రోడ్డున పడ్డారు. ఎక్కడికక్కడ లాఠీఛార్జ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి హైకోర్ట్‌కి వెళితే డైరెక్షన్ ఇచ్చింది. దానికీ స్పందించడం లేదు. బి.సి. ఉపకార వేతనాలు చెల్లించాలని హైకోర్ట్ చెప్పినా దానికీ స్పందించలేదు. అందుకు నిరసన తెలుపుతున్నాము. కొంత మంది విద్యార్థులు రక్తాన్ని అమ్ముకొని ఆ డబ్బుతో ఫీజులు కట్టే పరిస్థితికి వచ్చారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. అందుకు కూడా నిరసన తెలుపుతున్నాము. ఇప్పుడు చెప్పిన జవాబు కూడా ఒక్కసారి గుర్తు తెచ్చుకుంటే 2004-05లో ఉత్తర్వు నెం:42లో ఇచ్చారు, అందులో ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులందరికి స్కాలర్‌షిప్స్ ఇస్తామన్నారు. ఉత్తర్వు నెం:90లో కూడా ఇష్యూ చేశారు. ప్రైవేట్ కళాశాలలకు తప్పించారు. అది వాస్తవమయితే, అందుకు నిరసన తెలుపుతున్నాము. అందరికి

స్కాలర్‌షిప్స్ ఇచ్చామంటున్నారు. ఈనాడు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, బి.ఇడి., ప్రైవేట్ కాలేజీలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వారి ఉద్దేశ్యం ప్రకారంగా మెరిట్, అగ్రవర్ణాలే చదువుకుంటారు, డబ్బులున్నవారే చదువుకుంటారు. పేద వారికి ప్రభుత్వం స్కాలర్‌షిప్స్ మరియు ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయాలి. అప్పుడు బిసి.,ఎస్‌సి.,ఎస్‌టి.,మైనారిటివారంతా చదువుకుంటారు. డబ్బున్నవారు చదివితే రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దానికి భిన్నంగా ఈ రోజు చేస్తున్నారు. ట్యూషన్ ఫీజ్‌కి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాలల్లో2005-06లో 49 శాతమే ఇచ్చారు. మెడికల్ కళాశాలలో 56 శాతం ఇచ్చారు. బిఇడి కాలేజీల్లో 41 శాతం ఇచ్చారు. ఈ విధంగా సగం కూడా ఇవ్వకుండా మేమంతా బాగా ఇస్తున్నాము, వారంతా బాగా చదువుతున్నారని చెబుతున్నారు. ఎలక్షన్ మానిఫెస్టోలో ఒకటి చెప్పడం, ఈ రోజు ఒకటి చెప్పడం జరుగుతోంది. మంత్రిగారు బి.సి.లు అంతా ఆనందంగా ఉన్నారని అన్నారు. వారిని ఒక్కసారి వెరిఫై చేయమనండి. స్కాలర్‌షిప్స్ విషయమే కాదు, సామాజిక న్యాయం విషయంలో, అన్ని విషయాలలో ఈ ప్రభుత్వం వెనకబడిన వర్గాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడా న్యాయం చేయడం లేదు. ఇందుకుగాను నిరసన తెలుపుతున్నాము. జిల్లాలో వివిధ ప్రదేశాలలో అనేక మంది బి.సి. విద్యార్థులు తమ బాధలను రిప్రజెంట్ చేస్తున్నారు. వారికి పూర్తిగా స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లేదు. మేము డిమాండ్ చేసేదేమంటే చదువుకునే వారికి అవకాశాలు కల్పించమనండి వెనకబడిన వర్గాల వారికి అవకాశాలు కల్పించమనండి. ఎస్.సిలకు ఇప్పటికే రు.158 కోట్లు బ కాయిలు ఉన్నాయి. ఎస్.సి., ఎస్.టిలు రోడ్డు మీద పడే పరిస్థితి మొదటి సారిగా ఉంది. వారు కూడా రోడ్డు మీదకు వచ్చి స్కాలర్‌షిప్స్ రావడం లేదు, సరైన సమయానికి ఇవ్వడం లేదని అంటున్నారు. క్రితం సంవత్సరం ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు కట్టలేదు. అందుకుగాను విద్యార్థులకు హాల్ టికెట్స్ కూడా ఇవ్వకుండా అడ్డం పెట్టారు. మైనారిటీలకు పెద్ద ఎత్తున డబ్బులు ఇస్తామన్నారు. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఆ విధంగా మైనారిటి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

ఈ విధంగా వారు చేసేదొకటి, చెప్పేదొకటి అవుతోంది. వీరు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎంత మంది స్కాలర్ షిప్స్‌కి అప్లై చేశారు, ఎంత మందికి ఇచ్చారు? ఆ విషయాలన్నీ సరిగ్గా చెప్పడం లేదు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు. వారి గురించి అడిగితే సమాధానం సరిగ్గా చెప్పడం లేదు. వీటన్నింటికిగాను నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

డా. జి. విజయ రామారావు: మంత్రిగారు సమాధానంలో చాలా స్పష్టంగా మూడు సంవత్సరాల కాలంలో రు.158 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాలు బకాయిలు చెల్లించకపోతే ఫైనల్ ఇయర్‌లో ఉన్న బి.ఏ., బి.కామ్., బి.ఎస్‌సి., విద్యార్థులు పరీక్షలకు ఎలా హాజరు కాగలుగుతారు. ట్యూషన్ ఫీజ్ క ట్టకుండా పరీక్షకు ఎలా వెళతారు. యూనివర్సిటి కాలేజీలలో, వృత్తి విద్యా కోర్సులలో ట్యూషన్ ఫీజ్ కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వములాని అంటున్నారు.

ఉ.11.10

మిమ్మల్ని పరీక్షలకు హాజరు కానీయం, ముందు ట్యూషన్ ఫీజ్ కడతారా లేదా అని యాజమాన్యాలు విద్యార్థులను బెదెరిస్తున్నారు. వారిని యాజమాన్యాలు పరీక్షకు హాజరు కాకుండా చేస్తున్నాయి. మూడు సంవత్సరాల తరువాత మీరు బకాయిలు ఇస్తే, వారు పాస్ అయ్యే అవకాశం ఎక్కడ ఉంటుంది? ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచడానికి ఇచ్చే స్కాలర్‌షిప్స్‌ని సకాలంలో ఇవ్వడంలో

ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తప్పు. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థులకు ప్రభుత్వ పరంగా తగిన సమయంలో స్కాలర్‌షిప్స్, బకాయిలు అందించనందుకు, పెంచనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు కూడా ఈ స్కాలర్‌షిప్స్ విషయంలో అసంతృప్తి గా ఉన్నారని చెపుతున్నారు. ప్రభుత్వం కూడా మా అసంతృప్తితో ఏకీభవించింది. ఎస్.సి. ఎస్.టి. లకు సంబంధించి రూ.150 కోట్లు విడుదల ఆగిపోయింది. దీని వల్ల వారి చదువు కూడా ఆగిపోతోంది. రకరకాలుగా ఫండ్స్ డైవర్ట్ చేస్తున్నారు. హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఈ హాస్టళ్ల కంటే పెద్దల పశువుల దొడ్లు చాలా బాగా వున్నాయి. డబ్బు విడుదల చేయకపోవడం వల్ల చాలా దుర్భర పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం ఈ విషయాలను అర్థం చేసుకోవడంలో విఫలమౌతోంది. మైనారిటీలకు సంబంధించి కుడా పైసా రిలీజ్ చేయలేదు. బి.సి. లకు అన్యాయం జరుగుతోంది. వారు (తెలుగుదేశం) బి.సి.లను విస్మరించి అటువైపు (ప్రతిపక్షం) వెళ్లారు. మరి మీరు (కాంగ్రెస్) ఎటువైపు వెళుతున్నారు. మీరు అటువైపే వెళుతున్నారని తెలియజేస్తున్నాను. మీరు ఇస్తామని చెపుతదున్నా ఈనాడు ప్రజలు మిమ్మల్ని నమ్మడానికి సిద్ధంగా లేరు. 'నమ్మి నార పోస్తే పుచ్చి పుర్రలైవుంటే' ఎట్లా. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బి.సి. విద్యార్థులకు, స్కాలర్‌షిప్స్ రాకపోవడం వల్ల, యాజమాన్యాలు విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బంది పట్టి డబ్బు వసూళ్లు చేస్తుకొంటోంది. భద్రాచలం ఏరియాలోని గిరిజనులకు సంబంధించిన హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఐ.టి.డి.ఏ. వారు డబ్బు ఇవ్వలేకపోతున్నారు. ప్యారా మెడికల్ కోర్స్ చేస్తున్న ఎస్.టి. ఎస్.సి. విద్యార్థులకు డబ్బు ఇవ్వడం లేదు. యాజమాన్యాలు ఎస్.సి. ఎస్.టి.విద్యార్థులని వారికి చదువు చెప్పారు. ఈ విధంగా వారూ అన్యాయానికి గురౌతున్నారు. కాగితాలపై అంత సవ్యంగా ఉంది. క్షేత్ర స్థాయిలో అస్తవ్యస్థంగా ఉంది. దీన్ని పట్టించుకోకుండా అంతా బాగుందని అనుకొంటే ఎట్లా. మంత్రి శ్రీ రెడ్యానాయక్ గారు చాలా మాటలు చెప్పారు. అవి శుష్క ప్రియాలు శూన్య హస్తాలు. మాటలు చాల చెప్పవచ్చు. ఎస్.సి. ఎస్.టి. బి.సి విద్యార్థులను నమ్మిస్తే వారి హాస్టల్ బిల్డింగ్స్ బాగుపడతాయా. ఏ రకంగా ప్రభుత్వం బాధ్యతతో ఉంది. వీరి స్కాలర్‌షిప్స్ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా ఉండక వారి శ్రేయస్సును విస్మరిస్తున్నందుకు నిరసనగా మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ. ఎమ్. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.ల స్కాలర్‌షిర్స్ పాత బకాయిల విషయమై మేము ముఖ్యమంత్రి గార్ని కలిసి ఒక మెమోరాండం ప్రభుత్వానికి ఇచ్చాము. పాత బకాయిలు ఇచ్చే పరిస్థితి గురించి చెప్పారు. ఏదైన వీటిని ఇవ్వకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పాము. పాత బకాయిలను విడుదల చేయాలని మా పార్టీ తరఫున మేము కోరుతున్నాము. ఎస్.సి. ఎస్.టి. లకు సంబంధించి మంత్రి గారు ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పారు. కానీ కరీంనగర్‌లో ఎ.ఎన్.ఎమ్. ట్రైనింగ్ చేసే వారికి స్కాలర్‌షిప్స్ ఎస్.సి. కార్పోరేషన్ ఇవ్వడం లేదని చెప్పారు. అటువంటివి పునరావృత్తం కాకుండా డబ్బు తక్షణమే రిలీజ్ చేయాలి. లేని పక్షంలో ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం లేకుండా పోతుందని తెలియజేస్తున్నాను. ఈ నిధులు విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని మా సి.పి.ఐ. పార్టీ తరఫున ప్రొటెస్ చేస్తూ చెపుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, it is a very sad state of affairs. SCs and STs are also not getting the scholarships and it is a fact, because our party also

runs professional colleges and in our Engineering and Medical colleges, SC, ST and BC students have completed the course and still, for the last 2 1/2 or 3 years fees has not been given to those institutions in spite of the fact that course being completed. Their originals are not handed over by private institutions, aided and unaided colleges. In spite of completing the course, they are not getting certificates. In this regard, all the political parties have been protesting and asking the Government to immediately release the scholarship amount. The condition of SC and ST hostels is very pathetic and sad. It is very bad and also I would like to state that not only in respect of SC, ST and BCs. but also in respect of minorities, the Hon'ble Chief Minister had given an assurance on the Floor of this august house stating that the minority students would be paid on par with B.C. students. But this is pending since two years. Still, the minority students are awaiting the scholarships on par with B.C. students. Great injustice is being done to them. In protest to that, our party stages a walk out.

( Members belonging to MIM party staged a walk out)

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, గత నెలలో మంత్రిగారి ఇంటికి వెళ్లి ఎస్.సి. ల స్కాలర్‌షిప్స్ విషయంలో మెమోరండం ఇచ్చాను. ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్‌లో విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు వేదిస్తున్నాయని మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చాను. రెండున్నర సంవత్సరాల క్రితం కేంద్రంలో ఏర్పడిన యు.పి.ఏ. ప్రభుత్వం ఎస్.సి. విద్యార్థులకు, వృత్తి విద్యా ఫీజ్‌ల రీఇంబర్స్ విషయంలో చాలా అన్యాయం చేస్తోంది. దేశమంతా ఇలానే జరుగుతోంది. కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం బి.సి. ఎస్.సి. విద్యార్థుల ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో అన్యాయం చేస్తోంది. గత శాసనసభ సమావేశాల్లో కూడా మేము సభ దృష్టికి తెచ్చాము. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోంది. ఎస్.సి. బి.సి. విద్యార్థులకు సంబంధించిన ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(భారతీయ జనతాపార్టీ సభ్యుడు శాసనసభ నుండి వాకౌట్ చేశారు)

SRI K. RAMULU (Metpally) : Hon'ble Speaker Sir, I am extremely happy over the welfare measures taken by the Hon'ble Chief Minister Dr.Y.S. Rajasekhara Reddy. SC, ST and minority students are happy. Myself and the Chief Minister are not happy. We are still taking some important measures, stated so Sri D. Srinivas, Minister for Rural Development . However, while appreciating the Government, I feel that as far as the Ministry of Social Welfare, Tribal Welfare and Backward Classes are concerned, corruption is very much rampant there. The students in the hostels are suffering. Boys and girls are going to the lower level officials and paying price for getting admission into hostels. I request humbly and appeal to the Hon'ble Chief Minister to take measures to curb corruption and see that welfare measures reach the needy and eligible people. I request that more funds may be given to those welfare schemes and see that scholarships are released in time. However, I record my gratitude to the Government for helping the poor people.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) :- అధ్యక్షా, ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విడుదల చేసే విషయంలో అటు విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, మరోవైపు సంబంధిత మంత్రులు ముఖ్యమంత్రి గారు అసంతృప్తితో ఉన్నారని ఒప్పుకొన్నారు. ఈ పరిస్థితుల్లో, విద్యార్థులకు సంబంధించి స్కాలర్‌షిప్స్ సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల వారి తాలుకా విద్యావకాశాలు, సమయం కోల్పోవడం జరుగుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం. దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారు. భవిష్యత్తులో స్కాలర్‌షిప్స్‌ని విడుదల చేసే విషయమై ప్రభుత్వం జాప్యం చేయకుండా, సకాలంలో స్కాలర్‌షిప్స్ విడుదల చేసి,

విద్యార్థుల విద్యా సమయం వృధా కాకుండా, దెబ్బ తినకుండా కాపాడాలని తెలియజేస్తున్నాను. స్కాలర్‌షిప్స్ విడుదల చేయడంలో జరుగుతున్న ఈ జాప్యానికి నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తూ కూర్చొంటున్నాను.
ఉ.11.20

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, చాలా ప్రాధానమైన చర్చ, చాలా దీర్ఘ చర్చ జరిగింది. అందులో క్వశ్చన్ లేదు. నేను చెప్పేది, ఈ రోజు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులకు కావలసిన మేళ్లు జరుగుతున్నాయా అని మమ్మల్ని ప్రశ్నిస్తే పూర్తి స్థాయిలో మేం కూడా సంతృప్తిగా లేమనే జవాబుచెపుతాం . అదే మంత్రి గారు చెప్పారు. We feel so. అందుకే ప్రతి చోటా కూడా ఎక్కడ వీలు ఉంటే అక్కడ శాచ్యురేషన్ అనే కొత్త కాన్సెప్ట్ ఏర్పాటు చేశాము. దానిని గమనించండి. గడచిన 15, 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఇళ్లు కడుతున్నాము. పేద వారికి ఇళ్లు కట్టిస్తామని అంటూనే ఉన్నాము. కట్టిస్తూనే ఉన్నాము. కానీ ఇంకా ఇళ్లకు సంబంధించి పూర్తి స్థాయి అవసరం తీరలేదని మన కళ్ల ముందు ఉంది. అందుకే మొత్తం రాష్ట్రంలో 3 భాగాలుగా, అంటే ప్రతి మండలాన్ని, టౌనును 3 భాగాలుగా చేసి ఇళ్లకు సంబంధించిన అవసరం పూర్తి స్థాయిలో శాచ్యురేట్ చేయాలన్న ఒక నిర్ణయం చేయడం జరిగింది. ఆ నిర్ణయం చేసిన మొదటి సంవత్సరంలోనే ఈ 3 భాగాలూ పూర్తి స్థాయి శాచ్యురేట్ చేయడం జరిగింది.

ఇదివరలో పెన్షన్ రూ. 75 వచ్చేది. ఈ రోజు దానిని రూ. 200 గా మేము చేయడం జరిగింది. కనీసం ఈ 3 సంవత్సరాలలో రూ. 200 పెన్షన్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వచ్చే విధంగా ఏర్పాటు చేయగలుగుతున్నాము. ఇటువంటి శాచ్యురేషన్ కాన్సెప్ట్ ఇంతకు ముందు ఉండేదా? బలహీన వర్గాలు, ఎస్.సి, ఎస్.టి, బి.సి. లకు సంబంధించిన ఇంతకు ముందైతే కనీసం అన్ని హాస్టల్సులో అందరికీ అడ్మిషన్సు ఉండేవి కాదు. ఈ రోజు ఎస్.సి, ఎస్.టి, బి.సి. హాస్టల్సు అన్నిటిలో అడిగిన వాళ్లకు అడ్మిషన్సు లేకుండా పోయే సమస్య లేదు. శాట్యురేట్ చేశాము.

స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన ఎస్.సి, ఎస్.ట్. లకు కేంద్ర ప్రభుత్వం తక్కువగా ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలు రూ. 100 కోట్లు ఉన్నా, అంటే 100 శాతం శాచ్యురేట్ చేసి వారికి ఇచ్చే ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. బి.సి. లలో కేవలం 10 శాతం ఇచ్చే ఆనవాయితీ వస్తున్నది. మేము ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఇది కొత్తగా వచ్చింది కాదు. గడచిన కొన్ని దశాబ్దాలుగా ఇది ఉంది. దానిని ఏ విధంగా పెంచాలన్న ఉద్దేశ్యంతో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2003-04 సంవత్సరం అంటే చివరి సంవత్సరాలలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఎంత ఇచ్చినదీ ఒకసారి చూస్తే తెలుస్తుంది. సోషల్ వెల్ఫేర్ స్కాలర్‌షిప్స్ 2003-04 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో రూ. 169 కోట్లు అయితే, ఈ సంవత్సరం అది రూ. 309 కోట్లకు మేము పెంచడం జరిగింది. అంటే మేము వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో 82 శాతం పెంచడం జరిగింది. తెలుగు దేశం పార్టీ వారు అధికారంలో ఉన్నపుడు ట్రైబల్ వెల్ఫేర్‌కు ఇచ్చింది రూ. 43 కోట్లు అయితే, ఈ సంవత్సరం రూ. 81 కోట్లకు పెంచడం జరిగింది. అంటే 86 శాతం మేము పెంచడం జరిగింది.

బి.సి.లకు తెలుగు దేశం పార్టీ అధికారంలో చివరి సంవత్సరంలో రూ. 77 కోట్లు ఉంటే, ఈ సంవత్సరం దానిని మేము రూ. 120 కోట్లుగా పెంచడం జరిగింది. అంటే 55 శాతం పెరిగింది. ఇక మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చివరి సంవత్సరంలో అంటే 2003-04

సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ రూ. 3 కోట్ల 35 లక్షలుగా ఉంటే, అది ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 33 కోట్ల 65 లక్షలకు పెంచాము. అంటే 904 శాతం పెంచడం జరిగింది. ఇంత పెంచినా కూడా మీరు సంతృప్తిగా ఉన్నారా అంటే, ఇంకా సంతృప్తిగా లేమనే చెబుతాము. అర్హత ఉన్న పేదవాడైన ప్రతి వాడికీ , స్కాలర్‌షిప్ కావాలని కోరిన ప్రతి వాడికీ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేము ఉన్నాం . అన్ని రకాల మేళ్లు వారికి మేము చేస్తున్నాము.

హాస్టల్స్‌లో పరిస్థితులు ఏ మాత్రం బాగాలేవు. వాటికి బిల్డింగ్సు సరిగాలేవు. పడిపోతున్నవి , పాత భవనాలు ఉన్నాయి . ఇంటిగ్రేటెడ్ ఎస్.సి, ఎస్.టి , బి.సి. లకు చాలా చోట్ల హాస్టల్స్‌లో విద్యార్థులు ఉంటున్నారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి.లకు పూర్తి స్థాయి హాస్టల్సు, ప్రత్యేక హాస్టల్సు అన్ని విధాలుగా ఎక్కడా లేవు. కనీస సౌకర్యాలు , వసతులు లేని హాస్టల్సే ఉన్నాయి. అందువల్ల ఈ సంవత్సరం ఈ సంఖ్య ను 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్సు కొరకు రూ. 180 కోట్లు మేము కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం 120 హాస్టల్సును కూడా ఏర్పాటు చేస్తున్నాము. వచ్చే సంవత్సరానికి ఇంకా కూడా పెంచడం జరుగుతుంది. ఎస్.సి, ఎస్.టి, బి.సి. హాస్టల్సులో నేడు ఉన్న బాత్ రూమ్స్ పరిస్థితులు చాలా ఇబ్బంది కరంగా, హీనంగా ఉన్నాయి. వాటిని , ఆ పరిస్థితులను మార్చడానికి మేం ప్రయత్నం చేస్తున్నాము. బాగా ఎక్కువగా , ఆరోగ్యకర పరిస్థితులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇక మెస్ చార్జీలను చూసిన ట్లైతే గడచిన 10 సంవత్సరాలుగా ఒక్క సంవత్సరం అయినా ఆ చార్జీలను పెంచారా? లేదు. ఈ సంవత్సరం మేము 25 శాతం పెంచడం జరిగింది.

ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులు ఫీజులు చెల్లించుకో లేక రక్తాన్ని అమ్ముకున్నారని అ న్నారు. అధ్యక్షా, ఆయన గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన రాజ్యంలో ఒక్క రెంట చింతల గ్రామంలో 28 మంది కిడ్నీలు అమ్ముకుంటే వారు కనీసం వారికి ఏమి సహాయం చేశారు. వారికి సంబంధించి ఇవ్వవలసిన రూ. 50 వేలు , లక్ష రూపాయలను కూడా మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చాము. వారి పరిపాలనలో కిడ్నీలు అమ్ముకుంటే చూసిన పరిస్థితి లేదు.

ఈ నాడు మేము ఎస్.సి, ఎస్.టి, బి.సి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ స్కాలర్‌షిప్స్ ఇప్పించే విషయంలోనూ, ప్రతి విద్యార్థికి విద్య అందించాలనే ఆలోచనలోను ఉన్నాం. వచ్చే రెండు సంవత్సరాలలో బి.సి. లకు ఎక్కడ, ఏ చదువు అంటే ఆ చదువులో, అంటే ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్స్ ఇస్తాము. 100 శాతం శాచ్యురేట్ చేయడానికి తప్పని సరిగా ఏర్పాటు చేస్తామని , దీని ద్వారా బిసి విద్యార్థులకు 100 శాతం మేళ్లు చేయాలని మేము నిర్ణయించుకున్నాము. కాబట్టి వచ్చే రెండు సంవత్సరాలలో తప్పనిసరిగా శాచ్యురేట్ చేస్తామని తెలియజేస్తున్నాము.

MR. SPEAKER : The rest of the questions are deemed to have been answered. (అనుబంధము -1)Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.28 a.m. for a tea break.)

(**The House Reassembled at 11.44 a.m. with Hon'ble Speaker in the Chair)**

SRI AKBARUDDIN OWAISI : You have promised yesterday that you will give Zero hour.

MR. SPEAKER : I do understand but, you know how things are going on today. We will start from tomorrow. Make sure that you end the question hour at certain time.

## ప్రభుత్వ బిల్లులు

## 2006, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగులపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతముల లోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి మరియు స్థానిక ప్రాంతముల లోనికి సరుకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టములను సివరించు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : Now, we will take up Government Bills.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, the Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006."

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, the Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Amending Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : I request the Minister for Commercial Taxes to move the motion for leave to introduce the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006".

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Development (Amendment) Bill, 2006.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2006, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : I request the Minister for Commercial Taxes to move the motion for leave to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006.

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2006.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2006, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధముచేయు) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : I request the Minister for Finance and Legislative Affairs to move the motion for leave to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006.

SRI K.ROSAIAH : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006.

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2006, శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : I request the Minister for Higher Education to move the motion for leave to introduce Sri Venkateswara Vedic University Bill, 2006.

SRI PINNAMANENI VENKATESWARA RAO : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce Sri Venkateswara Vedic University Bill, 2006.

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to introduce Sri Venkateswara Vedic University Bill, 2006.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ఉ.11.50

**సభా కార్యక్రమము**

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, డ్రౌట్ సబ్జక్ట్‌ను డిస్కషన్‌కు తీసుకుంటే బాగుంటుంది. రెండూ నేచురల్ కెలామిటీకి సంబంధించిన అంశాలే కాబట్టి మినిస్టర్‌గారిని అప్పుడు అడగవచ్చును.

మిస్టర్ స్పీకర్: మీ క్లారిఫికేషన్స్ అయిపోయాయి. I cannot deny others.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మరలా వేళ అయిపోతుంది. హౌస్‌ను ఎప్పటివరకు నడిపిస్తారు? ప్రతి పక్షాల వారందరం అనుకున్నాము. ముందు డ్రౌట్ తీసుకుందాము, తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

MR. SPEAKER: We will immediately begin discussion on drought also. I am not disputing that. మూడు, నాలుగు నిమిషాల్లో క్లారిఫికేషన్స్ పూర్తిచేద్దాము.

SRI P. KESAV: Mood of the House కూడా మీరు పరిగణనలోకి తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: రెండు, మూడు నిమిషాల్లో పూర్తిచేద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వరదలపైన ఒక్క రోజులో అయిపోతుందని అనుకున్నాము. ఆల్ పార్టీస్ సజెషన్ ఏమంటే ముందు కరువుపై మాట్లాడమనండి. క్లారిఫికేషన్స్ తరువాత రెండింటికీ కలిపి సమాధానం చెబితే రెండూ కంప్లీట్ అవుతాయి. లేకపోతే ఈరోజు కూడా పోతుంది. మేము చెప్పినట్లు చేస్తే టైమ్ సేవ్ అవుతుంది. దయచేసి అర్ధంచేసుకోవాలి. ఈ అసెంబ్లీలో మేము చూస్తున్నాము, కావాలని సమస్యలు చర్చకు రాకుండా అడ్డంపడుతున్నారు. ప్రతిరోజు పోస్ట్‌పోన్ చేసుకుని వెళ్లిపోతున్నారు. నిన్న మరొక 5 నిమిషాలు ఇచ్చి ఉంటే అయిపోయేది. నిన్న కూడా మేము రిక్వెస్ట్ చేశాము. మంత్రులందరూ గంటలకొద్దీ మాట్లాడారు. రెండింటికీ కలిపి క్లారిఫికేషన్స్ ఒకేసారి ఇవ్వమనండి. ఇప్పుడు కరువు గురించి మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్: నిన్న ఏమి జరిగిందంటే 5 నిమిషాల క్లారిఫికేషన్ తరువాత క్లోజ్ చేస్తామని చెప్పాను. మిగిలిన పార్టీలవారు క్లారిఫికేషన్స్ అడిగారు. అందుకనే సభను వాయిదా వేయటం జరిగింది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): మినిస్టర్‌గారు, ఛీఫ్ మినిస్టర్‌గారు మాట్లాడిన తరువాత ఇంకా అవసరంలేదు. అయితే మా మెంబర్ ఒకరు మాట్లాడతారు. ఆ తరువాత సబ్జక్ట్ క్లోజ్ చేయండి . ఆ తరువాత మాట్లాడదాము.

## లఘు చర్చ

## రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు – సహాయ, పునరావాస చర్యల గురించి

**(కొనసాగింపు)**

శ్రీ జలగం వెంకట్రావు (సత్తుపల్లి): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో జరిగిన వరద నష్టంగురించి వివరించటం జరిగింది. నిన్న కూడా మాట్లాడటం జరిగింది. మినిస్టర్‌గారు కూడా మాట్లాడటం జరిగింది

MR. SPEAKER: Now, we are on clarifications. స్పెసిఫిక్‌గా మీ జిల్లానుండిగాని, మీ ప్రాంతంనుండిగాని ఏదైనా ఉంటే చెప్పండి.

శ్రీ జలగం వెంకట్రావు: ముఖ్యమైన విషయం ఏమంటే సి.డబ్ల్యు.సి. వార్నింగ్ సిస్టమ్‌పైననే మనం రిలై అయి ఉన్నాము. గాజింగ్ సిస్టమ్ సరిగా పనిచేయకపోతే దానివలన కొన్ని ప్రాంతాలలో అపారమైన నష్టం జరుగుతుంది. అందుకోసం ప్రభుత్వం తరపున మా ప్రాంతంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పరిధిలో గాజింగ్ సిస్టమ్‌గాని, అఫిషియల్ వార్నింగ్ సిస్టమ్‌నుగాని పెట్టాలి. ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్నింగ్ చేయటానికై ఎటువంటి సిస్టమ్ పెడుతున్నారు? Monitoring Stationsను ఈ ప్రాంతాలలో ఎక్కువగా పెట్టాలి. దానికోసం ఎటువంటి చర్యలు తీసుకుంటారు? అధ్యక్షా, 12 నుండి 14 లాంచీలు భద్రాచలంలో ఉంటాయి. వాటిని అవసరమైనప్పుడు సహాయక చర్యలకు ఉపయోగిస్తున్నారు. అయితే అక్కడ అదనంగా ఇంకా పడవలు కావాలి. పడవలు అప్పటికప్పుడు కావాలంటే రావు. అందువలననే ప్రభుత్వం తరపున పడవలు కొని అక్కడపెట్టి ఎమర్జెనీ టైమ్‌లో సహాయక చర్యలకొరకు ఉపయోగించాలి. బి.ఎస్.ఎన్.ఎల్. కవరేజ్ ఎక్కడెక్కడ అయితే ఉన్నదో అక్కడ వరద పరిస్థితి వెంటవెంటనే తెలియచేసి కొంతవరకు ఇబ్బందులను తగ్గించుకోగలిగారు. కవరేజ్ లేనిచోట్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. కవరేజ్ ఎక్కడెక్కడ లేదో అక్కడ బి.ఎస్.ఎన్.ఎల్.ద్వారాగాని లేక ప్రైవేట్ ఆపరేటర్స్‌ద్వారాగాని ఆయా ప్రాంతాలలో టెలికమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ కవరేజ్ ఉండేట్లు చూడాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఆయిల్ పామ్ కల్టివేషన్ కొన్ని మండలాల్లో ఉన్నది. బనానా, ఆయిల్ పామ్‌లు బాగా డ్యామేజ్ అయి నాశనం అయిపోవటం జరిగింది. అటువంటివారికి ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం అందించబోతున్నారు? మా ప్రాంతంలో అరటిపండ్లు, వాటర్ మెలన్ పండిస్తున్నవారు రైతులు ఉన్నారు. ముఖ్యంగా రంజాన్ సీజన్ కోసం పండిస్తారు. దాదాపు 2,000 ఎకరాల్లో రైతులు నష్టపోయారు. ఈ టైమ్‌లో రైస్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయటానికి లేబర్ కూడా ఎవైలబుల్‌గా లేరు. వారంతా distressలో ఉన్నారు. వారివారి ఇళ్లను సరిచేసుకునే పనిలో వారు ఉన్నారు. రైస్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరమయ్యే ఎక్విప్‌మెంట్‌కు ప్రభుత్వం తరపున సబ్సిడి ఇచ్చే ప్రణాళిక ఏమైనా ఉన్నదా? వీటన్నింటిపైన డీటెయిల్స్ ఇవ్వాలి. మలేరియాను నివారించటానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకున్నది. ఈ ప్రాంతాలలో మెడికేటెడ్ మస్కిటో నెట్స్‌ను సప్లై చేయబోతున్నారా? మలేరియావంటి ఎపిడమిక్స్ రాకుండా, మరలా ప్రాణ నష్టం సంభవించకుండా మెడికేటెడ్ మస్కిటో నెట్స్ సప్లై చేస్తారా? గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు కూడా వరదల్లో కొట్టుకుపోయాయి. పశుసంపద కోల్పోయినవారికి ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం అందచేయబోతున్నారు? వీరిది చాలా ఇబ్బందికరమైన సమస్య. వీరు ఎన్యూమరేషన్‌లో

కూడా ఏవిధంగానూ ప్రూవ్ చేసుకోలేరు. దానిగురించి కూడా వివరించాలి. పోలవరంతోపాటు రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకం అనగా దుమ్ముగూడెం, 2 లక్షల ఎకరాలకు రుద్రమకోటవద్ద ఉద్దేశించబడిన ఇందిరాసాగర్ ప్రాజెక్టులు త్వరగా పూర్తిచేయటంవలన వరదనీటిని అవసరమైన ఇతర ప్రాంతాలకు తరలించటమేగాక వరద తీవ్రత తగ్గించటానికి కూడా అవకాశం ఉంటుంది. దయచేసి వీటిని త్వరగా పూర్తిచేయాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

మ.12.00

SRI AKBARUDDIN OWAISI: Sir, I just need some few clarifications on the floods. Firstly, the Hon'ble Chief Minister is not here. I wanted to have clarification from him. The Revenue Minister is here and I think he will give me clarifications.

I want to seek clarification on the exact quantum of financial assistance sought from the Central Government towards relief and permanent and temporary restoration works in the flood affected areas of the State. The question arises because the Government has circulated different figures in the Note on Cyclonic Rain, Flood and Relief Operations in August, 2006 tabled in the Assembly by the Revenue Minister, Mr. D. Prasada Rao and the Memo submitted to the Central Team during the rap-up discussions with the Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy on conclusion of the team's visit to the affected areas. Why I am saying this is that the Note circulated to us says that the total assistance of Rs. 1435.19 crores is required from the Central Government while the Memo submitted to the Central Team puts the figure at Rs. 3316 crores. Moreover, the top Government officials do not seem to know the basic arithmetics. They committed glaring mistakes in adding all the department-wise requirements as Central funds while calculating the total quantum. I have the break-up and I think this is wrong. I calculated 16 times. For instance the total quantum of Central assistance sought as per the Memorandum to the Central Team should be Rs. 4496.91 crores as per the details provided by a Press Note from the Chief Minister's Office and not Rs. 3316 crores. Rs. 1,000 crores of difference in calculations? Is this the way we represent to the Central Government? In the interim Memorandum submitted to the Prime Minister, Dr. P. Manmohan Singh a similar mistake was committed. The Memorandum mentioned a figure of Rs. 1014.70 crores as the financial assistance required while the total quantum should be Rs. 1132.15 crores because the amount of Rs. 1118.63 crores required for Municipal Administration was shown as Rs. 1118.63 lakhs in the interim Memorandum. These are the grave mistakes which have been committed. This also shows the seriousness of the Government. Otherwise, the issue on which I want to seek clarification is the quantum of Central assistance received by the State after the cyclonic storms and floods which hit Andhra Pradesh in the month of September last year. Last year there was devastation also. The death toll in the floods in September last year was 107 besides damage of crop and basic infrastructure and 1.4 lakh houses were damaged. At that time the Congress President Sonia Gandhi and the Prime Minister, Dr. P. Manmohan Singh also visited the flood affected areas. Then the State Government has submitted a final Memorandum to the Central Team that visited after the floods last year and the Central Team estimated the total loss because of cyclone and floods was of Rs. 2698 crores. The total assistance sought from the Central Government was Rs. 2470 crores.

MR. SPEAKER: Please conclude.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am concluding. These are very technical figures and they need to be attended including Rs. 506 crores for immediate relief and Rs. 1965 crores for permanent restoration and damaged infrastructure. Besides, the State Government had sought 12.74 lakh M.T of Rice from the Central Government for

wage employment in the flood affected areas where Smt. Sonia Gandhi had visited. I would like to know will the Chief Minister clarify on the quantum of financial assistance sanctioned as well as allotment of free Rice by the Central Government after September, 2005. In December, 2005 the technical committee in its report - if I am wrong I may be corrected - pointed out that the river bunds of Godavari were weak at 30 points and recommended for immediate allocation of Rs. 139 crores for strengthening the bunds at those places. The file was submitted to the Government. But the Government did not act on the report and its recommendations. Will the Hon'ble Chief Minister or the Hon'ble Minister for Revenue clarify on this?

The Hon'ble Chief Minister was stating that no epidemic has broke out. I think that according to the Paper cuttings and the electronic media at least ten deaths were reported in the flood affected areas of East Godavari, West Godavari and Khammam districts due to epidemics. However, the families of the flood victims are not entertained for ex-gratia. Will the Minister say that the epidemic affected people would be given ex-gratia. In the Note on Flood Operations the Government has mentioned that Rs. 3000 crores were required for modernization of Godavari Delta. What happened about that? Nothing is mentioned about modernization in the Note. I need clarification in this regard.

Sir, I have raised serious points and I hope they will give clarifications.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేనడిగే క్లారిఫికేషన్స్ ప్రత్యేకంగా మంత్రి గారు సర్క్యులేట్ చేసిన నోట్‌కు సంబంధించి వున్న యాంబిగ్విటీ గురించి. అందులోని అనెగ్జర్ వన్‌లో మెదక్ జిల్లాలో టోటల్ వర్షపాతం 2,3,4,5వ తేదీలలో వచ్చింది 169.7 మిల్లీమీటర్లు. అదే తెలంగాణాలోని వరంగల్‌కు వచ్చేసరికి 283 మిల్లీ మీటర్లుంది. అనెగ్జర్ త్రీలో మెదక్ జిల్లాలో houses damaged fully క్రింద చూస్తే 11,994 ఫ్యామిలీస్ అఫెక్ట్ అయినట్లు చూపించారు. పార్ట్లీ అఫెక్టెడ్ క్రింద 6562 చూపించారు. వరంగల్ జిల్లాకు సంబంధించి అఫెక్టెడ్ ఫ్యామిలీస్ క్రింద జీరో వుంది. దాని తరువాత ఫుల్లీ ఫ్యామిలీస్ అఫెక్టెడ్ దగ్గరకు వచ్చేసరికి 1311 వుంది. ఇక్కడ వారిచ్చిన లెక్కల ప్రకారం చూస్తే 169.7 మిల్లీమీటర్లు మెదక్‌లో పడితే వరంగల్‌లో 284.7 మిల్లీమీటర్లు పడింది. అంటే అక్కడ తక్కువ వరదలు వచ్చాయి. ఇక్కడ ఎక్కువ వరదలు వచ్చాయని చూపించారు. అంటే తక్కువ వర్షపాతం వున్నచోట ఎక్కువ ఇళ్లు కూలిపోయాయి. ఎక్కువ వర్షపాతం వున్న చోట తక్కువ ఇళ్లు కూలిపోయాయి. అంటే ఇది అధికారులు పొరపాటునఅసెస్ చేశారా లేకపోతే నా వైపు నుంచి తప్పుగా అర్థం చేసుకున్నానా? అంటే మీ అధికారులిచ్చిన రిపోర్టులు అస్తవ్యస్తంగా వున్నాయి. ఇక ఈ వరదల కారణంగా రాష్ట్రంలోని ఎన్ని జిల్లాలోని ఎన్ని ఎకరాలలో ఇసుకమేటలు వేసింది? దాని వల్ల రైతులకు కలిగిన నష్టం ఎంత అనే విషయాల గురించి, దానిపై ఏమి చర్యలు తీసుకున్నారన్న దాని గురించి వివరాలు లేకపోతే ఎట్లా? దీనిపై ప్రభుత్వం వైఫల్యం వుందని నేను చెప్పదలచుకోలేదు. ఇందులో ప్రభుత్వం ఓడిపోయిందా లేక సక్సెస్ అయిందా అనే విషయాల గురించి నేను మాట్లాడడం లేదు. "ఇల్లు తీరు చూస్తే ఇల్లాలి పని తీరు తెలుస్తుంది" అన్నది సామెత. సందట్లో సడేమియాలాగా అధికారులు వరదలు, తుఫానులు వచ్చినప్పుడు అంతో ఇంతో జిల్లాకు రాబట్టుకోవడం జరుగుతుంది. అట్లాంటిదేమైనా ఉందా అన్నదే నా అనుమానం. ఇక ధవళేశ్వరంకు సంబంధించి మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు లేదంటున్నారు. నేను ప్రాక్టికల్‌గా చూశాను.

మా జిల్లాలో మూసీ ప్రాజెక్టుకు బాగా నీళ్లు వచ్చినప్పుడు ఆ నీళ్లను సముద్రంలోకి వదలడానికి గేట్లు వున్నా వాటిని సకాలంలో ఎత్తక డిలే చేయడం వల్లకూడా గట్లు తెగిపోయి అన్నీ మునిగిపోయాయి. నేను అసలు గేట్లు ఎత్తలేదని అనడం లేదు. డిలే చేయడం వల్ల కూడా నీళ్లు నదిలోకి పోయి కరకట్టలు తెగిపోయయన్నది నా వాదన. ఎందుకంటే మీ ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో తగిన సంఖ్యలో స్టాఫ్ పని చేస్తున్నారా లేదా అన్నది

అనుమానమే. కాబట్టి  మీరు నీటికి సంబంధించిన పూర్తి వివరాలు తీయిస్తే దానిలో ప్రభుత్వ వైఫల్యంవుందా, అధికార యంత్రాంగం వైఫల్యం వుందా? వుంటే  ఎంతమేరకు వుందో తెలుస్తుంది కదా? ఎందుకంటే గుజరాత్ రాష్ట్రంలో ఇలాంటి విషయాలపై ఒక విచారణ కమిటీని వేశారు. కాబట్టి మీరు కూడా అలాంటి విచారణ కమిటీని వేయాలి. ఇక వరదలకు సంబంధించి ప్రధాన మంత్రిగారు వచ్చారు. మేడమ్ గాంధీ గారు వచ్చారు. దీనిని జాతీయ విపత్తుగా ట్రీట్ చేయవలసిన అవసరముంది. అందువల్ల దీనిని జాతీయ విపత్తుగా ప్రకటింపచేయడానికి ఆల్ పార్టీ డెలిగేషన్ ఒకటి వెళ్లి రెప్రజెంట్ చేయాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

మ12.10

సార్, ఇకపోతే  వ్యవసాయానికి సంబంధించిన అప్పులు .   తమరు కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారే .   రైతు సర్వం కోల్పోయాడు సార్ ఈ వరదల్లో .   రైతు దగ్గర ఏమీ లేదు.   రుణాలు రీషెడ్యూల్ చేస్తామంటున్నారు, అది ఎవరికి కావాలి సార్?   పాత అప్పులు మాఫీ చేసి కొత్త అప్పులు ఇప్పించండి.  జాతీయ విపత్తు కదా ఇది, దీనికోసం ప్రభుత్వం సిద్ధంగా వుందా లేదా?  ఎక్స్‌గ్రేషియా రూ.  2.5 లక్షలకు పెంచారు.  కాని అఫెక్టెడ్ ఫ్యామిలీస్‌కు సంబంధించి ఇంజూర్డ్, మిగిలిన అఫెక్టెడ్ పీపుల్‌కు  ఎక్స్‌గ్రేషియా పెంచవలసిన అవసరం వుంది.   మొత్తానికి మొత్తంగా ఈ వైఫల్యాలన్నింటినీ  ఒకసారి సమీక్షించుకోవడానికి ప్రభుత్వం సిద్ధం కావాలి.   మా ప్రాణాలు తెగించి పని చేశామంటున్నారు, ఎవరి కోసం చేస్తారు?   ఈరోజు సోల్జర్స్ బోర్డర్స్ దగ్గర మన దేశం కోసం  తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్నారు.   ఈదేశంలో ప్రతి పౌరుడు దేశం కోసం ప్రాణాలకు తెగించి పని చేయవలసిన అవసరం వుంది.   ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించి సమీక్ష జరగాలి.  ప్రభుత్వ యంత్రాంగం ఎక్కడ తప్పు చేసింది,  మంత్రులు, ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఎక్కడ వైఫల్యం చెందాయనే విషయాలు తేలాల్సిన అవసరం వుందని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్ :  అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాకు సంబంధించిన విషయం .  ఎనిమిది రోజుల్లో రిపోర్టు అందాలని ఖచ్చితంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.   ఆదిలాబాదు జిల్లాలో అగ్రికల్చర్ ఆఫీసర్స్ , పంచాయతీ సెక్రటరీస్ 50 శాతం కంటె తక్కువగా వున్నారు.   ప్రభుత్వానికి నివేదికలు పంపించాలి, 8 రోజుల్లో రిపోర్టులు పంపాలని క్రింది అధికారులను ఆదేశించారు.   చాలా మంది ఆఫీసర్లు లేరు .  కావున టైమ్ లిమిట్ పెట్టకుండా  మొత్తం సర్వే అయ్యేలా చూడాలి.     సోయాబీన్ ఐదు రోజులు వరుసగా నీటిలో ఉండడం వల్ల, సోయాబీన్ క ర్రలన్నీ నీటిలో మునిగిపోవడం వల్ల పూసిన పూత మొత్తం రాలిపోయింది.   నీళ్లు తగ్గిన తర్వాత సోయాబీన్ చెట్లు మాత్రం పచ్చగా కనబడుతున్నాయి.   సోయాబీన్ రెండోసారి పూత పూయదు కాబట్టి ఆ పంటను వేసిన రైతులను కూడా ఆదుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, చాలా ముందే మాజిల్లాలో కాటన్ వేశారు.   కాటన్ మొక్కలు పెరిగాయి, అయితే సుడిగాలులు ఐదు నిముషాలు అటు నుంచి, మరో ఐదు నిముషాలు ఇటునుంచి బలంగా వీయడం వల్ల మొత్తం కర్రలన్నీ  భూమి మీద వాలి నానిపోయాయి . కాని చూడడానికి మాత్రం పచ్చగా కనిపిస్తున్నాయి. చాలా పెద్ద ఎత్తున కాటన్ రైతులు నష్టపోయారు, అది కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

మా జిల్లాలో 75 శాతం పట్టాలు లేని రైతులున్నారు. యాభై సంవత్సరాల నుంచి ఆ భూమిని కాస్తు చేసుకుంటున్నా వాటికి సంబంధించి రైతులకు పట్టాలు లేవు. పట్టాలు లేకుండా నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించడానికి పరిగణలోకి తీసుకోవడం లేదు. నష్టపోయిన పట్టాలు లేని రైతులను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను. పెనుగంగ, గోదావరి నదుల మూలంగా రెండు గజాల వరకు ఇసుక, మట్టి మేట వేసి భూములన్నీ ప్లెయిన్‌గా అయ్యాయి. ఎన్ని సంవత్సరాలైనా రైతు వాటిని కాస్తు చేసుకోవడానికి యోగ్యంగా లేని పరిస్థితి నెలకొని వుంది. అందుకే ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను, దయతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వీటన్నింటినీ క్లీన్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : అధ్యక్షా, తమరి ద్వారా ఈ ప్రశ్నలను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వర్షాలకు పుట్టినిల్లు ఈ అడవులు . సాధారణంగా అడవుల్లో వర్షాలు ఎక్కువే పడతాయి. మొన్న వచ్చిన తుఫాను కారణంగా భారీగా చెట్లు, రాళ్లు కొట్టుకుని వచ్చి పెద్ద కాల్వలు ఏర్పడ్డాయి. సాధారణంగా ఈ వర్షాలు, వరదల్లో కొట్టుకుని పోయిన మనిషి డెడ్ బాడీ ట్రేసవుట్ అయితేనే నష్టపరిహారం ఇస్తున్నారు, లేకుంటే ఇవ్వడం లేదు. ఎతైన కొండల నుంచి నీరు వేగంగా రావడం వల్ల మనుషుల, పశువుల మృత దేహాలు కొన్ని దొరకడం లేదు. ఆవిధంగా దొరకని మృత దేహాలకు సంబంధించి గత ప్రభుత్వంలో కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. కాని అటువంటి వాటికి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ పెద్ద కాల్వలు రావడం వల్ల మారుమూల ప్రాంతాలలో కమ్యూనికేషన్ కట్ అయిపోయింది. అధికారులు లోపలికి వెళ్లి అక్కడ ఏమి జరిగిందో తెలుసుకోవడానికి అవకాశం లేదు. జిల్లా అధికారులు మాత్రం మండల అధికారులను వెంటనే వెళ్లి సర్వే చేసి రిపోర్టు ఇవ్వమంటున్నారు. మండలాధికార్ల తప్పేమి లేదు అందులో . ఎందుకంటే అక్కడికి వెళ్లే అవకాశం లేదు. ఇప్పుడు కొంచె తెరపిచ్చింది కాబట్టి లోపలికి పంపించి సర్వే చేయించి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

మాకు కూడా అగ్రికల్చర్ ఆఫీసర్స్ లేరు. వేరే ప్రాంతాల వారిని డెప్యుటేషన్ మీద ఇక్కడ వేయించి సర్వే చేయించి నష్టపరిహారం చెల్లించాలని మనవి చేస్తున్నాను. మా నియోజకవర్గంలో గల తాండవ రిజర్వాయర్ గేట్లు ఎత్తేశారు. దాని క్రింద సమ్మచింత అనే గ్రామం ఉంది. అక్కడ వున్న ఎస్‌సి స్ట్రీట్ అంతా రేపు, మాపో పోయే ప్రమాదం వుంది. గత ప్రభుత్వం వాళ్లు వేరే చోట భూమి పట్టాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వాళ్లు వారందరికీ ఐఏవై క్రింద ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. అరకు మండలంలోని కోడిపుంజుల వలస అనే గ్రామం కొట్టుకుని పోయినపుడు సిఎం గారు అక్కడికి వచ్చారు. మా పార్టీ సెక్రటరీగారు కూడా వచ్చి మా పార్టీ తరపున అంతో ఇంతో సహాయం చేస్తామని చెప్పారు. మొన్న 19 వ తారీఖున నేను, మా జిల్లా సెక్రటరీ అక్కడికి వెళ్లి ఉడుతా భక్తి గా కొంత సహాయం చేసి వచ్చాం . ఇంకొక విషయం ఏమంటే దెబ్బలు, గాయాలపాలైన వారు కెజిహెచ్ లో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్లడ్ ఎక్కించుకోమని చెబుతున్నారని అంటున్నారు, ఆ వైద్య సేవలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోమని మీ ద్వారా మినిష్టర్‌గారికి మనవి చేస్తున్నాను.
మ12.20

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, జలగం వెంకట్రావుగారు ఖమ్మం ప్రాంతంలో చాలా పెద్ద ఎత్తున ఈ రిలీఫ్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. నేను వెళ్లినపుడు కూడా రెండు రోజులు ఆ కార్యక్రమాలకు సంబంధించి నాతో కలిసి తిరిగారు. వారు చెప్పినటువంటి ఈక్విప్‌మెంటు చాలా అవసరమని మేము కూడా

భావిస్తున్నాం . ఇప్పటివరకు సెంట్రల్ వాటర్ కమిషన్ పెట్టుకున్నటువంటి కమ్యూనికేషన్ సిస్టం మీదే మనం ఆధారపడుతున్నాం, దేశ వ్యాప్తంగా ఇదేవిధంగా నడుస్తోంది. ప్రత్యేకంగా స్టేట్ వాళ్లే డిజాస్టర్ మేనేజ్‌మెంటు ను పెట్టుకోవాలనే సూచన వుంది. దాన్ని పరిశీలిస్తాం , దాని వల్ల ఏమేరకు రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వుంటుందో పరిశీలించాలి. వారు చేసిన సూచనలు చాలా వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుంటాం . తప్పకుండా ఈ సభలో లేవనెత్తిన టెక్నికల్ యాస్పెక్ట్స్‌ను టెక్నికల్ పీపుల్‌కు రెఫర్ చేస్తాం . డిజాస్టర్ మేనేజ్‌మెంటులో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను పెంచుకోమన్నారు. మారుమూల గ్రామాలకు బిఎస్ఎన్ఎల్ ద్వారా నెట్‌వర్క్ బిల్డప్ చేయాలని చెప్పారు. వాటి గురించి కలెక్టర్స్ ద్వారా స్టడీ చేయడం జరుగుతుంది. ఇప్పుడు అందుబాటులో వున్న సెల్స్‌తోబాటు శాటిలైట్ ఫోన్స్ కూడా తెచ్చాం . అయితే అవి కలెక్టర్ వరకే పరిమితం అయ్యాయి. వాటిని విస్తరించడానికి అవకాశాలను స్టడీ చేస్తాం . ఈ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ అవసరమని మేము కూడా భావిస్తున్నాం . వారు ఇచ్చిన సలహాలను తగిన సందర్భంలో సీరియస్‌గా పరిశీలన చేస్తాం . అక్బరుద్దీన్ మాట్లాడుతూ, క్లారిటీ లేదని, ఫిగర్స్ విషయంలో కన్‌ఫ్యూజన్ వుందన్నారు. నిజమే, ఇప్పటికి కూడా కొన్ని గ్రామాలలో నీరు వుంది, మొన్న చీఫ్ మినిష్టర్‌గారు కూడా చెప్పారు, అటువంటపుడు స్పష్టమైన అంచనాకు రావడం కష్టం . కాని సెంట్రల్ టీము విజిట్ చేసినపుడు గాని, ఇతర సీనియర్ అధికార్లు చేయించిన సర్వే మేరకు చాలా క్లియర్‌గా ఒక అభిప్రాయానికి వచ్చి రూ. 3501.37 పైసలు ఇవ్వడం జరిగింది. అందులో పెద్ద కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. రెండు, మూడు సందర్భాలలో ఫిగర్స్ మారిన మాట వాస్తవం . వరద ఇంకా కొనసాగుతున్నపుడు ఒక ముగింపుకు రాలేము. ఫైనల్ రిపోర్టు వస్తే గాని తెలియదు. ఇంకా పెరిగే అవకాశం వుందంటున్నారు. ఇళ్లకు సంబంధించి రూ. 2 లక్షలు సరిపోతాయని అనుకున్నాం . నేడు చూస్తే, ప్రతి జిల్లా కలెక్టర్ ఆ ఇళ్ల సంఖ్యను పెంచుతూ వస్తున్నారు. అందుచేత నాలుగు లక్షల ఇళ్లు కావాలని అడిగాం . ఇందులో పెద్ద కన్‌ఫ్యూజన్ లేదు, దీన్ని వివాదం చేయవలసిన అవసరం లేదు.

గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఢిల్లీకి వెళదామన్నారు. సెంట్రల్ టీము విజిట్ చేసింది, ప్రధానమంత్రిగారు వచ్చారు, వారు రూ. 200 కోట్లు ఇచ్చారు. ఎన్‌సిసిఎఫ్ క్రింద కూడా మరో రూ. 200 కోట్లు ఇచ్చారు. వారి స్పందనేమిటో తెలిసిన తర్వాత, అవసరమని భావిస్తే ఢిల్లీ వరకు వెళ్లి ఫైట్ చేయవలసి వస్తే తప్పనిసరిగా ఈ ప్రభుత్వం మీ సహకారం కూడా తీసుకుంటుంది. వారిని కలిసి మన అభిప్రాయం చెప్పడానికి ప్రయత్నం చేద్దాం . ఢిల్లీకి వెళ్లాలని ఇప్పుడు నిర్ణయించవలసిన అవసరం లేదని మేము భావిస్తున్నాం . గోవిందనాయక్‌గారు మాట్లాడుతూ, ఇసుక, మట్టి మేట వేసిన విషయం చెప్పారు. మొన్న రిప్లై లో కూడా చెప్పాను, అర్హత వున్న వాళ్లందరినీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గుర్తించి, ఇతోధికంగా ఆ కార్యక్రమం క్రింద కవర్ చేసే కార్యక్రమం చేస్తాం . పంటలు సర్వే చేసినపుడు కొన్ని ప్రాంతాలను విడిచి పెట్టారని చెప్పారు. ఆ ప్రాంతంలో మిస్ అయినవి వుంటే సర్వే చేయమని కలెక్టర్‌కు మళ్లీ ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. సిపిఐ లీడర్ దేముడుగారు ఐడెంటిఫై కానటువంటి మృత దేహాలకు సంబంధించి నష్టపరిహారం చెల్లింపులో ఏవిధమైన పద్ధతిని పాటిస్తున్నారని అడిగారు. నేను మొన్న కూడా చెప్పాను, ఇలాంటి మృత దేహాలు ఐడెంటిఫై కానపుడు ఏడు సంవత్సరాల వరకు చట్టంలో నిర్ధారించడానికి అవకాశం వుంది. ఇలాంటి సందర్భాలలో కలెక్టర్లను ఆదేశించడం జరుగుతుంది. ఒక ప్రత్యేకమైన పద్ధతుల్లో వారికి కూడా సహాయం అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పశువులకు సంబంధించి సిఆర్ఎఫ్ నార్మ్స్ ప్రకారం మన దగ్గర వున్నది – ఆవులకు రూ. 6090, గొర్రెలకు రూ. 570, కోళ్లకు రూ. 42, పందులకు రూ. 280 ల చొప్పున నష్టపరిహారం వుంది. మార్గదర్శకాలలో సూచించిన విధంగా చనిపోయిన పశువులన్నింటికీ పరిహారాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తాం, అందరికి అందచేయడం జరుగుతుందని మనవి

చేస్తున్నాను. ఇతర విషయాల గురించి నేను గాని, ముఖ్యమంత్రిగారు గాని, నా సహచర మంత్రులు గాని మాట్లాడినపుడు చెప్పడం జరిగింది. ఇంతటితో దీన్ని ఆపుజేసి కరవు మీద చర్చ చేద్దాం . ఇంకా ఏవైనా విషయాలుంటే కరవుపై జరిగే చర్చలో స్పెసిఫిక్‌గా ప్రస్తావిస్తే వాటికి కూడా వాటికి కూడా రిప్లై ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Flood discussion is closed now. Let me set the record straight. From the Government side that is the final reply. The issue of floods is closed now. If you want to express any protest you are welcome to do so. Apart from that, no more clarifications. It cannot go on like this. If you have anything to protest, you can express your protest. ఇంకేమీ క్లారిఫికేషన్స్ వుండవు . దీన్ని ముగిస్తున్నాం, దీని తర్వాత కరవు మీద చర్చ టేకప్ చేద్దాం .

SRI AKBARUDDIN OWAISI: Sir, Government has not clarified the points raised.

MR.SPEAKER: Whatever it is, all of you have made valuable suggestions. From the Government side, the reply came. Now I have to close the issue. Please resume your seat. No more on this.

SRI AKBARUDDIN OWAISI: Because we are giving representation to the Central Government...

MR.SPEAKER: If at all there is a need you will represent. No more on this. Now the matter is closed.

SRI AKBARUDDIN OWAISI: I don't want mike Sir. A representation was given....

MR.SPEAKER: You are talking of the figures that calculations and figures are wrong. Minister will check it up. కరవుపై చర్చ ప్రారంభిద్దాం . ఈ మేటర్ క్లోజ్ అయింది. If you want to protest, you may do it. I leave it to you. But ultimately I am forced to tell you. that we are taking up drought. If you want to protest, you may do so. The issue is closed. No more discussion. Protest has to be brief. Whatever you have to express, you have expressed from both the sides. Now you have to be brief.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మేము మొదటి నుంచీ కూడా చెబుతున్నాం ఈ హౌస్‌లో , గవర్నమెంటు సరిగా ప్రిపేర్ కాలేదని చాలా స్పష్టంగా చెప్పాం . ఓవైసీగారు ఒక క్వశ్చన్ అడిగారు, దానికి కూడా నిర్దిష్టమైన సమాధానం చెప్పలేకపోయారు. మీ ఇంజినీర్లు, సిఇ వాళ్లంతా కూడా 30, 32 ప్రాంతాలలో బండ్స్ చాలా బలహీనంగా వున్నాయి, వీటిని రిపేర్ చేయడానికి సుమారు రూ. 139 కోట్లు ఖర్చు అవుతుందని , వీటిని వెంటనే రిపేరు చేయించాలని రిపోర్టు పంపించిన మాట వాస్తవమా కాదా? మేము అడిగిన దాన్ని అవాయిడ్ చేస్తున్నారు. మేము మొదటి నుంచీ చెబుతున్నాం, ప్రభుత్వం అప్రమత్తంగా లేదు. అని విషయాలలో ఫెయిల్ అయ్యారు. గవర్నమెంటుకు సిఇ రికమెండ్ చేసినా పట్టించుకోలేదు. దాని వల్ల బండ్స్ అన్నీ తెగిపోవడం జరిగింది. ఏదైతే పెట్రోలింగ్ పెట్టాలో అది కూడా పెట్టలేకపోయారు. ప్రిపరేటరీ వర్క్ కూడా చేయలేకపోయారు. అక్కడ బండ్స్ బ్రీచ్ అయినపుడు గవర్నమెంటు తరపున కలెక్టర్ వున్నారు.

ఐదు నిముషాలలో వాషవుట్ అవుతున్నాయి కాబట్టే ఊర్లో నుంచి ప్రజలను పంపించామని చెప్పారు. ఏమైనా ప్రిపరేటరీ వర్క్ చేశారా అని అడుగుతున్నాను. శ్యాండ్ బ్యాగ్స్ పెట్టుకోలేదు, ఏమీ ప్రిపరేటరీ వర్క్ చేయకుండా ఆయన అక్కడికి వెళ్లారే తప్ప ఏమీ చేయలేదు. వీళ్లు ఎంతో క్యాజువల్‌గా వున్నారనడానికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను , నేను ఈ ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేస్తున్నాను. తెలంగాణాలో బాగా దెబ్బతిన్నది ఖమ్మం, దాని తర్వాత ఆదిలాబాదు . ఆదిలాబాదులో 26 ఇళ్లు పూర్తిగా డ్యామేజీ అయ్యాయని, 209 పార్షియల్‌గా డ్యామేజీ అయ్యాయని వీళ్లు అంటున్నారు. ఎంత హారిబుల్‌గా వుందండీ ఈ సమాధానం? ఎవరిని మోసం చేస్తారండీ మీరు? కనీసం మీరు సీరియస్‌గా ఉన్నారా? ఒక ఊరిలో నేను చూశాను, వంద ఇళ్లు పోయాయి.

MR.SPEAKER: Chandrababu Naidu Garu, it cannot go on like this. There are various norms to protest. You have to respect the House. This is not proper. ఇంతకు ముందు మీరు క్లారిఫికేషన్స్ అడుగుతూ గంట సేపు మాట్లాడారు. ఇప్పుడు ప్రొటెస్ట్ చేస్తామని చెప్పి గంట సేపు మాట్లాడితే ఎలా? ఇతర సబ్జెక్టులున్నాయి గదా ! **మళ్లీ** మీరు మైన్యూట్‌గా పోతే ఎలా? ఏదో ఒక చోట ఈ సబ్జెక్టును ముగింపు చేయాలి కదా . దయచేసి సహకరించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వాస్తవాలు ఇప్పుడైనా చెప్పకపోతే ఎలా? ప్రభుత్వం ఈ సందర్భంలో ఎలర్ట్ కాకపోతే ఎలా? మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో ప్రజలకు తెలియాలి కదా . ఎన్యూమరేషన్ సరిగా చేయలేకపోయారు వాళ్లు . ఎక్కువ డ్యామేజీ జరిగిన జిల్లాలకు ఆర్థిక సహాయం అందించే పరిస్థితి లేదు. దీన్ని సరిగా చేయకుండా పోయినందుకు నిరసన వ్యక్తం చేస్తున్నాం . మీరు ఏవైతే లెక్కలు తయారు చేశారో అవి సరిగా లేవు. రూ. 1014 కోట్లు పిఎం ఇచ్చారు, అసెంబ్లీలో అది రూ. 1405 కోట్లని చెప్పారు . ఇప్పుడు మేము అడిగితే రూ. 3500, 3600 కోట్లని ఇచ్చారు. ఈ ఫిగర్స్ అన్నీ హౌస్ జరుగుతున్నపుడు పెట్టవలసి వుండె, పెట్టలేకపోయారు, దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాం . అదే విధంగా మేము కొన్ని డిమాండ్స్ పెట్టాం .

MR.SPEAKER: Chandrababu Naidu Garu, on behalf of you all, I will register the protest and get on to the next subject. Yes, I have to set the record straight. ఈవిధంగా గంటలు గంటలు మాట్లాడుతామంటే నేను అనుమతించలేను. What is this? దీని మీద డిబేట్ స్టార్ట్ అయిన తర్వాత మీరు అడిగిన వాటికి ప్రభుత్వం తరపున వాళ్లు సమాధానం చెప్పారు. మీరు క్లారిఫికేషన్స్ అడిగితే వాటికి కూడా సమాధానం చెప్పారు. మీరు ఇంత మైన్యూట్‌గా వెళితే వేరే సబ్జెక్టులు ఎలా వస్తాయి?

SRI AKBARUDDIN OWAISI: We have to just say as to why we are protesting.

MR.SPEAKER: I have already allowed clarifications. We have also limitations. Kindly cooperate. I am only concerned about your time. Chandrababu Naidu Garu, please conclude.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను 8రోజులు తిరిగి వచ్చాను, అన్ని గ్రామాలకు వెళ్లి వచ్చాను. ఈ హౌస్‌లో మేము రెయిజ్ చేసిన తర్వాత వాళ్లు కమిట్ అయిన విషయం ఒకటేమంటే రూ. 50 నుంచి రూ. 1.0 లక్ష వరకు ఇస్తామన్నారే తప్ప మిగతా వాటికి కన్‌సీడ్ కాలేదు. వాళ్లు మాడిమాండ్స్‌కు

ఒప్పుకోలేదు . కనీసం మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో ప్రజలకు తెలియాలి కదా అధ్యక్షా . మా బాధంతా ఏమంటే, నేను ఎప్పుడు మాట్లాడినా మీరే నేరుగా కామెంట్ చేస్తుంటారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ఈ హౌస్‌లో ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చే హక్కు నాకుంది .

మిస్టర్ స్పీకర్ : అయ్యా, మీపైన నాకు సంపూర్ణమైన గౌరవం వుంది. Where did I go wrong? డిబేట్ మీరే ఇనీషియేట్ చేశారు . తర్వాత క్లారిఫికేషన్స్‌లో కూడా మీరే మాట్లాడారు. నిరసన తెలపడానికి టిడిపి తరపున మీరే మాట్లాడుతున్నారు. You are protesting on behalf of Telugu Desam party. My only concern is time. We have to conclude this. That is only my concern. I have highest regard and respect for the Leader of the Opposition. My duty is not to this side. My responsibility is towards the entire House. దానిని కూడా మీరు దృష్టిలో ఉంచుకోవాలి.

మ. 12.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మేము పూర్తిగా కోపరేట్ చేస్తామని చెప్పాము. అయినా కోపరేషన్ తీసుకోవడానికి మీరు మాకు సహకరించడం లేదు. ఇప్పటికైనా పంటలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువ ఉంది. మేము రెక్వెస్ట్ చేసినా మీరు పట్టించుకోవడం లేదు. వారు ఖర్చు చేసిన దానిలో ఇన్‌పుట్ సబ్సిడీ పది శాతం కూడా రావడం లేదు. పేదవారి ఇళ్లకోసం మీరేమి చేయడం లేదు. అన్యాయం చేస్తున్నారు. జి.ఒ. మార్చారు. తే.13.8.6లో పేదవారికి రు.2 వేలు ఇస్తామని అన్నారు. రు.1500లని రు.1200లకి తగ్గించారు. రు.1200 ఇవ్వడానికి కూడా మీనమేషాలు లెక్కిస్తున్నారు. మీరిచ్చే డబ్బులు అసలేమాత్రం చాలవు. వారు కష్టాలలో ఉన్నారు. వారికి 40 కేజిల బియ్యం, పది లీటర్ల కిరోసిన్ ఇవ్వమన్నా, మీరివ్వలేదు. మత్స్యకారులు, చేనేత కార్మికులు, గొర్రెల కాపరులు పూర్తిగా నష్టపోయారు. వృత్తి పనులు చేసే వారికి ఏమాత్రం సహాయం చేయడం లేదు. రెవిన్యూ మినిస్టరుగారు రిలీఫ్ చూస్తున్నారు. ఒక ఇండస్ట్రీ పెడతామంటే రు.2వేల కోట్లు ఒక్కరికే ఇస్తున్నాము. కొన్ని లక్షల మంది బజారున పడినప్పుడు, బాధలలో ఉన్నప్పుడు ఉదారంగా రు.10లు ఇస్తే తప్పు లేదు. విద్యార్థుల పుస్తకాలు పూర్తిగా తడిచిపోయాయి. ఫీజులు కట్టలేని పరిస్థితులలో ఉన్నారు. దానికి సంబంధించి ఏమి చెప్పలేదు. ఇండ్లల్లో కరెంటు వైర్లు పాడైపోయి, కరెంటు వాడుకునే పరిస్థితి లేదు. విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి లేదు. వాటిని మాఫీ చేయాలని అడిగినా మాఫీ చేయలేకపోయారు. 200 మందిని కాపాడిన వ్యక్తికి రు.5 లక్షలు ఇవ్వాలని కోరాము. ఇవ్వలేదు. వెస్ట్‌గోదావరిలో కూడా ఇలాగే ముగ్గురు సాహసం చేసి చాలామంది ప్రజల ప్రాణాలు కాపాడి వారి ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను ఆదుకోవడం లేదు. వారికి ఒక్కొక్కరికి రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నాము. ఇవ్వడంలేదు. నీటితీరువా రద్దు చేయమంటే చేయడం లేదు. ఈ రోజు పేపర్‌లో వచ్చింది..........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అన్ని విషయాలు చదువుతారు. చర్చ , క్లారిఫికేషన్సు అయిన తరువాత నిరసన తెలిపేటప్పుడు అన్నీ మరల చదివి నిరసన అని చెప్పడమేమిటి? ఇదెక్కడి న్యాయం? చంద్రబాబుగారూ ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టమన్నాము. కరువు నిధులు దుర్వినియోగం కాకుండా ఉండాలంటే ఆల్ పార్టీ మీటింగ్ మండలాల లెవెల్‌లో పెట్టాలి. కరువు సహాయాన్ని

ఎలా చేస్తున్నారో పర్యవేక్షించడానికి పెట్టాలి. దానిని చేయడంలేదు. ఎంక్వైరీ వేయమని అడిగినా వేయడం లేదు. తప్పు పట్టడానికి కాదు. ముందు జాగ్రత్త తీసుకోవడంలో ఫెయిల్ అయ్యారు. రెస్క్యూ చేయడంలో , రీహ్యాబిలిటేషన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు . వీటి గురించి వాస్తవాలు తెలిస్తే ప్రభుత్వానికి గైడెన్సు ఉంటుంది. ఫర్దర్‌గా యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయనందుకు నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. )

శ్రీ నోముల నర్సింహయ్య: మెదక్, వరంగల్ జిల్లాల్లో పడ్డ వర్షాన్ని కంపేర్ చేశారు. రెట్టింపు వర్షం పడ్డ వరంగల్‌లో తక్కువ నష్టం వచ్చినట్లుగా, తక్కువ వర్షం పడ్డ మెదక్‌లో ఎక్కువ నష్టం వచ్చినట్టుగా ఉంది. దానిని సరిచేయమని చెబితే, దాని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సెంట్రల్ కమిటీ వచ్చింది. రు.3 వేల కోట్లు పైచిలుకు అడిగారు. దాన్ని టేబుల్ మీద కూడా పెట్టలేదు. చర్ల మండలంలో తొలిపేరు నదిలో నలుగురు కొట్టుకుపోయి చనిపోయారు. వారిని ఎలా ఆదుకోవాలో చెప్పలేదు. వ్యవసాయం మునిగిపోయింది. ఇసుకమేటలు వేసింది. బురద మేట వేసింది. వాటికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పలేదు. రైతుల అప్పులు పూర్తిగా మాఫీ చేస్తారా? అంటే చెప్పలేదు. వృత్తిదారుల పశువులు, గొర్రెలు చనిపోయాయి. వాటి గురించి మంత్రిగారు చెప్పలేదు. జరిగిన దానికి కారణమేమిటి? విచారణ చేయమంటే చేయకపోతే ఎలా? రు.139 కోట్లు టెక్నికల్ కమిటీ కావాలని అన్నది. గోదావరి ఎక్కడ వీక్ ఉన్నదో చెప్పాలి కదా. సెప్టెంబర్ నెలలో కొంత డబ్బు వచ్చింది. అది కూడా బండ్సు స్ట్రెంగ్తెన్ చేయడానికి ఖర్చు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలం చెందింది. ధవళేశ్వరంకు సంబంధినంచి గేట్లు అన్నీ వెంటనే లేపలేదు అని అంటున్నాము. లేచాయంటున్నారు. దానికి సంబంధించి విచారణ కమిటీ అడిగాము . గుజరాత్ ప్రభుత్వం ఆ రకంగా చేసిందంటున్నారు. వరద బాదితులను ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించడం లేదు. పోలవరం ముంపుకు సంబంధించిన దానిలో ఏ రకంగా అయినా వారిని ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశ్యములో ఉన్నారు. ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించడం లేదు. విద్యార్థులు పూర్తిగా సర్వం పుస్తకాలతో సహా కోల్పోయారు. అందులో ఎక్కువ మంది గిరిజనులున్నారు. వారంతా పేదవారు. ఏదైనా ఒక ప్రతిపాదనతో ముందుకు రావాలి. ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మేమంతా సక్రమంగా చేశాము, అధికారుల వైఫల్యం లేదంటే ఎంత బాధాకరము. ఈ రకంగా ప్రభుత్వం తన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి వీలులేదు.

(అంతరాయం)

ఇప్పుడున్న పరిస్థితులలో మంత్రులకు సంబంధించి ఏ రకమైన బాధ్యతతో వ్యవహరించారు? మంత్రులు చెప్పింది జరిగి ఉంటే ప్రభుత్వ వైఫల్యం లేదంటాము. మంత్రులు చెప్పరు. చెప్పింది జరగదు. వైఫల్యం కాకపోతే ఏమిటి? బాదితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. మా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎమ్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. )

SRI AKBARUDDIN OWAISI: Sir, I want to register my protest against the failure of the Government in tackling the flood situation, particularly, the rehabilitation part of the work carried out by the State Government. Sir, I am also lodging my protest against the reply given by the Hon'ble Chief Minister and by the Hon'ble Home Minister. Sir, I just

want to reason out my protest. My protest is that a Central Team had visited the flood effected areas in the State and a Report was given to that Committee by the State Government seeking central assistance. In that, the amount mentioned was Rs.3,316 crores. The amount was projected in a break up form. But surprisingly, if you take up the total of the break up figures it will not come to Rs.3,316 crores, but in fact, Rs.4,496.91 crores. Sir, this has not been so far been rectified.

Sir, here my protest is, when a Technical Committee had submitted its report stating that 30 points on Godavari river are weak and needed to be attended to. The estimate given for that was Rs.139.00 crores. Sir, it was unfortunate that such an important work was not attended to. It was not even mentioned in the modernization of Godavari project.

Sir, I am sorry to say that the Hon'ble Chief Minister had stated that no epidemic had broken up in the flood effected areas. But this has been proved incorrect. The media has very clearly reported that 10 people have died in Khammam and Godavari Districts due to epidemics. Sir, through you, I want to know clearly from the Government whether they are going to give assistance to their families or not? They should necessarily be given the much needed assistance.

Sir, there is a guideline that Laskhar staff should be appointed for every 5 Kms. of stretch on the river bank. Whether that norm was adhered to or not ? This point has not been clarified by the Government. Sir, 11,300 cusecs of sand was needed to counter the flood situation. It contains nearly 3,07,385 bags, but it was unfortunate that not even a single sand bag was given by the Government. Sir, 7985 bamboos were need but not even a single bamboo was provided by the Government. Sir, when similar such situation occurred during last September, the Hon'ble Chief Minister has personally gone to Delhi to seek Central Assistance with an estimate of Rs.2470 crores. But it so happened that the Central Government had only extended an assistance of Rs.258 crores. Sir, this is nothing but a failure on the part of the State Government. Our party has no doubt that similar such situation is going to arise now and the State Government is again going to prove a failure in getting the much needed assistance from the Central Government.

Sir, our party is registering its protest against the failure of the State Government in tackling the flood situation and is staging a Walkout in support of the same.

**( The MIM Party Members led by Sri Akbaruddin Owaisi staged a Walk-out from the House.)**

మ. 12.40

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, అసెంబ్లీలో ఏదైతే నిర్మాణాత్మకంగా చర్చ జరగాలని అనుకున్నామో, అది జరగకుండా పూర్తిగా రాజకీయ ఆరోపణలకు మాత్రమే ఈ చర్చ జరగడమనేదానిపై మా పార్టీ నిరసన వ్యక్తం చేస్తున్నాము. అదే విధంగా మంత్రి గారు సర్క్యులేట్ చేసిన నోట్‌ను స్పీకర్ గారు ఒక సారి చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక వెయ్యి నాలుగు వందల యాభై కోట్ల రూపాయలు మేము కేంద్రప్రభుత్వాన్ని అడిగామని చెప్పారు. మరుసటి రోజే కేంద్రప్రభుత్వానికి సెంట్రల్ టీమ్స్ 3616 కోట్ల రూపాయల నష్టం జరిగిందని చూపించారు. ఈరోజు వరకూ కూడా అసెంబ్లీ జరుగుతున్నప్పుడు దానిని అబ్జెక్ట్ చెయ్యకపోవడం అనేది సభాహక్కుల ఉల్లంఘనకు వస్తుంది. ఒక వైపు సెంట్రల్ టీమ్‌ను ఎక్కువ అడుగుతారు. ఒకరోజు ముందు సర్క్యులర్ ఇచ్చినా, నెక్ట్స్ డే ఇక్కడకు వచ్చి వాళ్లంతట వాళ్లే సప్లిమెంటరీ సర్క్యులర్ ఇవ్వవలసిన బాధ్యత

ఉంది. అ రకంగా ఇవ్వకుండా మంత్రి గారు సభాహక్కుల ఉల్లంఘన చేశారు. చేనేత కార్మికుల విషయంలో ప్రభుత్వం తరపున చాలా మంది మాట్లాడారు. ఒక్కరు కూడా వారి గురించి, మగ్గాల గురించి, నష్టపరిహారం గురించి మాట్లాడలేదు. ఈరకంగా మౌళికపరమైన విషయాల మీద చర్చ జరగకుండా, రాజకీయపరమైన అంశాలకు ప్రాముఖ్యతను ఇచ్చారు. అదే విధంగా అనేక సూచనలు వచ్చినప్పటికీ ప్రభుత్వం వాటి మీద స్పందించకుండా రాజకీయపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ఈ చర్చను నీరుకార్చారు. అక్కడ ఎవరైతే అధికారులున్నారో ఆ అధికారుల మీద ప్రభుత్వానికి అజమాయిషీ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు మా పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బిజెపి పార్టీ సభ నుండి వాకవుట్ చేసింది )

SRI KOMIREDDY RAMULU: Sir, give me an opportunity to speak.

MR. SPEAKER : Do you want to register your protest?

SRI KOMIREDDY RAMULU : Yes Sir, I have a different kind of protest to register.

MR. SPEAKER : Proceed. But be brief.

SRI KOMIREDDY RAMULU : Nothing has come out of this debate in spite of wasting four days' time. It was expected from the opposition to put forward their suggestions before the Government in tackling the flood situation. But the opposition did nothing except blaming the Government and ultimately, they walked out of the House. Sir, it is a fact that the Hon'ble Chief Minister Dr.Y.S. Rajasekhara Reddy Garu and his Council of Ministers have tackled the flood situation very effectively for which they need our appreciation.

MR. SPEAKER : Tell me what is your protest.

SRI KOMIREDDY RAMULU : I am protesting against the attitude of the main opposition which walked out of the House after wasting four days' time on the Debate. Sir, what happened to the Debate that took place on Sripada Sagar Project. Except levelling personal allegations, the opposition has not achieved anything. Sir, Mr. Akbaruddin Owaisi has also criticized the Government and stated that the Government had failed utterly in tackling the flood situation. But that will not depict the true picture. The Government has tackled the flood situation very effectively and I whole heartedly congratulate them for that.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, క్లారిఫికేషన్స్ తరువాత ప్రొటెస్ట్ తెలియజేస్తామని కొన్ని అంశాలను సభ్యులు లేవనెత్తారు. నిన్న కూడా నేను ముగించడానికి కారణం మీరు విధించిన టైంలో చెప్పాలనే తప్ప మరొకటి కాదు. ఇంకా కొన్ని విషయాలు చెప్పుకోవలసినవి ఉన్నాయి. ఇప్పుడు ప్రొటెస్ట్ చేస్తున్నప్పుడు కొన్ని అంశాలను లేవనెత్తారు, వాటిని క్లారిఫై చెయ్యవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రధానమైన ప్రతిపక్ష నాయకులు గౌరవ చంద్రబాబునాయుడు గారు ఒక విషయం చెప్పారు. నా అభిప్రాయం ఏమిటంటే, పది సంవత్సరాలు ఆయన పరిపాలన చేశారు. కమ్యూనిస్ట్‌లు, ఇతర పార్టీలు కొన్ని విషయాలు లేవనెత్తి కొన్ని డిమాండ్స్ చేస్తే అందులో అర్థం ఉందని నేను భావిస్తున్నాను. ఎందుచేత అంటే పరిపాలన వాళ్లు స్వీకరించ లేదు కాబట్టి ఆ ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ అనేవి వాళ్లకు తెలియవు. కనుక వాళ్లు డిమాండ్ చెయ్యడంలో, వారి అభిప్రాయాలను చెప్పడానికి వారికి నైతికంగా హక్కు ఉంది. నిన్నటివరకు పరిపాలన చేసి, ఉన్నటువంటి

విషయాలను స్వయంగా తెలిసినటువంటి వ్యక్తి ప్రతి దాంట్లో అతని అభిప్రాయాలను పాలన ద్వారా, నిర్ణయాల ద్వారా తెలియజేసి నేడు కొన్ని డిమాండ్స్ పెట్టడం అనేది స్పష్టంగా ఇది రాజకీయం నడపడం అని ప్రజలు అర్థంచేసుకోగలరు. ఎందుచేతంటే, ఈ మధ్యన వరద కాలంలో 8 రోజులు తిరిగాను అనే మాట చెప్పడానికే అనేకసార్లు ప్రయత్నం చేశారు. వారు వెళ్లినప్పుడు ఒక పొలం గట్టుమీద కూర్చున్నారు. ఫోటోస్ కూడా వచ్చాయి. పొలం గట్ల మీద మాజీ ముఖ్యమంత్రి గారు కూర్చున్నారని పేపర్‌లో పెద్ద ఫోటో కూడా వచ్చింది. వారు అధికారంలో ఉన్ననాడు వ్యవసాయం పట్ల విముఖత ప్రకటించి, వ్యవసాయధారులంటేనే చీకొట్టి ఆ రంగాన్ని అధ్వానంగా తయారుచేసి, మరణాలకు దారితీసేలా చేసి, వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లో చెయ్యలేమనే భావన వ్యవసాయ కుటుంబంలో కల్పించి, వ్యవసాయం దండగా అని ఈ శాసనసభలో స్పష్టంగా చెప్పి ఇప్పుడేమో పదవి పోయిన వెంటనే గట్టెకిపోయి వ్యవసాయం గురించి ఆలోచిస్తున్నారంటే ప్రజలు అతనిని నమ్ముతారా అని అడుగుతున్నాను. దానికోసం కొన్ని డిమాండ్స్ రెయిజ్ చేశారు. నిన్నటివరకూ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు ఏ ప్రాతిపదికన నష్టపరిహారం ఇచ్చారు. రెండు సంవత్సరాల క్రితం వరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికంటే రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చినతరువాత, ఆయన తీసుకొన్న నిర్ణయాల ద్వారా ఇంకొక ఇరవై అయిదు శాతం దానికి యాడ్ చేసి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించే విధానాన్ని ఈ ప్రభుత్వం అమలుచేసింది. ఇప్పుడు వారు అనేక మాటలు చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటి? వారు ఉన్నప్పుడు చెయ్యగలిగారా? రైతులకు సంబంధించిన అనేక విషయాలలో వారి యాటిట్యూడ్ ఏమిటో ప్రజలందరికీ తెలుసు. వ్యవసాయం దండుగనే వ్యక్తి ఈనాడు నైతికంగా ఇలాంటి ప్రపోజల్స్ చెయ్యడానికి వీలు లేదని మనవిచేస్తున్నాను. గోదావరికి సంబంధించి అక్బరుద్దీన్ ఒవైసి గారు, నర్సింహయ్య గారు మరియు ఇతర పార్టీలు కూడా రెయిజ్ చేశారు. గోదావరికి ఫ్లడ్ ప్రొటెక్షన్‌ని స్ట్రెంగ్తెన్ చేస్తే ఈ సమస్యకు పర్మినెంట్‌గా సెటిల్ కాదని ముఖ్యమంత్రి గారు చూస్తున్నారు. దానికోసం ఇప్పుడు కేంద్రప్రభుత్వంతో నెగోసియేషన్స్ చేస్తున్నాము. వారు ప్రాథమికంగా ఇలాంటి లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ ప్రభుత్వానికి ఉండాలని వారు అప్రిషియేట్ చేశారు. కోనసీమ అలాగే ఖమ్మం, శ్రీకాకుళం ఇలాంటి వరదకు గురవుతున్న ప్రాంతాలను ఫ్లడ్ ప్రొటెక్షన్ కోసం సరైన నిర్ణయాలు తీసుకొని వారికి శాశ్వతమైన ప్రయోజనాలు ఇచ్చే కార్యక్రమాలు చేస్తాము. గోదావరిని మేము ఇప్పుడు తీసుకురాలేదు. పది సంవత్సరాల నుండి వారున్నప్పుడు కూడా ఉంది. దానిగురించి వారు ఇప్పుడు ప్రస్తావన చేసి ప్రయోజనం ఏమిటని అడుగుతున్నాను. పది సంవత్సరాలు ఉన్నప్పుడు కోట్లాది రూపాయలు ఒక్క కార్యక్రమానికి కూడా పెట్టకుండా తగలబెట్టి ఆ డబ్బుని ఇలాంటి కార్యక్రమాలకి పెట్టి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదని, ఇలాంటి విమర్శలు ప్రజలు స్వీకరించరు, ప్రభుత్వానికి కూడా ఇతని మాటల పట్ల చిత్తశుద్ధి లేదని మనవిచేస్తున్నాను. ఇతర మిత్రులు కొన్ని విషయాలు చెప్పారు. వాటి పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తుందని ఇప్పటికే 220 కోట్లరూపాయలను సి.ఆర్.ఎఫ్ నుండి విడుదల చేసి జిల్లాకలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కోల్పోయిన బీదలు ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్రంలో ఉండేటువంటి పేద వారికి ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మాణం చేసే కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఈ వరదలకు ముందే చేపట్టడం జరిగింది. నష్టపోయిన కుటుంబాలకు పూర్తిగా ఇల్లు కట్టే కార్యక్రమం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికోసం కేంద్రప్రభుత్వం నుండి నాలుగు లక్షల ఇళ్లు ఇవ్వమని అడగాము. ఎన్ని ఇళ్లు ఇచ్చినా అందరికీ ఇళ్లు కట్టే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. సభ్యులు లేవనెత్తిన ఇతర అంశాలపై సావధానంగా సంబంధిత డిపార్ట్‌మెంట్స్ ఇప్పటికే చర్యలు ప్రారంభించాయి. అన్ని విధాలా రాష్ట్ర ప్రజలను ఆదుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు కరవుపై చర్చ.

## లఘు చర్చ

## రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నెలకొనివున్న వర్షాభావ పరిస్థితి గురించి

(At this stage the Hon'ble Memers belonging to T.D.P., C.P.I. (M) entered theHouse)

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ)ః ఏదో స్పీకర్‌గారు అప్పుడప్పుడు దయ చూపిస్తుంటారు. రాగానే మైక్ ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ః స్పీకర్‌గారు ఎప్పుడూ సాంప్రదాయాలు పాటిస్తారు అంతే. I was waiting for you. ఎందుకంటే ఇష్యూ ఎప్పుడైనా ప్రారంభం కావాలి అంటే ప్రధాన ప్రతిపక్షం మొదలుపెట్టాలి. అంతకు ముందు మీరు నిరసనతో బయటికి వెళ్లారు కాబట్టి. So now we will start the discussion on drought.

శ్రీ పి.కేశవ్ః థాంక్యూ సర్. తమరు చెప్పినట్లు టైం లిమిట్‌లోనే దాదాపు పూర్తి చేస్తాం . ఐదు, పది నిమిషాలు ఎక్కువైనా కూడా మాలో ఇద్దరు, ముగ్గురికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రోజు ప్రధానంగా స్టేట్‌మెంట్ పెట్టినప్పుడు రెవిన్యూ మినిస్టర్‌గారు సభలో కనిపించడంలేదు. ఈ రోజు వరదలవల్ల ఎన్ని జిల్లాలో ఇబ్బంది కలిగిందో, దానికి రెట్టింపు జిల్లాల్లో ఇప్పుడు కరవు వల్ల ఇబ్బంది కలిగింది. దాదాపు 14 జిల్లాల్లో ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం 13 జిల్లాలు, వర్షపాతం వివరాలు చూస్తే ఇంకొకటి, రెండు జిల్లాలల మొత్తంగా 14 జిల్లాల్లో కరవు పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి అయితే, ఇష్యూ ఇంత సీరియస్‌గా ఉన్నప్పుడు గవర్నమెంట్ రిపోర్టు పెట్టేటప్పుడు చాలా క్యాజువల్‌గా, నాన్‌సీరియస్ అప్రోచ్‌తో పెట్టినట్లు మాకు కనిపిస్తోంది. మంత్రిగారు రిపోర్టు చూశారో, లేదో, లేక చూడకుండానే అప్రూవ్ చేశారనే అనుమానం నాకు కలుగుతోంది. దీనిలో మొత్తంమీద ఏమి ఉందంటే బ్రాడ్‌గా రెయిన్‌ఫాల్ డిటైల్స్ ఇచ్చారు వాతావరణశాఖ ఇచ్చినట్లుగా. ఈ రోజు ఎన్ని జిల్లాలో, ఎంత విస్తీర్ణంలో పంట నష్టపోయిందనే వివరం ఎక్కడా కూడా లేదు. ప్రధానంగా ఈ రోజు మనం ఇక్కడ కూర్చొన్నది ఏవిధంగా పంటలకు ఇబ్బంది కలిగిందో, ఎంతమేరకు నష్టం వాటిల్లిందనే వివరాలు జిల్లాలవారీగా ఇవ్వాలి. ఇందులో దాని గురించి ప్రస్తావన కూడా లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ అలోచనలు ఏ రకంగా ఉన్నాయి. ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఏమి చేయాలనుకుంటున్నారు? కంటింజెన్స్ ప్లాన్ ఏమిటి? ఒక్క వ్యవసాయ శాఖ కాదు, ఇతర శాఖలన్నింటిని కూడా ప్రిపేర్ చేయాల్సిన అవసరముంది. దాని గురించి ఒక్క లైన్ కూడా మెన్షన్ చేయనటువంటి పరిస్థితి. ఇటువంటి స్టేట్‌మెంట్ మీద మేము ఏ రకంగా చర్చ జరపాలో అర్థం కావడంలేదు. రెండవది ఇందులో పెట్టిన విస్తీర్ణం గురించి మాట్లాడితే వరదల వివరాలలో ఎలా తప్పుల తడకలు సమర్పించారో ఈ రోజు కరవు పరిస్థితి కూడా అట్లాగే ఉంది. మంత్రిగారిని ఏడవ పేజీ ఒకసారి చూడమంటున్నాను. మాకైతే ఆ పేజీలో ఏముందో అర్థం కావడంలేదు. మంత్రిగారు వివరించగలిగితే ఒక్క అడుగైనా ముందుకు పోతాం . Cropwise, area shown during Kharif 2006. ఏదో నాలుగు సంఖ్యలు వేశారు. అవి లక్షల ఎకరాలా, లక్షల హెక్టార్లా, దానిగుంచి ఏ ప్రస్తావన లేదు. పోనీ వారు ఇచ్చింది హెక్టార్లని అన్వయించుకొనే ప్రయత్నం చేసినా కూడా వారు దాదాపు ఇరవై రెండు ఐటెమ్స్ ఇచ్చారు. వారు ఎంత సీరియస్‌గా వర్క్అవుట్ చేశారో ఈ స్టేట్‌మెంట్ పట్ల. వరి గురించి మాట్లాడుతూ నార్మల్ ఏరియా, యాక్చువల్ ఏరియా, difference in percentage అని వేశారు. ఇది ఒకవేళ

లక్షల హెక్టార్లని అంటే కూడా 22.77 లక్షల హెక్టార్లు నార్మల్‌గా జరగాలి. యాక్చువల్‌గా ఉంది 13 లక్షల 77 వేల ఎకరాలలో మాత్రమే సాగు జరిగింది అంటున్నారు. డీవియేషన్ 116 శాతం చూపించారు. ఈ గణితశాస్త్రం ఎక్కడి నుంచి వచ్చిందో కూడా మాకు అర్థం కావడంలేదు. అలాగే మొక్కజొన్న చూస్తే 4.84 లక్షల హెక్టార్లు నార్మల్‌గా జరగాలి. 4.76 అంటున్నారు. డీవియేషన్ పర్సంటేజ్ మాత్రం 1.2 అంటున్నారు. శాసనసభకు ఇచ్చే నివేదికనే ఇఇంత కేర్‌లెస్‌గా ఇస్తే పాత సామెతే ప్రూవ్ అవుతుంది. మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ స్టేట్‌మెంట్‌ను చూస్తే " Carelessly collected and carefully submitted " లాగా ఉంది. ఇక ఈ తప్పుడు తడకల సమాచారాన్ని తీసుకొని మేము ఏం మాట్లాడినా కూడా దానిని విమర్శించడానికి ప్రభుత్వం టైం తీసుకుంటుంది తప్ప ఈ వరదల అంచనాల విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ విషయం పత్రికల్లో చూశాం . ఐదు రోజుల తర్వాత కూడా నివేదికలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ రోజు పద్నాలుగు జిల్లాలలో కరవు వచ్చింది. సాక్షాత్తూ, ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు కూడా మీ నివేదికలు సిద్ధం కాలేదన్న విషయాన్ని మరొక్కసారి చెబుతున్నాను. ఈ రోజు పద్నాలుగు జిల్లాల్లో కరవు వస్తే దానివల్ల నష్టం ఎంతమేరకు వాటిల్లింది, రైతాంగానికి ఎంతమేరకు నష్టం జరిగింది. దానిని ఏరకంగా కాపాడుకోవాలి, ఇతర సమస్యలు ఏమున్నాయనే దానిమీద ప్రభుత్వం కనీసం ఆలోచన చేయాలనేది ఈ నివేదికను చూస్తే స్పష్టమవుతుంది . కనీసం ఈ మాటలు జరిగే సందర్భంలో అయినా కానీ ప్రభుత్వ శాఖలకు చెప్పి సరైన నివేదికను ఈ సభ ముందు పెడతారని భావిస్తున్నాను. ఇక జిల్లాలవారీగా తీసుకుంటే వరదలవలన రెండు, మూడు, నాలుగు జిల్లాలు నష్టపోతే, కరవు వలన అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరులోని కొంత ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని భాగాలు కూడా కరవు బారిన పడిన పరిస్థితులున్నాయి. ప్రధానంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాలో కరవు పరిస్థితులు నెలికొని ఉన్నాయి. రాష్ట్రంలో జరిగిన వరద పరిస్థితులను మనం టీవీల్లో ఒకసారి చూసి వరదలు రాష్ట్రాన్ని మొత్తాన్ని ముంచెత్తిందని అనుకుంటున్నాము. అలాగే కరవు ఛాయలు రాష్ట్రం మొత్తం కూడా ఉన్నాయి. రాష్ట్రంలోని 14, 15 జిల్లాల్లో కరవు ఉంటే దానిమీద ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన అవసరముంది. ముఖ్యమంత్రిగారు, మంత్రులు పదే పదే చెబుతుంటారు వరుణుడు మా పార్టీలో ఉన్నారని. వరుణుడు ఆంధ్ర రాష్ట్రంలో లేడు. మహారాష్ట్రలో ఉన్నాడని స్పష్టమవుతుంది. ఇక్కడ ఎవరున్నారనేది కూడా స్పష్టమవుతుంది. ఎందుకంటే కొనసాగుతున్న ఆత్మహత్యలు, ఆకలిచావులు, చేనేత కార్మికుల మరణాలు, లేకపోతే ఇతర పార్టీలకు చెందిన నాయకుల హత్యలు చూస్తుంటే ఎవరు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది స్పష్టమవుతుంది. వరుణుడు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో చేరి, ఆ వరదలు మాత్రం ఇక్కడకు వచ్చాయని చెబుతున్నాను. ఎందుకంటే స్థానికంగా వర్షపాతం చాలా తక్కువగా ఉంది. ఆ జిల్లాలో తీసుకున్న వర్షపాతం సాధారణంగా కురిసిందని ఇచ్చిన తూర్పు గోదావరి జిల్లాలో కూడా వర్షపాతం 12 శాతం తక్కువగా ఉంది. ఎందుకంటే నార్మల్ వర్షపాతం 19 కాబట్టి . ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనేది స్పష్టమవుతుంది. దీని మీద ప్రభుత్వం ముందుకు రావాలి. ఈరోజు ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా పరిస్థితులున్నాయి. వరదలవల్ల రెండువేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది అంటే కరవు వల్ల కూడా రెండు వేల కోట్ల రూపాయల నష్టం జరిగింది. అనంతపురం జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే జూన్ నెలలో మంచి వర్షాలు పడ్డాయి. అనంతపురం జిల్లాలో సాధారణ వర్షపాతం 69 శాతం ఉంటే 72 శాతం పడిందని రైతులు అప్పులు చేసి విత్తనాలు విత్తారు. దాని తరువాత అరకొర పదునులో కూడా రైతులు ఆశతో విత్తనం విత్తినారు. మరిప్పుడు పరిస్థితి ఏమైందంటే ఆ రోజు నుంచి ఈరోజు వరకు వర్షాలు లేకపోవడంతో నూటికి ఎనభై ఐదు శాతం నుంచి తొంభై శాతం వరకు పంట నష్టపోయిన పరిస్థితి. దీనిమీద ఇంతవరకు కనీసం జిల్లా యంత్రాంగం గానీ, ప్రభుత్వంగానీ అంచనాలు చేసినటువంటి పరిస్థితులు ఈ రోజువరకు లేవు. అలానే,

ఈరోజు జిల్లాలోగానీ, రాయలసీమ ప్రాంతంలోగానీ నెలకొన్న కరవు పరిస్థితుల మీద పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా వస్తున్నాయి గానీ ప్రభుత్వం మాత్రం చలించడంలేదు. ప్రధానంగా వ్యవసాయ శాఖామంత్రి సొంత జిల్లాలో కూడా ఏ రకంగా ఉన్నదనే దానిమీద కూడా ప్రభుత్వం సిద్ధం చేయడంలేదు. అటు రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆకలి చావులు కొనసాగుతున్నాయి.
మ. 100

వీరి ప్రచారానికే పరిమితమైన హెల్ప్‌లైన్ ఉనికే లేకుండా పోయింది. పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న ఉపాధి హామీ పథకం ఉపాధి కల్పించలేకపోతున్నది. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకం చాలా పెద్ద ఎత్తున యింప్లిమెంట్ చేస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. అనంతపురం, అదిలాబాదు జిల్లాలు అందుకు చక్కటి నిదర్శనం అని వారు చెప్పడం జరిగింది. ఆ రెండు జిల్లాలలో తెలుగుదేశం పార్టీ గెలుపొందింది అంటే ఉపాధి హామీ పథకం అక్కడ ఎన్ని యిబ్బందులకు గురియయిందో స్పష్టం అవుతోంది. లబ్ధిదారుడు నేరుగా లబ్ధి పొందడం లేదు. వలసపోయిన రైతుకు రోజుకు రు. 50, రు. 60, రు. 80 ఆ రకంగా దొరుకుతుంది. అటువంటి రైతుకు ఈ పథకం వల్ల రెక్కల కష్టం మిగులుతోందే తప్ప సమయానికి కూలి లభ్యం కావడం లేదు. బిల్ యిచ్చే వరకు 15 రోజుల నుండి 45 రోజుల దాకా పడుతోంది. బోగస్ కార్డుల ద్వారా తమకు కావలసిన వారికి నిధుల మళ్లింపులు జరుగుతున్నాయి. అసలు లబ్ధిదారులు లబ్ధి పొందడం లేదు. ఇదీ ఉపాధి హామీ పథకం తీరు. ఇక్కడి రైతు కూలీలకు ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ఈ పథకంలో గతంలో వున్న లోపాలను సరిచేసి సంవత్సరానికి 100 రోజులు అని కాకుండా , వర్షాలు అనంతపురం జిల్లాకు న్యాయం చేసే పరిస్థితి లేదు కాబట్టి ఉపాధి కల్పన పనులు యథాతథంగా కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. ఒక వంక కరువుతో మరొకవంక వరదలతో రాష్ట్ర రైతాంగం కష్టాలలో వుంటే, వారి కష్టాలకు వారిని వదిలి వ్యవసాయ శాఖ మంత్రిగారు గాలిలో విదేశాలు తిరిగి వస్తున్నారు. వారు శాసనసభకు వచ్చి అనేక రకాల గాలి మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు తప్ప రైతులకు ఏరకంగా నష్టం జరిగిందనేది, ప్రభుత్వ పరంగా ఏవిధంగా సహాయం చేయాలనేది ఏమీ చెప్పలేకపోతున్నారు. వారు జూన్‌లో ఒక ప్రకటన చేశారు. రైతులకు 15 రోజుల్లో ప్యాకేజ్ ప్రకటిస్తామని, కేంద్రం నుండి రు. 202 కోట్ల సహాయం వస్తుందని ఆ ప్రకటన ద్వారా తెలిపారు. ఇంతవరకు ఆ ప్యాకేజ్‌కి అతి గతి లేదు. కనీసం ఆ ప్యాకేజ్ ప్రస్తావన లేదు. వీరు ఒక టెక్నాలజీ మిషన్ అన్నారు, అదీ లేదు. టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాము అన్నారు. అది ఫార్స్‌గా మారింది తప్ప దాని గురించిన వివరాలను అందించడం లేదు. ప్యాకేజ్ అంటే టెండర్స్ ప్యాకేజ్, మేఘ మధనం ప్యాకేజ్, డ్రిప్ యిరిగేషన్ ప్యాకేజ్, స్ప్రింకిల్ యిరిగేషన్ ప్యాకేజ్ , చేనేత కార్మికుల ఆత్మహత్యల ప్యాకేజెస్ తప్ప వరద ప్యాకేజ్, కరవు ప్యాకేజ్ నేరుగా కష్టాల్లో వున్న ప్రజలకు అందిన సందర్భం ఎక్కడా కనబడడం లేదు. నేను ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. ఇప్పుడు ఈ ప్రభుత్వం వయసు రెండున్నర సంవత్సరాలో, మూడు సంవత్సరాలో వుంది. ఇప్పటికి మూడు సార్లు రైతులను దగా చేసిన పరిస్థితులు వున్నాయి. 2004లో అప్పటికి ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారు వారికి కరువు సహాయం చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆతరువాత రాజశేఖరరెడ్డి గారు తమ తొలి నగరబాటను వ్యవసాయ శాఖ మంత్రి నియోజక వర్గం, ఆ పక్క నియోజకవర్గం హిందూపూర్‌తో ప్రారంభించడం జరిగింది. ఆనాడు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ఇన్‌పుట్ సబ్సిడీ యిస్తామని ప్రకటించారు. మంత్రిగారు కానివ్వండి, ముఖ్యమంత్రిగారు కానివ్వండి రెండున్నర సంవత్సరాలు గడిచినా యిన్‌పుట్ సబ్సిడీ యివ్వలేదు. దానికి ఏమి సమాధానం చెబుతారు అని అడుగుతున్నాను. అట్లాగే 2005 సంవత్సరంలో అనంతపురం జిల్లాలో క రువు కారణంగా పూర్తిగా నష్టం వాటిల్లినప్పటికీ , ప్రకృతి వల్ల కొంత నష్టం కలిగినప్పటికీ, ప్రభుత్వం

అవలంబించిన  అసంబద్ధమైన విధానాల వల్ల రైతులకు రావలసిన యిన్సూరెన్స్ రాకుండా పోయింది. క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ చేయవలసిన సమయంలో చేయకుండా  ముందస్తుగా చేయడం వల్ల రైతులకు వాస్తవంగా జరిగిన నష్టం కనబడకుండా  రిజల్ట్స్ బాగా వున్నట్లుగా రావడం వల్ల రైతులకు రావలసిన యిన్సూరెన్స్ రాలేదు. ఆరోజు యిదే మంత్రులు, ముఖ్యమంత్రి  అనంతపురం జిల్లాను ఆదుకుంటామని అన్నారు. రు. 1326 కోట్ల నష్టం జరిగినట్లుగా జిల్లా కలెక్టర్ నివేదిక పంపించారు. రు. 130 కోట్ల నుండి రు. 150 కోట్ల వరకు యిన్‌పుట్ సబ్సిడీ యివ్వాలన్నారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు హడావిడిగా మంత్రులు, శాసనసభ్యులు, ఎంపిలు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించారు. ' యిన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేస్తున్నాము. నిధులను ప్రభుత్వం నుండి తెస్తున్నాము. ఇన్సూరెన్స్ రాని ప్రతి ఒక్కరికి నిధులు కేటాయిస్తాము 'అని ప్రకటనలు చేశారు. ఎన్నికలు అయిపోయి రిజల్ట్స్ వచ్చాయి. మాట తప్పించుకొని తిరిగే పరిస్థితిలో ప్రభుత్వం పని చేస్తోంది. ' మేము 5 ఎకరాలు భూమి వున్న రైతాంగానికి మాత్రమే యిస్తామని అంటున్నాము' అని అంటున్నారు. నిబంధనల పేరుతో దాదాపు జిల్లాలో వున్న 70 శాతం రైతాంగానికి యిన్‌పుట్ సబ్సిడీ  అందకుండా చేసే ప్రయత్నాలు ఈ ప్రభుత్వం ప్రారంభించింది. 2006లో మరలా ఖరీఫ్ పంటలకు నష్టం జరిగింది. ఇంతవరకు ప్రత్యామ్నాయ పంటలను గురించి లేదా కంటింజెన్సీ ప్లాన్ గురించి ప్రభుత్వం ఆలోచన చేసిన పరిస్థితి లేదు. ఆ జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సాగు వుందనేది ఉదాహరణ చెబుతాను. సాగుకు సంబంధించి ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రకటన చేస్తున్నారు. అనంతపురం జిల్లాకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు 4 లక్షల ఎకరాల్లో పంట సాగు చేయబడుతున్నట్లుగా చెప్పారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి  అంచనా 5 లక్షల ఎకరాల్లో పంట సాగుచేయబడుతోంది అనేది. ఆ రెండింటికి మధ్యస్థంగా  జిల్లా కలెక్టర్ గారు 4 లక్షల 54 వేల ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేయబడుతోందని అంచనా వేశారు. పంట విస్తీర్ణానికి సంబంధించి కూడా సరియగు అంచనాలు మీ దగ్గర లేని పరిస్థితి వుంది. నాలుగు లక్షల ఎకరాల్లోనో, నాలుగున్నర లక్షల ఎకరాల్లోనో లేక 5 లక్షల ఎకరాల్లోనో పంట సాగు చేయబడుతోందని అనుకున్నా యిది గత 8, 10 సంవత్సరాల సాగుబడితో పోలుస్తే అత్యంత కనిష్ట స్థాయిలో వుంది. హీనాతి హీనంగా చూసినా ఎప్పుడూ 7 లక్షల ఎకరాలకు తక్కువలో విత్తనం ఎప్పుడూ పెట్టలేదు. ఈనాడు నాలుగు లక్షల ఎకరాల్లోనే విత్తనం పడింది అన్నప్పుడు రైతుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించవలసి వుంటుంది. వారికి నష్టం వాటిల్లినప్పుడు ఆసటగా బాసటగా నిలబడవలసిన ప్రభుత్వం వారిపైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి కనబడుతోంది. ఈరోజు ప్రభుత్వంలో ఎంత కన్‌ఫ్యూజన్ వుందో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈ ఆగస్టు 5 తరువాత విత్తనం వేసినా అంతగా ఉపయోగం లేదు అని  ఒక వైపు రైతులు, శాస్త్రవేత్తలు చెబుతూ వుంటే మంత్రిగారు  ఆగస్టు 15 తరువాత మేఘ మధనం చేస్తామని ప్రకటన చేశారు. అది ఎవరి కోసం? దేని కోసం ? ఏ వర్షం ఆశించి చేస్తున్నాము? వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు ముందస్తుగా రైతులను ఆదుకోవడం కోసం మేఘమధనం ఆలోచన చేయవలసిన ప్రభుత్వం అదను తప్పిన తరువాత ,పదును పోయిన తరువాత ఆగస్టు 15 తరువాత మేఘమధనం చేస్తాము అనడంలో వుద్దేశం ఏమిటి? ఎవరికి లబ్ది చేయడం కోసం చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్నాను. అనంతపురం, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో రైతులు పెట్టిన పెట్టుబడులను ఒకసారి చూస్తే ఎకరానికి రు. 3,400 నుండి రు. 4,000 వరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ తరఫున జిల్లాలో పెద్ద ఎత్తున మండలాల వారీగా అంచనాల కార్యక్రమం చేపడితే  80 నుండి 85 శాతం వరకు విత్తనం పడిన దగ్గర కూడా మొలక రాని పరిస్థితులు వున్నట్లుగా మాకున్న సమాచారం . ఆ మాత్రం సమాచారం కూడా లేకుండా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని స్పష్టంగా చెబుతున్నాను. ఒకవైపు రైతు పేరు చెప్పుకుంటూ రైతు గురించి చిట్టచివరి స్థాయిలో కూడా మాట్లాడని పరిస్థితులు వున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు ముందు

ఒకరోజు వరద ప్రాంతాలలో, కరువు ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. ఇక్కడ సుదీర్ఘంగా మాటలు చెబుతున్నారు. కదిరిలో ఆయన పర్యటనకు పోయినారు. అక్కడ అడుగడుగునా మంత్రిగారిని రైతులు నిలదీశారు. వారికి స్వాంతన చేకూర్చవలసిన మంత్రిగారు, వారికి ప్రత్యామ్నాయం సూచించవలసిన మంత్రిగారు ' కానుగ వేసుకోండి, జట్రోపా వేసుకోండి ' అని చెప్పారే తప్ప నష్టపోయిన వేరుశనగ రైతాంగాన్ని ఆదుకోవడానికి ఏమి చేస్తారనేది ప్రస్థావించలేదు. దానికి సంబంధించిన పత్రిక కథనాలు ముందు పెట్టడానికి సిద్ధంగా వున్నాము. కేవలం ప్రకటనలకు, ప్యాకేజెస్‌కు పరిమితం కాకుండా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి సీరియస్‌గా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పరిస్థితులపై అవగాహన కల్పించడం కోసం ఒకటి రెండు జిల్లాలపై స్ట్రెస్ చేస్తున్నాను.

మ. 1.10

(Sri Nadendla Manohar in the Chair)

ఈ రోజు రైతు కూలీల గురించి ముందే చెప్పాము. రైతు కూలీల గురించి ఈరోజు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న ఈ ప్రభుత్వం వాస్తవానికి క్రింది స్థాయిలో ఏమి జరుగుతున్నది అనే దాని మీద ఏ ఒక్కరు కూడా సమీక్ష చేసిన పాపాన పోలేదు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు చేయలేదు, మంత్రులు చేయలేదు, రాష్ట్ర స్థాయిలో ఎవరు చేసున్నారో ఇంతవరకు దాని పట్ల మాకైతే అవగాహన రాలేదు. క్రింది స్థాయిలో పనిచేసే కూలీల చేతికి డబ్బులు రావడం లేదు. చేతిలోకి కూలి రావడానికి 45 రోజులు నిలబడి రావలసిన పరిస్థితి ఉంది. రెక్కాడితే గాని డొక్క ఆడని కూలీలు తిరిగి రైతుల దగ్గరకు పోయి, పదో, ఇరవై రూపాయల కూలి తెచ్చుకునో, అప్పు చేసుకునో పరిస్థితిలో ఉన్నారు. ఈ రకంగా ఒక వైపు ఉంటే, మరొక వైపు ఉపాధి హామి పథకానికి సంబంధించి జారీ చేసే కార్డుల స్థానంలో బోగస్ కార్డులు చోటు చేసుకుంటున్నాయి. బోగస్ కార్డుల పేరుతో నిధులను మళ్లించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన ఇటువంటి రెండు, మూడు సంఘటనల్ని పూర్తి సాక్ష్యాధారాలతో అనంతపురం జిల్లా యంత్రాంగానికి పట్టివ్వడం జరిగింది. ఈ విధంగా లోపభూయిష్టంగా ఉపాధి హామి పథకం అమలుజరుగుతున్నప్పుడు, మరో వెపు కరవు పరిస్థితులు ఏర్పడినపుడు రైతుల్ని, రైతు కూలీల్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నిస్తున్నాను.

ఇక పశుగ్రాసం గురించి మాట్లాడుకోవలసి వస్తే, నివేదికలో ఉన్న లోపాల్ని మళ్లీ ఎత్తి చూపించాలి. నివేదికలో చెపుతూ -Recent floods have improved the grass availability in the fields along with the availability of fodder అన్నారు. వర్షాలు లేవు అని ఒక వైపు నివేదికలో వాళ్లు ఇస్తూ, మరో వైపు వర్షాలు లేవు అనే దాని మీద మేము ఇక్కడ మాట్లాడుతుంటే, ఎక్కడో శ్రీకాకుళం, విజయనగరం వంటి రెండు, మూడు జిల్లాల్లో వర్షం పడితే, అనంతపురం జిల్లాలోనో, మహబూబ్‌నగర్ జిల్లాలోనో, నల్గొండ, మెదక్ జిల్లాల్లోనో గడ్డి ఎట్లా మొలుస్తుంది అని అడుగుతున్నాను. అక్కడ ఉన్న రైతాంగానికి గడ్డి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఏర్పాటు చేయమని అడిగితే, అక్కడ వర్షాలు పడ్డాయి కాబట్టి ఇక్కడ గడ్డి మొలుస్తుంది అన్నట్లుగా ఈ రోజు నివేదిక ఇచ్చారు. కనీసం ఈ శాసనసభలో ప్రవేశపెట్టేటప్పుడు మంత్రులు నివేదికలు చదివి వాటిని తొలగిస్తే, ఇక్కడ ఒక మాట అయినా చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఇంత నాన్-సీరియస్ అప్రోచ్‌గా ఇక్కడ నివేదిక ప్రవేశపెట్టారు. ఈరోజు పశుగ్రాసం సరఫరా చేయడం కోసం కేవలం పశుగ్రాసం విత్తనాలు ఇచ్చామని సర్ది చెప్పుకుంటే సరిపోదు. వర్షం పడితేనే ఇచ్చిన విత్తనాలకు అతీగతీ ఉంటుంది. ఈనాడు కరవుబారిన పడిన అనంతపురం, మహబూబ్‌నగర్, చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కేంద్రాల్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే ఈ రోజున కరవు కూలీల గురించి,

ఉపాధి హామి పథకం గురించి మాట్లాడవలసి వస్తే, రాష్ట్రంలో అత్యల్పంగా వాడిన జిల్లా ఏదైనా ఉంది అంటే అది కడప జిల్లానే. కడప జిల్లాలో వలసలు లేవంటే, నాయకుల వలసలు హైదరాబాదులో కనపడుతున్నాయి. ఇక కూలీల గురించి పట్టించుకునే నాథుడు అక్కడ లేరు అని ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బట్టే తెలుస్తోంది..

(అంతరాయం )

సార్, రామకృష్ణుడుగారు చెపుతున్నారు, కడప జిల్లా నుండి నాయకుల వలస రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూముల మీద కనిపిస్తోందని. అక్కడ భూమిని నమ్ముకుని కూలీ చేసుకుంటున్న వారికి ఉపాధి కల్పించే దిశగా పనులు జరగడం లేదని ఈ ప్రభుత్వమే కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నివేదికలో ఉంది....

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం )

మీరు రిప్లయ్ ఇచ్చే టైమ్‌లో చెప్పండి...

CHAIRMAN: Please confine your discussion to the issue of Drought condition.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇంత ప్రధానమైన ఇష్యూ మీద చర్చ జరగకూడదు, కరవు పైన చర్చ వద్దని వాళ్ల ప్రతిపక్ష నాయకుడు ప్రయత్నం చేశారు. ఇంత ప్రధానమైన ఇష్యూ మీద చర్చ జరిగేటప్పుడు, ఎంత చిత్తూరు జిల్లాలో ప్రజలు ఓడిస్తే మాత్రం, ఇక్కడ కూర్చోకుండా వెళ్లిపోతే ఎట్లా సార్? అంటే మీ లీడర్‌కు కరవు పట్ల, చిత్తూరు జిల్లా పట్ల ఎంత ఇది ఉందో దీన్ని బట్టే అర్థమవుతోంది.

శ్రీ పి. కేశవ్ : సార్, చిత్తూరు జిల్లాలో ఓడించారా లేదా అనే దాని మీద ఆయన మాట్లాడే ముందు, ఆయన స్వంత నియోజకవర్గం గురించి మాట్లాడితే బాగుంటుంది.

CHAIRMAN: Please restrict yourself to the Debate.

శ్రీ పి. కేశవ్ : సార్,ఈ ప్రభుత్వ వైఫల్యాలు గురించి చెప్పడానికి ఈ శాసనసభలో సమయం సరిపోలేదు కాబట్టి, ప్రక్కనే పత్రికా విలేఖరులకు బ్రీఫ్ చేస్తున్న చంద్రబాబునాయుడుగారి గురించి మాట్లాడం సరైన చర్య కాదు. ఈరోజున ఆయన పొద్దుటి నుండి రాత్రి వరకు ప్రజా సమస్యల గురించే తిరుగుతున్నారు తప్ప, విదేశీ విహార యాత్రలకు పరిమితం కాలేదనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాను. ఎక్కడో విదేశాలలో నుండి వచ్చి, ఇక్కడ మాటలు చెప్పడం సరైంది కాదని మరొక్కసారి చెపుతున్నాను....

(INTERRUPTIONS)

శ్రీ పి. కేశవ్ : సార్, నేను వలసల గురించే మాట్లాడాను. వలసల్లో కూడా ప్రధానంగా ఈ రోజు రైతు కూలీల గురించే మాట్లాడుతున్నాను. అత్యధికంగా కరవుబారిన పడిన అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల పరిస్థితి ఏమయింది? కడప జిల్లాలో వలసలు ఎందుకు లేవు అని చెప్పానే తప్ప నేను వేరే విధంగా మాట్లాడలేదు. ఈనాడు కడప జిల్లా తీవ్రమైన కరవులో ఉంది. అయినా అక్కడ కరవు పనులు ఎందుకు జరగడం లేదు? అక్కడ ఖర్చు ఎందుకు రావడం లేదు అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇప్పటికీ ఆ జిల్లా నుండి వలసలు కొనసాగుతున్నాయి అంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామి పథకం ఏ

రకంగా జరుగుతున్నదో సమీక్ష చేసుకోవాలి. ఇప్పటికీ ఆ జిల్లా నుండి మహారాష్ట్రకు స్పెషల్ బస్సులు వేసుకుంటున్నారు అంటే వలస నిరోధక చర్యలలో భాగంగా గొప్పగా ప్రచారం చేసుకుని ప్రవేశపెట్టిన ఉపాధి హామి పథకం ఏమైనట్టు అనే దాని మీద మంత్రిగారు సమాధానం చెపుతారని ఆశిస్తున్నాము. కనీసం దీని గురించి ఏ రోజైనా రివ్యూ చేశారా? వాటి పరిస్థితులేమిటి, వాటి లోటుపాట్లు ఏమిటి అనే దానిని సభ దృష్టికి తీసుకుని వస్తే బాగుంటుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

వ్యవసాయ శాఖ మంత్రి స్వంత జిల్లా పరిసిత్థి అలాగే ఉంది, ఆయన ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్న చిత్తూరు జిల్లా పరిస్థితి అలాగే ఉంది. చిత్తూరు జిల్లా నుండి కూడా వేలాది మంది వలసలు పోతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. .....

(అంతరాయం )

ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా చిత్తూరు జిల్లాకు వచ్చి ఆరు నెలలయిందని మా మిత్రులు అంటున్నారు. ఆ విషయం నాకు తెలియదు. ఈరోజున వ్యవసాయ శాఖ మంత్రిగా స్వంత జిల్లాలో జరిగిన అనుభవాలు అయితేనేమి, ప్రకాశం జిల్లాలో ఉన్న పరిస్థితులయితేనేమి, మహబూబ్‌నగర్ జిల్లాలో నెలకొని ఉన్న కరవు అయితేనేమి వాటి గురించి అవగాహన చేసుకోవడానికి కనీసం ఈ శాసనసభ సమావేశాలు తరువాత అయినా ఈ కరవు జిల్లాలను పర్యటించమని కోరుతున్నాను. ఆయనకు ఆంధ్రప్రదేశ్‌లో తిరగడానికి, రైతుల బాధల వినడానికి గాని సమయం లేదని విషయం తెలిసినప్పటికీ, కనీసం ఈ కొద్ది రోజులపాటైనా రైతుల కోసం కేటాయించి, అప్పుడప్పుడైనా రైతుల గురించి మాట్లాడమని, వారి సమస్యల మీద వ్యవసాయ శాఖ మంత్రిగారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

పెద్ద ఆర్భాటంతో పొలం బాట అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఏనాడైనా ఒక్క రోజైనా ఆయన పొలం బాటకు వెళ్లారా అని అడుగుతున్నాను. పొలం బాటకు వెళ్లి రైతులతోనే భోజనం చేస్తానని చెప్పిన మంత్రిగారు ప్రారంభించిన రోజు తప్ప, ఈ రోజు వరకు ఒక్కసారి అయినా వెళ్లారా అని అడుగుతున్నాను. అంటే రఘువీరారెడ్డిగారు శాసనసభలో మాట్లాడే మాటలన్నీ వాస్తవాలేనని నమ్మే ప్రజలకు తెలియచేయడం కోసం చెపుతున్నాను. వ్యక్తిగతంగా ఆయన మంచి వాడు కావచ్చు, కాని వ్యవసాయ శాఖ మంత్రిగా వారి మీద ప్రధానమైన బాధ్యతలు ఉన్నాయనే విషయం గుర్తు చేస్తున్నాను. ఈనాడు ప్రతిపక్షాలన్నీ ఒకే అభిప్రాయంతో ఉన్నాయి. వ్యవసాయ శాఖ మంత్రిగారు పూర్తిగా వైఫల్యం చెందాడని ప్రక్కన అందిస్తున్న సమాచారంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆ రకంగా మొదటి నుండి ఈ రోజు వరకు చూసుకుంటే రైతుల ఆత్మహత్యల విషయంలో కూడా వ్యవసాయ శాఖ పూర్తిగా, ఘోరంగా వైఫల్యం చెందింది. హెల్ప్‌లైన్ కాస్త హోప్‌లెస్ లైన్‌గా మారింది. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ గురించి ప్రస్తావన లేదు. టాస్క్‌ఫోర్స్ కూడా లేకుండా పోయింది. ఈ కరవులో కనీసం రైతుల్ని పలకరించిన పాపాన కూడా ప్రభుత్వం పోలేదు. అసలు వ్యవసాయ శాఖ ఉందా లేదా అనే అనుమానం కల్గుతోంది.

ఈరోజు వ్యవసాయం తరువాత, అత్యంత ప్రధానమైనటువంటిది కోఆపరేటివ్ లోన్స్. దానికి సంబంధించిన మంత్రిగారైతే ఇక్కడ కనిపించడం లేదు. కోఆపరేటివ్ లోన్స్ విషయంలో రైతుల్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు రైతులకు రుణాలివ్వడంలో ఏ రకంగా అయితే ప్రభుత్వం అండగా నిలబడవలసిన అవసరం ఉందో అంతగా లేదు. ఒక వైపు కమర్షియల్ బ్యాంకులు, మరొక వైపు కోఆపరేటివ్ సెక్టార్

తీసుకున్నట్లయితే, గతంలో దాదాపు 70 శాతం వరకు కోఆపరేటివ్ సెక్టార్ రైతులకు అండగా నిలబడేది. ఇప్పుడు పరిస్థితి తారుమారై, 50 :50 అయ్యే పరిస్థితి వచ్చింది. ఈ కరవు పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవడం కోసం మనం గతంలో ఏవయితే రుణాలు ఇచ్చామో, వాటిని పూర్తిగా మాఫీ చేయవలసిన అవసరం ఉంది. మళ్లీ అదనంగా రుణాలు ఇవ్వవలసిందిగా గుర్తు చేస్తున్నాను. పరిస్థితి ఇట్లా ఉంటే, ఫీల్డ్ లెవల్‌లోకి వెళ్లేటప్పటికీ, జప్తుల నోటీసులు, వేలాలు, బెదిరింపులు కొనసాగుతున్నాయి. కనీసం దాని మీద అయినా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే ఒకవైపు కరవు పరిస్థితుల్లో ఉంటే, మరొక వైపు రైతులు అవమానాలకు గురయ్యే విధంగా వారిని మానసికంగా వేధించే పరిస్థితి వచ్చింది. ఇళ్ల దగ్గరకు వెళ్లి తాళాలు వేయడం, పూర్తిగా అనాగకరికమైన చర్యలకు కోఆపరేటివ్ శాఖ పాల్పడుతోంది. కాబట్టి ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

చుట్టూ నీరు ఉన్నా తాగడానికి గుక్కెడు నీళ్లు లేని పరిస్థితి వరదలు వచ్చిన జిల్లాల్లో ఏ విధంగా అయితే కనపడుతున్నదే, ఈరోజున కరవు బారిన పడిన జిల్లాల్లో కూడా తాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది. మహబూబ్‌నగర్, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం తాగునీరు దొరకనటువంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. గతంలో కన్నా మెరుగైన తాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుని ఆనందిస్తున్నదే తప్ప, ప్రజలకు కావలసిన మెరుగైన నీళ్లు అందుతున్నాయా లేదా అనే దాని మీద ఏ ఒక్కరూ కూడా ఆలోచించడం లేదు.

మ . 1 .20

ఏదో ఇంత సత్యసాయి పుణ్యమా అని, ఇతరుల పుణ్యమా అని కొద్దిమేరకు నీళ్లు అందించగలుగుతున్నాము కాబట్టి అనంతపూర్ జిల్లాలో ఇంకా ప్రజలు జీవనం చేసే అవకాశం ఉంది . ఈ రోజు ప్రభుత్వం డ్రింకింగ్ బోర్‌వెల్స్ మీద బ్యాన్ పెట్టింది . కనీసం ఈ కరువు పరిస్థితి నేపథ్యంలో బ్యాన్ లిఫ్ట్ చేయాలి . అదనంగా దీనికి స్కీములు ఏమన్నా ఇస్తారో లేదో తెలియదు గానీ డ్రింకింగ్ వాటర్ బోర్‌వెల్స్ మీద బ్యాన్ లిఫ్ట్ చేయాలని కోరుతున్నాను . కరువులో ప్రధానంగా రైతుల తరువాత బాగా ఇబ్బంది పడేవారు చేతివృత్తులను నమ్ముకున్న వాళ్లు . గొర్రెల కాపరులు , ఇతర చేతివృత్తుల వారు, చేనేత కార్మికులు కావచ్చు . వాళ్లను ఆదుకోవలసిన అవసరం ఉంది . గొర్రెల గురించి మాట్లాడుతుంటే యానిమల్ హస్బెండరీ మంత్రిగారు లేరు .

CHAIRMAN: Somebody is there. They are taking note of.

శ్రీ పి . కేశవ్ ః ఎవరు నోట్ చేసుకోకపోయినా బయట పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు . గత రెండున్నర సంవత్సరాలుగా అనంతపూర్ జిల్లాలో ఎప్పుడు గొర్రెల పెంపకం గురించి మాట్లాడినా వెంటనే ఒక కొత్త ప్యాకేజ్ చెబుతారు . మిల్క్ అండ్ సిల్క్, పాలు గొర్రె అంటారు . ఆ పథకం చెప్పి రెండున్నర సంవత్సరాలు అయింది . మూడవ సంవత్సరంలో అడుగు పెట్టబోతున్నాము . ఇంతవరకు ఏమి చేసింది ఈ ప్రభుత్వం స్పష్టత లేదు . పశువులను భరించడం కష్టంగా ఉండి కబేళాకు తరలిపోతుంటే ఆదుకోవలసిన ప్రభుత్వం, కనీసం పశుగ్రాసం సరఫరా చేయలేని పరిస్థితి ఉంది కాబట్టి తప్పకుండా దానిని దృష్టిలో పెట్టుకోవాలి . గొర్రెల కాపరులను ఆదుకోడానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహాయం చేయాలి ఏదో ఫెడరేషన్ పెట్టాము, రు . 10 మీరు కట్టండి, రు 5 మేము కడతాము

ఇన్స్యూరెన్స్ ఇస్తున్నాము అంటే సరిపోతుందా ? ఇది కాకుండా అదనంగా ఏ రకంగా చేయూత ఇవ్వడానికి, వైద్యం అందించడానికి వెటర్నరీ హాస్పిటల్స్ గొర్రెలకోసం ఏ రకంగా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిదానిపైన శ్రద్ధ లేదని స్పష్టం అవుతున్నది . వేల సంఖ్యలో గొర్రెలు ఈ రాష్ట్రచరిత్రంలో ఈ రెండు సంవత్సరాలలో మరణించాయి అన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను . చేనేత కార్మికులు పెద్దఎత్తున ఇబ్బందులకు గురౌతున్న విషయం ఉంది . ఒక వైపు కరువు రావడంతో కొనుగోలు శక్తిపడిపోయి, ప్రజలనుండి అమ్మకాలు లేకపోతే, మరొకవైపు వారు కొనుగోలు చేయాల్సిన ముడిసరుకు మీద ధరలు 30 నుండి 40 శాతం వరకు పెరిగిన పరిస్థితి . నూలు, సిల్క్ 40 శాతం పెరిగింది . ప్రభుత్వం దీనిమీద ఏ రకంగా సపోర్ట్ చేయాలని అనుకుంటున్నారు, సబ్సిడీ ఇచ్చి ఆదుకోవలసిన ఆలోచన, సేల్స్ కౌంటర్స్ పెట్టి కంట్రోల్ ప్రైస్‌కు ముడిసరుకు సరఫరా చేయాలనే దానిపై ఈ ప్రభుత్వం ఆలోచన చేయలేదు . కరువు పరిస్థితి నేపధ్యంలో, తప్పకుండా ఫైనాన్స్ మినిస్టరుగారు చాలా సీరియస్‌గా వింటున్నారు . వారికి చేనేత పరిశ్రమకు సంబంధించిన బాధలు, కష్టాలు తెలుసు, కాబట్టి వారు కూడా ఉదారంగా ముందుకు వచ్చి చేనేత కార్మికులను ఆదుకోడానికి పెద్దఎత్తున ప్రణాళికలు ప్రకటించాల్సిన అవసరం ఉంది . కరువు పెన్షన్లతో పాటు చేనేత కార్మికులు చేతివృత్తుల వారికి ఈ కరువుకాలంలో కరువు పెన్షన్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఇతర వృత్తుల వారికి ఏ రకంగా ఆదుకుంటున్నామో, చేతివృత్తుల వారిని కూడా పెద్దఎత్తున ఆదుకోవలసిన అవసరం ఉంది .

(బెల్ )

సార్ ఎలాగూ, 1 . 30 కి హౌస్ ఎడ్జర్న్ అవుతుంది, అప్పటివరకూ 5 నిముషాలు మాట్లాడుతాను .

CHAIRMAN: You have already taken Half an Hour. Please conclude.

శ్రీ పి . కేశవ్ : ఈ చేనేత కార్మికులను వారిని ఆదుకోడానికి ఈ ప్రభుత్వం పెద్దఎత్తున ఆలోచించాల్సిన అవసరం ఉంది . ఇక విద్యార్థిలోకం, ఈ రోజు ఉదయమే మాట్లాడాము . ప్రభుత్వం నుండి రావలసిన స్కాలర్‌షిప్ బకాయిలు రానందున వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు . అనంతపూర్, ప్రకాశం, గుంటూరు, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలుగానీ చదువుకోవడం అంటే పెద్ద యజ్ఞం లాంటిది . చాలీచాలని సంపాదనతో తమ పిల్లలను చదివించుకోవాలనే తపన ఆరాటం ఉన్న ఆ జిల్లాల్లో విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ప్రభుత్వం ఇవ్వకుండా ఆ తల్లిదండ్రులు వారి కష్టార్జితంలో పెట్టుకొవాలంటే ఈ కరువు పరిస్థితిలో చాలా భయంకరమైనది సార్ . కరువు జిల్లాలుగా ప్రకటించిన జిల్లాలో, ఇప్పుడు వరద జిల్లాలో కూడా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి విద్యార్థులకు సంబంధించిన ఫీజు మాఫీ ప్రకటించాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళిక గురించి మాట్లాడుతున్నాము . ఇందులో అగ్రికల్చర్‌కు సంబంధించిన ఏమిచేయబోతున్నారు అనేది, విత్తనాలకు సంబంధించి ఇంకా కొన్ని పంటలు వేసుకునే అవకాశం ఉంది . దానికిగాను 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను . దయచేసి రైతాంగాన్ని కన్‌ఫ్యూజన్‌లోకి నెట్టవద్దు . వారికి కావలసిన విత్తనాలు ఏది విత్తనం కావాలంటే అది అందించే ప్రయత్నం చేయాలి గానీ వాటిని సబ్సిడీతో ఇమ్మని చెబుతున్నా గానీ, మీరు ఈ పంట వేసుకోండి, ఆ పంట వేసుకోండి అని వారిపై వత్తిడి తెచ్చే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . దీర్ఘకాలిక కరువు నివారణ చర్యల గురించి పెద్దఎత్తున చాలా జలయజ్ఞం క్రింద చెప్పుకుంటూ, .... ఇది అవుటాఫ్ ప్లేస్ కాదు . రాయలసీమ, తెలంగాణా లలో వేస్తున్న

పొలాల్లో సజ్జలు, జొన్నలు మాత్రం వేసుకునే పరిస్థితులు జలయజ్ఞం ఫలితాలు అంటున్నాయి . కాటన్‌దొర కట్టించినా, ఇంకొకరు కట్టించినా శ్రీశైలం, కృష్ణా డెల్టాలలో వరి సాగు చేసుకునే అవకాశం కలిగిస్తున్నారు, ఇది ఈ ప్రభుత్వ నివేదికలలో ఉంది, నేను చెప్పింది కాదు . వాళ్లు వేసిన అంచనా . తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో జొన్నలు, సజ్జలు వేసుకుని సాగునీటి క్రింద పంటలు పండించుకోవాలనే విధంగా ఆలోచన ఏ రకంగా దీర్ఘకాలికంగా కరువు నివారణకు చర్యలు చేపట్టినట్లు అవుతుంది ? ప్రచార ఆర్భాటం కాదు సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెబుతూ ప్రధానంగా ఇన్‌పుట్ 2005 లో జరిగిన నష్టానికి ఈ రోజు అనంతపూర్ జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేస్తున్నారు . ఇందులో కొత్తగా ఒక మెలిక పెట్టాంకు . 5 ఎకరాల లోపల ఉంటే ఇస్తామని చెబుతున్నారు . గతంలో చిన్న పెద్ద తేడా లేకుండా 5 ఎకరాలు ఎలిజిబిలిటీ పెట్టి ఇచ్చాము . ఇదే వ్యవసాయ శాఖ మంత్రిగారు అప్పుడు రు . 500 సరిపోదు, రు . 2000 ఇవ్వాలని నిరాహారదీక్షకు కూర్చున్నారు . ధర్నాలు చేశారు . ఇప్పుడు అసలు ఉన్నది పోయే పరిస్థితి కనిపిస్తున్నది . దాదాపు లక్షన్నర మంది రైతాంగానికి ఈ సబ్సిడీ లభించిన పరిస్థితి ఉంది కాబట్టి ఈ విధానాన్ని విరమించుకోవాలని కోరుతూ, 2006 లో నష్టపోయన రైతాంగానికి పూర్తిస్థాయిలో ఇన్‌పుట్ అవసరం అయిన చోట 90 శాతం సబ్సిడీతో విత్తనం సరఫరా చేయాలి . రేషన్‌కార్డులు లలో వైట్ కార్డులు ఉన్నవారందరికీ ఈ కరువు కాలానికి అదనపు కోటా బియ్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది . నీటి పథకాలకు సంబంధించి త్రాగునీటి బోర్లపైన ఉన్న బ్యాన్ లిఫ్ట్ చేయడం ఒక ఎత్తైతే పెద్దఎత్తున నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది . కేంద్రప్రభుత్వం వైపు చూస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రణాళికలో నుండి త్రాగునీటికి ఖర్చుచేసిన నిధులు మాత్రం సున్నా . ఆర్‌డబ్ల్యు ఎస్ మంత్రిగారు కూడా సభలో లేరు . ఇది చాలా ప్రధానమైన అంశం, కరువు నుండి కాపాడడానికి త్రాగునీటికి పెద్దఎత్తున నిధులు జిల్లాలవారీ కేటాయించాల్సిన అవసరం ఉంది . ఈ రోజు రైతులు తీసుకున్న బకాయిలు పూర్తిగా మాఫీ చేయాలనేది ఒక డిమాండ్ . నీటి వసూలు ఏదైతే చేస్తున్నారో వాటిని తక్షణమే నిలిపివేయాలని, అదనంగా రుణాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది . పెద్దఎత్తున కరువు పెన్షన్లు ఇవ్వాలి . చేనేత కార్మికులు, చేతివృత్తుల వారికి కరువు పెన్షన్లు ఇవ్వాలని చెప్పాము . వలసలు నివారించడానికి పెద్దఎత్తున ప్రచారం చేసుకుని, ఉపాధి హామీ పథకంలోని లోపాలు సరిచేసుకుని రైతుకూలీలకు ఉపయోగపడే విధంగా 100 రోజులు లేకపోతే 150 రోజులు కొనసాగించాలని కోరుతున్నాను . పంట నష్ట పరిహారం రైతులకు కరువు గానీ, గృహ అవసరాల పరంగా కానీ విద్యుత్‌బిల్లులు మాఫీ చేయాలని కోరుతున్నాను . ఇంత సీరియస్ సబ్జక్టు డిస్కషన్ జరుగుతుంటే, ఇందాక కిరణ్ కుమార్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడు లేరని కామెంట్ చేశారు . ఇప్పుడు ఆయన లేరు, వారి ముఖ్యమంత్రిగారు లేరు .

CHAIRMAN: Government is present. Ministers are here. Please conclude. మీరు కంప్లీట్ చేయండి .

శ్రీ పి . కేశవ్ ః ముఖ్యమంత్రిగారు ఇంత సీరియస్ చర్చ జరుగుతుంటే, పభలోలేరు ఈ రోజు రాష్ట్రంలోని సగం జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయి . ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పుకుని రైతులకు అండగా నిలబడవలసిన ఈ ప్రభుత్వంలో సగంమంది మంత్రులు ఇక్కడ లేరు సార్, పొరబాటున 1, 2 మంత్రులు ఇక్కడ వున్నారు . సాక్షాత్తు ముఖ్యమంత్రిగారికి కూడా ఈ సబ్జక్టు నాన్ సీరియస్ అని మాకు అర్థం అవుతున్నది .

CHAIRMAN: Ministers are here. కన్క్లూడ్ చేయండి .

శ్రీ పి . కేశవ్ ః సార్, అవాస్తవాలో, అర్థసత్యాలో నేను చెబుతాను, అంటే చెప్పాలని కాదు . మాకు రాజకీయాలు చేయడానికి ఇది వేదిక కానే కాదు . 310 రోజులు బయట ఉంది . 50 రోజులే శాసనసభ జరుగుతుంది . ప్రజల, బాధలు కష్టాలు ఇక్కడచెప్పి, కొంతమేరకు వత్తిడితెస్తే వాళ్లకు ఏమన్నా వూరట కలుగుతుందేమోనని ఆశ సార్ .

మ.1.30

సర్, ఒకే ఒక్క ఎగ్జాంపుల్ చెబుతాను. మొన్న చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి గారి పర్యటన జరిగింది. అదే రోజు అక్కడ గవర్నర్ గారు వున్నారు, ప్రతిపక్ష నాయకులు కూడా వున్నారు. ప్రతిపక్ష నాయకులు చికున్‌గున్యా బాధితులను పరామర్శించడానికి, క్యాంపులు ప్రారంభించడానికి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి గారు ఇంకొక పని మీద వెళ్లిపోయారు. కరువుతో సతమతమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి పోలీసులు వద్దన్నా వినకుండా ప్రతిపక్ష నాయకులు వెళ్లి వారిని పలకరించారు. ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్న ఆయన మాత్రం పలకరించలేదు. అదే జిల్లాలో వున్న ముఖ్యమంత్రి గారు కూడా పలకరించలేదు. వారికి కరువు మీద చిత్తశుద్ధి వుందా అని ప్రశ్నిస్తున్నాను. ఆ విషయాలను మాట్లాడితే అర్ధ సత్యాలనో, అసత్యాలనో అంటారు.

మేము రాజకీయాలు చేయదలచుకోలేదు, రాజకీయాలు చేయాలనే ఆలోచనతో మొదలు పెట్టలేదు. గ్రామ స్థాయిలోను, క్షేత్ర స్థాయిలోనూ జరుగుతున్న దానికీ, మీరు ఇక్కడ చెబుతున్న దానికీ అసలు పొంతనే లేదు. ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి కరువు నివారణ పనులు చేపట్టాలనే ఉద్దేశ్యంతోనే నేను మాట్లాడుతున్నాను.

చివరిగా మరోసారి వరదలలో వైఫల్యం చెందిన ప్రభుత్వం కరువులో కూడా వైఫల్యం చెందే దిశగా పోతోందని చెప్పదలచుకున్నాను. కరువుతో బాధ పడుతున్న రైతాంగాన్ని దయచేసి కాపాడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దేవుడి పాలన అని చెప్పుకునే ప్రభుత్వం, వరుణుడు మా పార్టీలో చేరాడని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వం యొక్క పరిపాలన చూసినట్లయితే, వరుణుడు కాదు, యముడు వారి పార్టీలో వున్నాడనే దిశగా ముందుకు వెళుతున్నట్లుగా అనిపిస్తోంది. అది కాదు అని నిరూపించుకునే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కష్టాలు బాధలలో వున్న రైతులను ఆదుకోవాలని కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఉరవకొండ శాసన సభ్యులు కేశవ్ గారు నాకు మంచి ఫ్రెండ్. కేశవ్ ఫాదర్, మా ఫాదర్ కూడా మంచి స్నేహితులు. మా దగ్గర ఒక సామెత వుంది. అబద్ధాలు ఎక్కువగా చెబితే ఆడపిల్లలు పుడతారని అంటారు. అబద్ధాలు ఎక్కువగా చెబుతూ పోతే ప్రజలు వీళ్లను దూరం పెడుతున్నారు. ఐ పిటీ కేశవ్. ఎక్కువ మాట్లాడుతూ వుంటాడు పాపం అసెంబ్లీలో. మాట్లాడే దాంట్లో 80 శాతం, 90 శాతం అసత్యాలు మాట్లాడుతూ వుంటాడు. అసత్యాలు ఎక్కువగా మాట్లాడుతూ వుండడం వల్ల అతని నియోజక వర్గంలో 3 మండలాలు వుంటే, ఆ 3 మండలాలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీనే గెలిపించారు. తెలుగుదేశం పార్టీని ఓడించారు.

రియల్లీ ఐ పిటీ కేశవ్.     పంచాయతీ ఎన్నికలల్లో 90 శాతం కాంగ్రెస్ పార్టీ గెలిచింది.  నా సలహా ఏమిటంటే, ఇప్పుడు 45 నిమిషాలు మాట్లాడారు వారు.  అందులో 20 నిమిషాలు నన్ను టార్గెట్‌గా చేసుకుని, నన్ను తిట్టడానికి, విమర్శించడానికే ఖర్చు పెట్టారు.  మరొక 10 నిమిషాల సమయం రెవిన్యూ మంత్రి గారు హౌజ్‌లో పెట్టిన నివేదిక లో రంధ్రాన్వేషణను చేసి, అందులో తప్పులు పట్టడానికి వినియోగించారు.  ఒక 5 నిమిషాలు మాత్రం సబ్జక్ట్ మాట్లాడాలని అనుకున్నాడు కాని అందులోంచి డైవర్ట్ అయిపోయాడు.  తెలుగుదేశం పార్టీకి ఇక్కడ కరువు చర్చ రావాలనే ఇంటరెస్ట్ కూడా లేదు.  కరువు మీద చర్చ రావాలంటే వారి నాయకులే అన్నారు, అవసరం లేదు, కావాలంటే మీ పార్టీ నుంచి 304 క్రింద మాట్లాడుకోమని అన్నారు.

ఇంకొక అసత్యమేమిటంటే, కేశవ్ గారు లాస్ట్‌లో మాట్లాడుతూ, మొన్నటి రోజున గవర్నర్‌గారు వున్నారు, వ్యవసాయ శాఖా మంత్రి గారున్నారు, ప్రతిపక్ష నాయకులు వున్నారు, వారు చికున్‌గున్యా క్యాంప్‌కు వెళ్లారు,  కరువు గురించి మాట్లాడారని అన్నారు.  కరువు గురించి అక్కడ రైతులు వచ్చి చెబితే నేను అసెంబ్లీలో మాట్లాడతానని చెప్పడం జరిగింది.  నేను ఆ రోజు కరువు మీద సమీక్ష చేసాను.  ఏది ఏమైనా కేశవ్‌కు చెప్పదలచుకున్నదేమిటంటే, వరదల విషయం మీద ఫోకస్ చేయడంలో తెలుగుదేశం పార్టీ చాలా ఘోరంగా వైఫల్యం చెందింది.  చివరగా 45 నిమిషాలు కరువు మీద మాట్లాడేందుకు సమయం ఇస్తే, ఆ తీవ్రతను ఏ మాత్రమూ ప్రెజెంట్ చేయలేకపోయారు.  తెలుగుదేశం పార్టీ టోటల్‌గా ఫెయిలైంది.  ఈ ప్రభుత్వానికి ఆసక్తి వుంది కాబట్టే, కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి వుంది కాబట్టే అసెంబ్లీలో చర్చను తీసుకొచ్చాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కేశవ్ గారి స్పీచ్ మేము ఎంత ఓపిగ్గా విన్నాము ?  మీరు ఎందుకు అంత ఉలికి పడతారు ?  ఏది ఏమైనా ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది.  ఇబ్బందులలో వున్న ప్రజల సమస్యల పరిష్కారానికి మేము తప్పనిసరిగా కృషి చేస్తాము.

CHAIRMAN : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 23rd August, 2006.

(Then the House adjourned at 1.36 p.m. to meet again at 8.30 a.m., tomorrow, i.e. Wednesday, the 23rd August, 2006.)